


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 28 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 94

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుశ్యమి మాసం బహుల తదియ తె.4.07, మఖ మ.2.37 వ్యర్జం రా.11.34 నుండి 1.20 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.4.12 నుంచి 4.56 వరకు

# యుద్ధంలో విజయం మనదే

## పద్మవ్యూహంలో చిక్కుకోవడానికి నేనేమీ అభిమన్యుడిని కాను...అర్జునుడిని : వైఎస్ జగన్



2లో

- చంద్రబాబు సహా ప్రతి ఒక్కరూ ఓడిపోక తప్పదు
- 'సిద్ధం' సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి
- అర్జునుడికి తోడు శ్రీకృష్ణుడి వంటి ప్రజలు తోడున్నారు
- భీమిలి నియోజకవర్గంలో వైసీపీ సిద్ధం సభకు హాజరైన సీఎం జగన్ మోహన్ రెడ్డి

ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి భీమిలి నియోజకవర్గం సంగివలసలో ఏర్పాటు చేసిన వైసీపీ 'సిద్ధం' బహిరంగ సభకు హాజరయ్యారు. సీఎం జగన్ తన ప్రసంగంలో విపక్షాలను ఏకిపారేశారు. భీమిలిలో ఇవాళ తనకు అటు సముద్రం, ఇటు జన సముద్రం కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. సభకు వచ్చిన ప్రతి ఒక్కరిలోనూ ఒక్కో సేనాధిపతి కనిపిస్తున్నారని అన్నారు. ఇటు పక్క పాండవ సైన్యం ఉంటే, అటు పక్క కౌరవసైన్యం ఉందని, ఈ యుద్ధంలో చంద్రబాబు సహా ప్రతి ఒక్కరూ ఓడిపోక తప్పదు అని సమరోత్సాహం ప్రదర్శించారు.పద్మవ్యూహంలో చిక్కుకుపోవడానికి తాను అభిమన్యుడ్ని కానని, తాను అర్జునుడ్ని అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ అర్జునుడికి తోడు శ్రీకృాష్ణుడి వంటి ప్రజలు తోడున్నారని చెప్పుకొచ్చారు.

# ఆయకట్టులో గందరగోళం

- ప్రాజెక్టుల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయండి
- అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం
- సచివాలయంలో నీటిపారుదల శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష
- హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు

ప్రాజెక్టులవారీగా ఆయకట్టు వివరాలలో కొంత గందరగోళం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు.



3లో

## 11 సీట్ల ఫార్ములాపై కాంగ్రెస్



6లో

- బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామాతో కొంత డీలే
- నితీష్ చర్యలతో 'ఇండియా' కూటమికి గట్టిదెబ్బ

## ట్రంప్‌కు భారీ జరిమానా



6లో

- పరువు నష్టం కేసులో ఎదురుదెబ్బ
- రచయిత్రి జీన్ కరోల్‌కు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందేనని కోర్టు ఆదేశం

## ఎన్నికలకు ముందే వైసిపి ఖాళీ

- యువనేత లోకేష్ సమక్షంలో భారీగా టిడిపిలో చేరికలు
- అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతోనే టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటన
- మంగళగిరిలో వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించేందుకు సిద్ధం



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# రాష్ట్రానికి వైసీపీ అవసరమా?

- జగన్‌ని ఓడించేందుకు జనం సిద్ధం
- వచ్చే కురుక్షేత్ర సంగ్రామానికి టీడీపీ, జనసేన సిద్ధం
- వైసీపీకి అభ్యర్థులు దొరకటం లేదు
- వైనాట్ 175 కాదు, వైనాట్ పులివెందుల
- వైసీపీ పాలనలో పేదల బ్రతుకులు ఛిద్రం
- పాపాల పెద్దిరెడ్డి దోచిందంతా కక్కిస్తాం
- చంద్రబాబు నాయుడు



7లో

## ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం



3లో

- అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి పోటీ చేసి గెలిచిన కేసీఆర్
- సమీప బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45,000 మెజార్టీతో విజయం
- కామారెడ్డి నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన కేసీఆర్

# ఏపీలో పడకేసిన ప్రాజెక్టులు

- ఇదేనా వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టడం?
- రూ. 750 కోట్లతో వైఎస్సార్ ప్రాజెక్ట్ కడితే జగన్ ప్రభుత్వం మెయింటెనెన్స్‌కు కోటి కూడా ఇవ్వడం లేదు : వైఎస్ షర్మిల



2లో

## అంతా ఇంతే!



గట్టిగా పోరాడాలంటే మీరు వేగంగా పరిగెత్తాలి కదా సార్

# బిఆర్ఎస్‌కు దిమ్మ తిరుగుద్ది

- పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం
- తెలంగాణ ప్రజల కలలు ఆకాంక్షలు నిజం చేస్తాం
- మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



3లో

బిఆర్ఎస్‌కు దిమ్మ తిరిగే విధంగా మరి కొద్ది రోజుల్లో రెండు గ్యారెంటీలను అమలు చేయబోతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

# బీజేపీని గద్దె దింపుదాం

- అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్న కేటీఆర్
- బీజేపీని... మోడీని కొట్టడం కేసీఆర్ వంటి ప్రాంతీయ పార్టీల నేతల వల్లే సాధ్యమన్న కేటీఆర్



3లో

# మాదేశంతో పెట్టుకోవద్దు

- ఇతర దేశాల ఆర్మీకి పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సూచన
- గణతంత్ర వేడుకల్లో మహిళా సైనిక కవాతుపై ఆసక్తికర పోస్ట్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్‌లో శుక్రవారం జరిగిన పరేడ్ ఆసాంతం ఆకట్టుకుంది. దీనిపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ మన అమేయ సైనిక శక్తిని కొనియాడారు. ఈ సందర్భంగా శత్రు దేశాలను ఉద్దేశిస్తూ సున్నితంగా ఓ హెచ్చరిక కూడా చేశారు.



6లో

## ఫోర్ కోర్ట్స్ కాంప్లెక్స్‌కు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన భూమిపూజ



డోన్ (నంద్యాల జిల్లా), సూర్య బ్యూరో ప్రతినిధి : డోన్ పట్టణంలో 'ఫోర్ కోర్ట్స్ కాంప్లెక్స్'భవన నిర్మాణానికి సంబంధించిన భూమిపూజలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భాగస్వామ్యమయ్యారు. డోన్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్, అడిషనల్ సివిల్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులతో పాటు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులను బహుళ అంతస్తులుగా నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండెకరాల విస్తీర్ణంలో రూ. 23.5 కోట్లతో ఫోర్ కోర్ట్స్ నిర్మాణాల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. గత 20 ఏళ్లుగా డోన్ కు సబ్ కోర్టు మంజూ రు చేయాలంటూ న్యాయవాదులు రాస్తారోకోలు చేశారని మంత్రి ప్రస్తావించారు. ఎట్టకేలకు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో డోన్ కు రెవెన్యూ సబ్ డివిజన్ తో పాటు సబ్ కోర్టు మంజూరైందని స్పష్టం చేశారు. హైకోర్టు న్యాయ మూర్తులు కె.సురేష్ రెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, హరి నాథ్ నూనెపల్లి సమక్షంలో శనివారం జరిగిన భూమిపూజ కార్య క్రమంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పాల్గొన్నారు. అనం తరం వునాది రాయి వేసిన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోర్టు కాంప్లెక్స్ నమూనాలను ఆర్థిక మంత్రి పరిశీలించారు. అంతకు ముందు వునాదిరాయి వేసిన తేదీ వివరాలకు సంబంధించిన గుర్తుగా జడ్జిలంతా కలిసి పైలాన్ ను ఆవిష్కరి ంచారు. అనంతరం అందు కు చిహ్నంగా న్యాయ మూర్తులు కపోతాలను ఆకాశం వైపు ఎగుర వేశారు. రెండు దశాబ్దాల కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వ ంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ల చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

# తుగ్లక్ పాలనకు చరమగీతం



- 'సిద్ధం' అని నువ్వు అనడం కాదు... నిన్ను దించడానికి మేం 'సిద్ధం'గా ఉన్నాం : చంద్రబాబు
- అనంతపురం జిల్లా ఉరవకొండలో రా కదలిరా సభ
- టీడీపీ-జనసేన కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్న చంద్రబాబు
- టీడీపీ-జనసేన గాలి వీస్తోందని వెల్లడి
- రాష్ట్రానికి పట్టిన శని మరో 74 రోజుల్లో పోతుంది

ఉరవకొండ నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు అనంతపురం జిల్లా ఉరవకొండలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభకు హాజరయ్యారు. ఉరవకొండ సభకు హాజరైన ప్రజా వెల్లువను చూసి చంద్రబాబు ఉత్సాహంగా ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఓటమి ఖాయమని తెలిసే జగన్ మాటల్లో తేడా కనిపిస్తోందని అన్నారు. నిన్నటిదాకా ఒక మాట మాట్లాడిన జగన్ ఇప్పుడు హ్యాపీగా దిగిపోతా అంటున్నాడని వివరించారు. దిగిపోవడం కాదు. దించుతారు అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. నువ్వు చేసిన పనులకు, నువ్వు పెట్టిన ఇబ్బందులకు నిన్ను శాశ్వతంగా సమాధి చేసే రోజులు దగ్గరపడ్డాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని పోయేందుకు ఇంకా 74 రోజులే ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. అందరం కలిసి రాష్ట్రాన్ని ఎలా కాపాడుకోవాలో చెప్పడానికే ఇవాళ ఇక్కడికి వచ్చాను. ఉరవకొండలో టీడీపీ-జనసేన గాలి వీస్తోంది. విశాఖపట్నంలో సిద్ధం మీటింగ్ అంట! సిద్ధం అని నువ్వు అనడం కాదు... నిన్ను దించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఇవాళ ఉరవకొండ సభను చూస్తే జగన్ కు నిద్రపట్టదు అంటూ స్పష్టం చేశారు.



### వైసీపీ పరిపాలనలో నష్టపోని వ్యవస్థ ఒక్కటైనా ఉందా?

ఈ తుగ్లక్ పాలనలో దెబ్బతినని రంగం ఏదైనా ఉందా? ఈ సైకో పాలనలో నాశనం కాని వ్యవస్థ ఏదైనా ఉందా? ఎక్కడైనా మంచి రోడ్లు ఉన్నాయా? ఎక్కడైనా వ్యవసాయ శాఖ, విద్యాశాఖ కనిపిస్తున్నాయా? పిల్లలకు చదువు చెప్పే పరిస్థితి ఉందా? ఈ ప్రభుత్వ పాలనలో నష్టపోని వ్యక్తి లేడు. 2019లోనే నేను ఒక మాట చెప్పాను. ఒక్కసారి అని మోసపోతే చాలా నష్టపోతారు. ఆలోచించమని చెప్పాను. మీకు ముద్దులు పెట్టాడు, మిమ్మల్నందరినీ మైమరపింపజేశాడు. మీరు కూడా ఆ మాయలో పడ్డారు. ఈ ప్రభుత్వ పాలనలో తెలుగుజాతి 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని అన్నారు.

### నీళ్లు ఇస్తే బంగారం పండిస్తారని నేను నమ్మాను

రాయలసీమ రతనాల సీమ! ఇది రాళ్ల సీమ కాదు... రాయలసీమకు నీళ్లిస్తే బంగారం పండించే రైతులు ఉన్నారని నేను నమ్మాను. అందుకే నీళ్లివ్వాలని భావించి ముందుకు వెళ్లాం. అనంతపురం జిల్లాలో వర్షపాతం తక్కువ. ఈ జిల్లాలో ప్రతి ఒక్క ఎకరాకు నీళ్లివ్వాలన్నది నా జీవిత లక్ష్యం. ఆ రోజు రూ.4,500 కోట్లు ఖర్చుపెట్టి హంద్రీ-నీవా పరుగులు పెట్టించాం. జీడీ పల్లి, భైరవానితిప్ప, పేరూరు, గొల్లపల్లి రిజర్వాయర్, గుంతకల్లు బ్రాంచి కెనాల్, మడకశిర బ్రాంచి కెనాల్, మారాల రిజర్వాయర్, చెర్లోపల్లి.. వీటన్నింటినీ ముందుకు పరుగులు తీయించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అనంతపూర్ జిల్లాకు సమృద్ధిగా నీళ్లు ఉంటే గోదావరి జిల్లాలు కూడా పోటీపడలేవు. ఎందుకంటే గోదావరి జిల్లాల్లో వరి మాత్రమే పండిస్తారు... కానీ ప్రపంచంలో పండే వాణిజ్య పంటలన్నీ అనంతపురం జిల్లాలో పండిస్తారు. అనంతపురం జిల్లాను అంత గొప్పగా చూడాలన్నది నా కల. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు

# పడకేసిన ప్రాజెక్టులు

- ఇదేనా వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టడం?
- జగన్‌పై మరోసారి మండిపడ్డ షర్మిల
- గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలించిన షర్మిల
- రూ. 750 కోట్లతో వైఎస్సార్ ప్రాజెక్ట్ కడితే జగన్ ప్రభుత్వం మెయింటెనెన్స్‌కు కోటి కూడా ఇవ్వడం లేదు
- వైఎస్ కట్టిన ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కూడా చేయని మీరు వారసుడు ఎలా అవుతారు
- డ్యాన్సులు తప్ప.. పని చెయ్యవా అంబటీ?: వైఎస్ షర్మిల
- గుండ్లకమ్మ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్న షర్మిల
- ప్రాజెక్టు గేటు నీటిలో తేలుతోందని మండిపాటు
- తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్

ఒంగోలు నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టును ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఆ పార్టీ సీనియర్ నేతలు రఘువీరారెడ్డి, పల్లంరాజు, గిడుగు రుద్రరాజు తదితర నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో షర్మిల మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రూ. 750 కోట్లు పెట్టి వైఎస్సార్ గుండ్లకమ్మ ప్రాజెక్టు కడితే ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కోసం వైసీపీ ప్రభుత్వం ఏడాదికి కనీసం కోటి రూపాయలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. లక్ష ఎకరాలకు సాగునీరు, 12 మండలాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్ట్ గుండ్లకమ్మ అని షర్మిల చెప్పారు. 16 నెలల క్రితం ఒక గేటు, మూడు నెలల క్రితం మరో గేటు కొట్టుకు పోయాయన్నారు. మెయింటెనెన్స్ లేకపోవడం వల్లే గేట్లు కొట్టుకు పోతున్నాయని చెప్పారు. ఐదు సంవత్సరాల నుంచి సరిగా మెయింటెనెన్స్ చేసి ఉంటే గేట్లు కొట్టుకుపోయేవి కాదని చెప్పారు. జలయజ్ఞంలో భాగంగా గుండ్లకమ్మ ప్రాజెక్టును వైఎస్సార్ నిర్మించారని, ఆ ప్రాజెక్టుకు కనీసం మెయింటెనెన్స్ కూడా చేయని మీరు వైఎస్ వారసుడు ఎలా అవుతారని ముఖ్యమంత్రి జగన్ ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గేట్లు కొట్టుకుపోవడం వల్ల రెండు టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఖాళీ కావడంతో నీళ్లు లేక ఆయకట్టు రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. రాజశేఖరరెడ్డి ఆశయాలను నిలబెడుతున్నానని జగనన్న అంటున్నారని, ఇదేనా ఆశయాలను నిలబెట్టడం? అని విమర్శించారు.



### ప్రాజెక్టు మెయింటెనెన్స్ ను గాలికొదిలేశారు

వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టు మెయింటెనెన్స్ ను గాలికొదిలేసిందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. రాజశేఖరరెడ్డి రూ. 750 కోట్లతో ప్రాజెక్టును నిర్మిస్తే ప్రాజెక్టు మెయింటెనెన్స్ కోసం వైసీపీ ప్రభుత్వం ఏడాదికి కోటి రూపాయలు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రూ, 10 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టు నిలబడుతుందని, లేకపోతే నిలబడే అవకాశం లేదని ఎస్ఈ చెవుతున్నారని అన్నారు. ప్రాజెక్ట్ కట్టి కూడా వృథా అయిపోతుందని చెవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని, ప్రాజెక్టుకు చేయాల్సిన మరమ్మతులు వెంటనే చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ప్రాజెక్టు గేటు నీటిలో తేలుతోందని, దీన్ని చూస్తే మీరే అవమానంతో తల దించుకోవాల్సి వస్తుందని చెప్పారు. వైసీపీ పనితీరు ఇదే అని ఆ గేటు సాక్ష్యం చెవుతోందని వ్యాఖ్యానించారు. గత టీడీపీ ప్రభుత్వం కూడా ఆ ప్రాజెక్టు కోసం ఏం చేసిందో చెప్పాలని అన్నారు. ఇదే సమయంలో ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబుపై ఆమె సెటైర్లు వేశారు. సంబంధిత మంత్రి సంక్రాంతి డ్యాన్సులు చేస్తాడే తప్ప పని చేయడట అని ఎద్దేవా చేశారు.

# యుద్ధంలో విజయం మనదే

- చంద్రబాబు సహా ప్రతి ఒక్కరూ ఓడిపోక తప్పదు
- పద్మవ్యూహంలో చిక్కుకోవడానికి నేనేమీ అభిమన్యుడిని కాను... అర్జునుడిని : 'సిద్ధం' సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి
- అర్జునుడికి తోడు శ్రీకృష్ణుడి వంటి ప్రజలు తోడున్నారు
- భీమిలి నియోజకవర్గంలో వైసీపీ సిద్ధం సభకు హాజరైన సీఎం జగన్

భీమిలి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి భీమిలి నియోజకవర్గం సంగివలసలో ఏర్పాటు చేసిన వైసీపీ 'సిద్ధం' బహిరంగ సభకు హాజరయ్యారు. సీఎం జగన్ తన ప్రసంగంలో విపక్షాలను ఏకిపారేశారు. భీమిలిలో ఇవాళ తనకు అటు సముద్రం, ఇటు జన సముద్రం కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. సభకు వచ్చిన ప్రతి ఒక్కరిలోనూ ఒక్కో సేనాధిపతి కనిపిస్తున్నారని అన్నారు. ఇటు పక్క పాండవ సైన్యం ఉంటే, అటు పక్క కౌరవసైన్యం ఉందని, ఈ యుద్ధంలో చంద్రబాబు సహా ప్రతి ఒక్కరూ ఓడిపోక తప్పదు అని సమరోత్సాహం ప్రదర్శించారు. పద్మవ్యూహంలో చిక్కుకుపోవడానికి తాను అభిమన్యుడ్ని కానని, తాను అర్జునుడ్ని అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ అర్జునుడికి తోడు శ్రీకృష్ణుడి వంటి ప్రజలు తోడున్నారని చెప్పుకొచ్చారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీకి 175కి 175 సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### అందుకే దత్త పుత్రుడ్ని తోడు తెచ్చుకున్నారు

చంద్రబాబుకు ఎప్పుడూ కూడా ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదు. అందుకే దత్తపుత్రుడ్ని తోడు తెచ్చుకున్నారు. గత ఎన్నికల్లో టీడీపీకి 23 స్థానాలు వచ్చాయి... ఈసారి అవి కూడా రావు. ఈ ఎన్నికల యుద్ధం అబద్ధానికి, నిజానికి మధ్య జరుగుతుంది. మోసానికి, నిజాయతీకి మధ్య జరుగుతుంది.

గత ఎన్నికల్లో మేం ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చాం. చంద్రబాబు ఇచ్చిన 650 హామీల్లో 10 శాతం కూడా నెరవేర్చలేదు. ఇప్పుడు చెప్పండి... ఎవరిది విశ్వసనీయత? చంద్రబాబు ఏం చేశాడో చెప్పడానికి ఏమీ లేదు. చేసిందేమీ లేదు కాబట్టి చెప్పుకోలేడు. కానీ, మీ బిడ్డ చేసిన మంచినే నమ్ముకున్నాడు. ప్రజలు ఉన్నారన్న ధైర్యంతోనే మీ బిడ్డ ఎన్నికలకు వెళుతున్నాడు.



### ఇవి మేం చేశాం అని గర్వంగా చెప్పుకోగలం

రాష్ట్రంలో పారదర్శకంగా పాలన అందిస్తున్నాం. నెలా 1వ తేదీనే ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం. ప్రతి గ్రామంలో విలేజి క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకువచ్చాం. రైతు భరోసా ఇస్తున్నాం, ఆర్బీకేలను నిర్మించాం. విద్యా సంస్కరణలు అమలు చేస్తున్నాం. నాడు-నేడు పేరిట పాఠశాలలను ఆధునికీకరిస్తున్నాం. పేదింటి బిడ్డలకు కూడా



ఇంగ్లీషు మీడియం చదువును అందుబాటులోకి తీసుకువచ్చాం. దిశ యాప్ తో మహిళలకు రక్షణ కల్పిస్తున్నాం. రైతులకు సున్నా వడ్డీ రుణాలు, ఉచిత్ విద్యుత్ అందిస్తున్నాం. రుణమాఫీ చేస్తానన్న చంద్రబాబు చేశాడా... నిండా ముంచాడు! 3,527 చికిత్సలతో ఆరోగ్య శ్రీని మరింత విస్తరించాం. వైద్య ఆరోగ్య రంగంలో 50 వేల పైచిలుకు ఉద్యోగ నియామకాలు జరువుతున్నాం. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం గురించి ఆలోచించిన పార్టీ వైసీపీనే. సామాజిక న్యాయం అంటే ఏమిటో చేసి చూపించాం. గ్రామగ్రామానికి డిజిటల్ లైబ్రరీలు, బ్రాడ్ బ్యాండ్ సౌకర్యం తీసుకువచ్చాం. ఇలా ఎక్కడ చూసినా జగన్ మార్కే కనిపిస్తోంది. చంద్రబాబు 14 ఏళ్లు పాలించానని చెబుతాడు. ఎప్పుడైనా ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన వచ్చిందా? అని సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

## ఎన్నికలకు ముందే ఖాళీ అవుతున్న వైసిపి



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరి నియోజక వర్గంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే చేతులెత్తేసే పరిస్థితులు కన్పిస్తున్నాయి. వైసిపి పెద్దల ఒంటెద్దు పోకడలు, మంగళగిరి నియోజకవర్గానికి చేసిన అన్యాయంతో విసిగిపోయిన నేతలు ఆదర్శ మంగళగిరికి అందరూ కలసిరావాలని యువనేత లోకేష్ ఇచ్చిన పిలుపునకు ఆకర్షితులై పెద్దఎత్తున టిడిపిలో చేరుతున్నారు. దీంతో వైసిపి శిబిరంలో ఏరోజు ఎవరు ఉంటారో, ఎవరు వెళ్లిపోతారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. దుగ్గిరాల మండలానికి చెందిన పలువురు వైసిపి ముఖ్యనేతలు యువనేత లోకేష్ సమక్షంలో శనివారం టడిపిలో చేరారు. వారికి లోకేష్ పసువు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తాజాగా వైసిపి సీనియర్ నేత, కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా 14ఏళ్లపాటు పనిచేసిన చిలువూరుకి చెందిన జడ్పిటిసి యడ్ల వెంకట్రావు, చిలువూరు గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘ మాజీ అధ్యక్షురాలు, మాజీ జడ్పిటిసి యేళ్ల జయలక్ష్మి, పెదపాలెం సర్పంచ్, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, గత 18సంవత్సరాలుగా దుగ్గిరాల సొసైటీ చైర్మన్ గా కొనసాగుతున్న వైసిపి నాయకుడు పాటిబండ్ల హరిప్రసాద్, పెనుమూలి సర్పంచ్ కొరిటాల పద్మావతి, మాజీసర్పంచ్, దుగ్గిరాల సొసైటీ చైర్మెన్ కొరిటాల సురేష్, తుమ్మపూడికి చెందిన వైసిపి ముఖ్యనాయకుడు వాసిరెడ్డి లీలాప్రసాద్ యువనేత లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. పేరుకలపూడి, శృంగారపురం, కెఆర్ కొండూరు, వీర్లపాలెం, గొడవర్రు, పెదకొండూరు, తుమ్మపూడి గ్రామాలకు చెందిన ముఖ్యనేతలు వారి అనుచరులతో కలిసి యువనేత లోకేష్ సమక్షంలో పసువు కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో చిలువూరుకు చెందిన , కాలవ శంకర్, కట్టా రాము, పాలపర్తి సాయి, ఎన్.దుర్గారావు,కురగంటి బుజ్జి పెదపాలెంకు చెందిన మాజీ సర్పంచ్ బుల్లా శిఖామణి, నలకుదిటి పిచ్చయ్య, రాజగోపాలం, నిరంజన్, జముడిగాని భుజంగరావు, శ్రీరామ్మూర్తి, దాడిగ గోపి, పెనుమూలికి చెందిన ఎస్ కె జానీ, రహంతుల్లా, చెలంచెర్ల సాంబశివరావు, తోకల బాలాజీ, ఏసం శ్రీనివాసరావు, ఎం దుర్గారావు, ఎస్ కె ఖాదర్ బాషా, పోపూరి బాలస్వామి లు ఉన్నారు. తుమ్మపూడికి చెందిన బి. రామదాసు, పోపూడి బాలస్వామి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నేతలు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రముఖ వైద్యులు శింగరాజు సాయికృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్, వైసీపీ యువజన విభాగం పల్నాడు జిల్లాకార్యదర్శి అంకాళ్ల రాంబాబు, వైసీపీ కౌన్సిలర్ గుజ్జర్ల పూడి సతీశ్ మాజీ ఎంపీటీసీ మిరియాల వెంకటేశ్వర్లు, వైసీపీ సీనియర్ నాయకులు రాయ చంద్రశేఖర్ రెడ్డి, గలబా సత్యనారాయణ, కాళహస్తి ఆదామ్, మర్రి శ్రీ లక్ష్మి సహా 200 మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు శనివారం మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీపీతీర్థం పుచ్చుకున్నారు. అచ్చెన్నాయుడు వైసీపీ నేతలకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కులగణనతోనే సామాజిక న్యాయం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : నేషనల్ బీసీ కమీషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహిర్ ను జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి కలిశారు. దేశంలోనూ, తెలుగు రాష్ట్రాలలోనూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై దుంద్ర కుమారస్వామి ఆయనతో చర్చించారు. హైదరాబాద్ కు వచ్చిన చైర్మన్‌ను హరితా ప్లాజా లో కలసి తెలంగాణా రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సమస్యలు, బీసీల కోసం దేశ వ్యాప్తంగా అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను, ఓబీసీలకు రిజర్వేషన్లు తదితర విషయాలపై చర్చించారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తే సామాజిక, ఆర్థిక ,విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో సంపూర్ణంగా వివరాలు లభ్యమవుతాయని అప్పుడే సామాజిక కులాల పరిస్థితులను తెలుసుకొని తద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని అన్నారు. ఓబీసీ జాబితాలో లేక పోవటం వల్ల బీసీ కులాలకు చెందిన పేద విద్యార్థులు జాతీయ స్థాయిలో విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు కోల్పోతున్నారని తెలిపారు దుంద్ర కుమారస్వామి. జాతీయ బీసీ కమిషన్ కులాలపై మరికొన్ని చర్యలు తీసుకోవాలని, రాష్ట్రాలలోని స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేసి మంచి చేయాలని కోరారు.

## అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అంది పుచ్చుకోవాలి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పాఠ్య పుస్తకాల్లోని అంశాలను వైజ్ఞానిక, వాస్తవిక దృక్పథ కోణంతో పరిశీలించాలని, అప్పుడే నేర్చుకున్న విద్యకు సార్థకత లభిస్తుందని ఇస్రో శాస్త్రవేత్త సి.వి.ఎస్.ఎస్. సౌమిత్ర అన్నారు. చిట్టూరి హై స్కూల్ ఐదవ వార్షికోత్సవం శనివారం పాఠశాల ఆవరణలో వేడుకగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సౌమిత్ర మాట్లాడుతూ చదువంటే కేవలం అక్షరాలు నేర్చుకోవటం కాదని, పాఠాల్లోని అంతరార్థాన్ని తెలుసుకుని, దాన్ని ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. దేశభక్తి, తల్లిదండ్రుల మీద భక్తి ఉన్నప్పుడే విద్య రాణింపునకు వస్తుందన్నారు. నీతి, నిజాయితి, వ్యక్తిత్వం, క్రమశిక్షణలకు పాఠశాలలో ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం క్షణ క్షణానికి మారుతోందని, ఈ వేగాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. సుధారాణి వార్షిక నివేదిక సమర్పించారు. పాఠశాల సెక్రటరీ డాక్టర్ సామ మణికంఠ మాట్లాడుతూ విద్య, క్రీడలు, వ్యక్తిత్వ నైపుణ్యాల అభివృద్ధి తమ పాఠశాల విద్యా ప్రణాళికలో భాగం చేసినట్లు చెప్పారు. ఎస్.కె.పి.వి.వి హిందూ హై స్కూల్స్ కమిటీ ట్రెజరర్ గోళ్ళ బాబా విజయ్ కుమార్, పాఠశాల విద్యావిషయక సలహాదారు కావూరి ఓంకార నరసింహం కూడా సభలో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

సూర్య
విజయవాడ
ఆదివారం
28 జనవరి 2024





# సామాజిక సమాన భాగస్వామ్యం లక్ష్యం

: వెనకబాటుతనాన్ని అధిగమించడమే ధ్యేయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సామాజిక సమాన భాగస్వామ్య, వెనకబాటుతనాన్ని అధిగమించే లక్ష్యంగా బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు భారత ప్రభుత్వ కేంద్ర సర్వీసులలో జాతీయ స్థాయిలో పనిచేసిన కూనవురెడ్డి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవించనున్నది. ఆ దిశగా సన్నాహాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సమాజాన్ని రాజకీయ పార్టీలు ఓట్ల కోణంలో సృూపశించడాన్ని ఆయన తప్పుపడుతున్నారు. ఆధునిక టెక్నాలజీ హంగులను అందిపుచ్చుకోవడం, డ్రోన్ టెక్నాలజీ వాడకం, రోబో సహిత వ్యవసాయ రంగ విప్లవాన్ని సృూప్టించడం వంటి అనేక అంశాలను జనంలోకి తీసుకెళ్లడం ద్వారా ఆధునిక భారతదేశంను నిర్మించడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు. అతి త్వరలోనే దీనికి సంబంధించిన కార్యచరణ ప్రారంభమవుతుందని ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారిగా అత్యున్నతమైన సేవలను అందించిన కూనవరెడ్డి హరి ప్రసాద్ వెల్లడించారు. మొత్తం 15 మేనిఫెస్టో అంశాలతో సమకాలీన రాజకీయాలలో జన ప్రభంజనాన్ని సృూప్టించబోతున్నామని ప్రకటించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ, ఇంకా అభివృూద్ధి చెందుతున్న ఇండియాగానే మిగిలిపోదామా అనే సూటిగా ప్రశ్నించారు. వెనుకబాటుతనం ఇంకా ఎన్నాళ్లు అంటూ పేర్కొన్నారు. రోబో ఫార్మింగ్ వంటి అనేక మార్పు తీసుకువచ్చే కార్యక్రమాలకు ఇండియాలో అవకాశాలు పుష్కలం అని స్పష్టం చేశారు. తమ ప్రణాళిక ప్రకారం బురద రహిత వ్యవసాయ కార్యాచరణ వల్ల పది రెట్లు రాబడి ఉంటుందని, ఆకలి చావులు ఉన్న దేశాలకు దాన్యం పంపించవచ్చు అని తెలిపారు. ఇది కూడా మానవత్వంతో కూడిన అనే కదా అని కూనవురెడ్డి హరిప్రసాద్ వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో.. కుల గణన

- నియోజకవర్గానికో ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషన్ హబ్
- గురుకులాలకు సొంత భవనాలకు స్థలాల గుర్తింపు
- గ్రీన్ ఛానల్ ద్వారా డైట్, కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపు
- విదేశాలకు వెళ్లే విద్యార్థులకు మరింత ప్రయోజనం
- బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ విభాగాల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:త్వరలోనే రాష్ట్రంలో కుల గణన చేపడుతామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని సూచించారు. వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చువుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. మహాత్మ జ్యోతిభాపూలే ఓవర్ సీస్ స్కాలర్ షిప్ స్కీమ్ ను మరింత సమర్థంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పుడున్న దాని కంటే ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని అన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్ ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలని అన్నారు. వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్ లో మొదటి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. దీంతో స్కూళ్ల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ కూడా మరింత మెరుగ్గా చేసే వీలుంటుందని అన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదువుకోవటం ద్వారా వారిలో ప్రతిభా పాఠవాలు పెరుగుతాయని, పోటీ తత్వం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్ ల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో వీలు కాకుంటే ప్రత్యామ్నాయంగా అదే సెగ్మెంట్లో మరో పట్టణం లేదా మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 20 ఎకరాలకుపైగా విస్తీర్ణమున్న స్కూల్ ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి హబ్ గా తీర్చిదిద్దే అవకాశాలుంటే పరిశీలించాలని అన్నారు. ఎడ్యుకేషన్ హబ్ ల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థల, కంపెనీల సహకారం తీసుకోవాలని సీఎం అన్నారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ) ఫండ్స్ ను సమీకరించాలని, ముందుకు వచ్చే దాతల నుంచి విరాళాలు స్వీకరించి ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు ఇచ్చే దుప్పట్లు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, పుస్తకాలకు కూడా సీఎస్ఆర్ ద్వారా నిధులు సమీకరించాలని సూచించారు. కళ్యాణ మస్తు, షాదీ ముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్ ను రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న బీసీ స్టడీ సర్కిళ్లను ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం యూనిట్ గా ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# విస్తరణకు విరామం

- కెసిఆర్ సంకేతాలు
- పార్లమెంట్ ఎన్నికలపైనే ఫోకస్
- ఫిబ్రవరి నుంచి జోష్ పెంచాలని నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి పార్టీని విస్తరించే యోచనకు పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫుల్ స్టాప్ పెట్టినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతానికి పార్లమెంట్ ఎన్నికలపై కేసీఆర్ పూర్తిస్థాయిలో ఫోకస్ చేస్తున్నారు. త్వరలోనే ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. అనంతరం క్రియాశీలకంగా వ్యవహరించనున్నారు. తెలంగాణలో తమకు ఎదురే లేదని భావించిన భారత్ రాష్ట్ర సమితికి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు బ్రేకులు వేశాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణకే పరిమితం కావాలని, ఎంఐఎం మద్ధతుతో 12 నుంచి 15 స్థానాల్లో విజయం సాధించాలని కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్టు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.తెలంగాణ ఇచ్చిన వ్యక్తిగా కేసీఆర్కు, పార్టీగా బీఆర్ఎస్కు రాష్ట్ర ప్రజలు పదేళ్ల పాటు మద్ధతుగా నిలిచారు. అయితే ఈసారి మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. ప్రజలు కేసీఆర్ పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టి,కాంగ్రెస్పై పోరాడాలని తీర్పుచెప్పారు. ఓటమిని జీర్ణించుకోలేని గులాబీ శ్రేణులు ఇంకా కోలుకోలేకపోయాయి. సరిగ్గా అదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్లో కాలు జారిపడటం, తుంటి ఎముక విరిగి సర్జరీ జరగడంతో ప్రస్తుతం ఇంటికే పరిమితమయ్యారు. దీంతో పార్టీని కేటీఆర్ నడిపిస్తూ, పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేసీఆర్ కోలుకుని తిరిగి పగ్గాలు అందుకుంటే తప్పించి బీఆర్ఎస్లో పాత జోష్ కనిపించదు. కేడర్ కూడా అదే కోరుకుంటూ సోషల్ మీడియాలో సైతం ఇదే పోస్టులు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే చంద్రశేఖర్రావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగగా పలు కీలకమైన నిర్ణయాలను తీసుకున్నారు. తాను త్వరలోనే ప్రజల్లోకి వస్తానని కేసీఆర్ ఎంపీలకు తెలిపారు. ఎన్నికల్లో ఏ విధంగా పోరు సాగిద్దామనే విషయమై ఆయన ఈ భేటీ ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ అనుకూల, ప్రతికూల పరిస్థితులను కూడా కేసీఆర్ ఆరా తీశారు. కానీ.. తెలంగాణ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ విస్తరణ ప్రణాళికలకు సైతం బ్రేకులు పడినట్లే కనిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నాటికి నాన్ బీజేపీ, నాన్ కాంగ్రెస్ కూటమిని ఏర్పాటు చేసి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలని కేసీఆర్ ఆశించారు. ఇందుకోసం టీఆర్ఎస్ పార్టీని కాస్తా బీఆర్ఎస్గా మార్చారు. దేశంలోని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రాంతీయ పార్టీల నేతలను వరుసపెట్టి కలిశారు. మహారాష్ట్రపై ఫోకస్ పెట్టి పార్టీ కమిటీలు సైతం వేశారు. తెలంగాణ ఎన్నికలకు ముందు దాదావు 600 కార్లతో ర్యాలీగా షోలాపూర్ వెళ్లి హల్ చల్ చేశారు గులాబీ దళపతి.

అయితే కేసీఆర్ జోరుకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు అడ్డుకట్ట వేశాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి, తనకు అనారోగ్యం, కేంద్రంలో బీజేపీ బలంగా వుండటం వంటి కారణాలతో చంద్రశేఖర్ రావు బీఆర్ఎస్ విస్తరణ ప్రణాళికలను నిలిపివేసినట్లుగా సమాచారం. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణకే పరిమితం కావాలని, ఎంఐఎం మద్ధతుతో 12 నుంచి 15 స్థానాల్లో విజయం సాధించాలని కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లుగా కథనాలు వస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్లకు ధీటుగా వ్యూహాలు, హామీలు ప్రకటించాలని చంద్రశేఖర్ రావు సూచించారు. అయోధ్య రామమందిరం, హిందుత్వ ఎజెండాతో జోషతో వున్న బీజేపీకి, తెలంగాణలో పదేళ్ల తర్వాత గెలిచిన కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టాలని కేసీఆర్ భావిస్తున్నారు. మరి ఆయన వ్యూహాలు ఎంత వరకు సక్సెస్ అవుతాయో అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.



# కేసిఆర్ ప్రాజెక్టుల్లో డొల్లతనం

- గత ప్రభుత్వ ప్రాజెక్టులు కట్టడం పూర్తికాకముందే కూలిపోతున్నాయి
- రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ఒకేరోజు రూ. 134.5 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:
కేసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు నిర్మాణం కాకముందే కూలిపోతున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నాణ్యతకన్నా కమీషన్లపైనే దృూష్టిపెట్టిందని, అందువల్లే ఒక్క ప్రాజెక్టు కూడా నాణ్యంగా లేదని,ప్రజాధనాన్ని వృూధా చేసిన ఆ పార్టీ నాయకులు ఇవ్వాల తమకు నీతులు చెప్పడం ఏమిటని ఆయన మండిపడ్డారు. ముషంపల్లిలో రూ. 99.80 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి,ముషంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో ఇప్పటికీ కనీసం స్వచ్ఛమైన తాగునీరు అందించని ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుమీద వేలకోట్లు దోపిడి చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముషంపల్లి పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రికి.. పాఠశాలలో పిల్లలకు, టీచర్లకు త్రాగునీటి గురించి స్థానికులు విన్నవించగా.. తక్షణమే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కిన్లీ కంపెనీ వారితో సమన్వయం చేసుకొని హైకెపాసిటీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలు శాశ్వతం కాదని,నాయకునిగా మనం చేసిన మంచి పనులే మనల్ని పదికాలాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడుతాయన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నల్గొండ పట్టణంలో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన మంత్రి.. అనంతరం మాట్లాడుతూ ఇది ఒక భవనం కాదని ,ఎందరో నిరుద్యోగ యువతీ యువకుల జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నింపే దీపమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందరు నాయకుల్లాగా తాను ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులువుకునే రకం కాదని, ప్రారంభించిన ప్రతీ పనిని పూర్తి చేసేవరకు పర్యవేక్షిస్తానని, నిర్మాణం పూర్తియిన తర్వాత స్కిల్ సెంటర్లో నా నల్గొండ బిడ్డలకు కోర్సు ముగిసిన రెండు నుంచి మూడు నెలల్లో ఉపాధి దొరికేలా సిబ్బందితో పనిచేయిస్తానని మంత్రి తెలిపారు. ఇది తన కలల ప్రాజెక్టు అని,నన్ను గుండెల్లో పెట్టుకున్న నల్గొండ యువత రుణం తీర్చుకోవడానికి దొరికిన అవకాశమని మంత్రి అన్నారు. యువత కూడా చెడు వ్యసనాలకు, దురలువాట్లకు లోనుకాకుండా స్కిల్ సెంటర్ లో చేరి మీ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరుకుంటున్నా, ఉద్యోగాలు రాలేదని డిప్రెషన్ లోకి వెళ్లకుండా స్కిల్ సెంటర్లో చేరి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన యువతకు సూచించారు. నల్గొండ బిడ్డలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటా,కొద్ది రోజులు ఎక్కువ మంది నన్ను కలవడానికి రావడం వల్ల అందరిని కలవలేకపోతున్నా, అయ్యో మంత్రిని కలుద్దమనుకుంటే కలవలేకపోయామని నారాజ్ కావద్దు ,మీ అందరి గుండె చప్పుడు నాకు తెలుసు, మీ ఇంట్లో మనిషిగా మీ అందరి సమస్యలను తీర్చుతానని మాటిస్తున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటా.. చెప్పిన ప్రతీ పనిని పూర్తి చేస్తానని ప్రకటించారు. అంతకు ముందు నల్గొండ పట్టణం పానగల్ లో ఒక కోటి 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బాలసదనం, 50 లక్షల వ్యయం తో నిర్మించనున్న వయో వృూద్ధుల వసతి గృూహం కు, నల్గొండ జిల్లా, కన గల్ మండలం దర్వేశి వురం గ్రామం లో 12 కోట్ల 40 లక్షల అంచనా తో నిర్మించనున్న మహబూబ్ నగర్– నల్గొండ రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి పునర్ నిర్మాణ పనులకి శంకుస్థాపనలు చేశారు.

# దేనికైనా రె'ఢీ'..!

- ఇక్కడ వైఎస్ఆర్ బిడ్డను, ఎవ్వరికి భయపడను
- నాడు జగనన్న కోసం కష్టపడి పని చేశా
- నా బిడ్డలను సైతం పక్కన పెట్టి నా రక్తం, చెమటను దారపోశా
- నేడు వారే నాపై మూకుమ్మడిగా మాటల దాడి
- రాజన్న ఆశయాలకు జగనన్న తూట్లు పొడిశారు
- ఏపీలో రాజన్న రాజ్యం స్థాపించడమే నా ధ్యేయం
- వైఎస్ఆర్ పార్టీలో ఇప్పుడు వైఎస్ఆర్ లేడు, అందుకే ఏపీలో అడుగు పెట్టా
- కాంగ్రెస్తోనే దేశం సుభిక్షం, రాష్ట్రం అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం
- ప్రకాశం జిల్లా కార్యకర్తల సమావేశంలో ఏపీ పిసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పాలనలో నీటి ప్రాజెక్టులు సర్వనాశం
- గుండ్లకమ్మ ప్రాజెక్టును రాష్ట, జిల్లా నేతలతో కలిసి పరిశీలన






సూర్యప్రతినిధి, ఒంగోలు : నేను దేనికైనా రె'ఢీ', ఎవ్వరికి భయపడను, మీ బెదిరింపులకు అసలు బెదరను, ఇక్కడ ఉంది వైఎస్ఆర్ బిడ్డను అని ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను సూటిగా హెచ్చరించారు. నాడు జగనన్న కోసం కష్టపడి పని చేశా, నా బిడ్డలను సైతం పక్కన పెట్టి రక్తం, చెమటను దార పోశా, కాని నేడు వారే నాపై మూక్కుమ్మడి మాటల దాడి చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. శనివారం నగర పరిధిలోని విష్ణుప్రియ కన్వేన్షన్ హాల్లో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొని మాట్లాడారు. ముందుగా జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్రెడ్డితో పాటు జిల్లా ముఖ్య నేతలు, ఇన్చార్జులు షర్మిలాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో నేతలు, కార్యకర్తలకు భవిష్యత్తు కార్యచరణపై దిశా నిర్దేశం చేసింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అంటే నేను కొత్త అర్ధం పలుకుతోందన్నారు. ఇప్పుడు వైఎస్ఆర్ కాదు. వై అంటే వైవీ సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకష్ణా రెడ్డిగా మిగిలిపోయిందన్నారు. వైఎస్ఆర్ పార్టీలో ఇప్పుడు వైఎస్ఆర్ లేడని ఎద్దేవా చేశారు. జగన్రెడ్డి పార్టీ నియంత పార్టీని ప్రజలెవ్వరూ పట్టించుకోరని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టని పార్టీ, నాపై ముప్పేట దాడి చేస్తున్నారు. అన్నివైపుల నుంచి దాడి చేస్తున్నారు. నా సొంత వాళ్ళు అనుకొని 3200 కిలోమీటర్ల పాదయ్రా చేశా, నా బిడ్డలను ఇంటిని పక్కన పెట్టా, వైసీపీని నా బుజాల మీద వేసుకున్న మోశా, మనసు పెట్టీ పని చేశాను. నా రక్తం దారపోశా, నా చెమటను దారపోశా ఇప్పుడు అదే వైసీపీ ఇప్పుడు నా మీద దాడి చేస్తుంది. నా మీద ఎన్ని రకాలుగా దాడులు చేసిన నేను భయపడనని స్పష్టం చేశారు. ఇక్కడున్నది వైఎస్సార్ బిడ్డ అన్న సంగతి మరవద్దని, భయపడే వాళ్ళు ఎవరు లేరని హెచ్చరించారు. మీకు చేతనయ్యింది చేసుకోండి, నేను దేనికైనా రెడీ అంటూ సవాల్ విసిరారు. రానున్న 2024 ఎన్నికల యుద్ధానికి మేము రెడీగా ఉన్నామన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి హోదా రావాలి, ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం కావాలి, విశాఖ స్టీల్ ఉండాలి, ఉద్యోగాలు రావాలి, రైతు రాజ్యం రావాలి, అందుకే వైఎస్సార్ బిడ్డ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అడుగు పెట్టిందని షర్మిల అన్నారు. కాంగ్రెస్తోనే దేశం సుభిక్షం, ఏపీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని అన్నారు. ప్రజలంతా ఆలోచించాలి, కాంగ్రెస్ను ఆదరించాలి, హస్తానికి ఓటు వేసి అధికారంలోకి తీసుకరావాలని కోరారు. ఆ దిశగా పార్టీ క్యాడర్ గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని షర్మిల పిలువునిచ్చారు.

**గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పరిశీలన....**

గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకు పోతుంటే సంబంధిత శాఖ మంత్రి మ్రాం సంక్రాంతి డ్యాన్సులు చేస్తున్నారని పిసీసీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ షర్మిలతో పాటు రాష్ట్ర నేతలు గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. గేటు విరిగిపోయిన భాగాన్ని పరిశీలించారు. నీటి సామర్ధ్యం, అక్కడ పరిస్థితులు గురించి నేతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జగన్రెడ్డి పాలనలో నీట ప్రాజెక్టులు నిర్వీర్యం అయ్యాయన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు మరీ దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు. ఇది వైఎస్సార్ కట్టిన ప్రాజెక్ట్, రూ. 750 కోట్లు ఖర్చు చేసి నిర్మించారు. లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చారు. 12 మండలాల ప్రజలకు, ఒంగోలు పట్టణానికి త్రాగునీరు ఇచ్చే ప్రాజెక్ట్ అన్నారు. వైఎస్సార్ కట్టిన ప్రాజెక్ట్ నేడు పూర్తిగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. నిర్వహణ విషయంలో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడ అధికారులు నిర్వహణ లేకనే గేట్లు కొట్టుకు పోయాయి అని చెప్పారు. మరమత్తులు చేయాల్సింది పోయి ప్రాజెక్ట్ నిర్వహణలో లోపాలు అని చెప్తున్నారు. టీడీపీ జలయజ్ఞం దోపిడీ అని అర్థం లేని ఆరోపణలు చేసింది. ఇళ్లు కట్టుకున్నా, దానికి నిర్వహణ అవసరంపట్టించుకోకుండా ఉంటే ఏదైనా తుప్పు పడుతుంది. ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం గేట్లు కొట్టుకు పోతుంటే డ్యాన్సులు చేస్తుంది. మంత్రి సంక్రాంతి డ్యాన్సులు చేస్తారు తప్పా, పని చేయరు. జగన్ అన్న కు మరమత్తులు చేయించడానికి మనసు రావడం లేదన్నారు. ఇదేనా వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టడం అంటే అని ప్రశ్నించారు. వైఎస్సార్ కట్టిన ప్రాజెక్ట్ను పట్టించుకోని మీరు వైఎస్ వారసులు ఎలా అవతారని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి, లేకుంటే ప్రాజెక్ట్ మొత్తం కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. రూ 10 కోట్లు ఇస్తే ఇస్తే ప్రాజెక్ట్ నిలబడుతుందన్నారు. ప్రాజెక్ట్ కింద వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. వెలిగొండ ప్రాజెక్టును సైతం నిర్లక్ష్యం చేశారు. 40 టిఎంసీ సామర్ధ్యం కలిగిన అతిపెద్ద ప్రాజెక్ట్ వెలుగొండ అన్నారు. 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్రాజెక్ట్ సైతం పక్కన పడింది. గత 10 ఏళ్లలో చంద్రబాబు, జగన్ అన్న తట్టెడు మట్టి కూడా మోయాలేదని ఎద్దేవా చేశారు. షర్మిల వెంట సిడబ్ల్యుసి సభ్యులు కొవ్వుల రాజు, డా ఎన్ రఘువీరా రెడ్డి, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ, పార్లమెంట్ సభ్యులు, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్వలి, ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, జాతీయ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇన్చార్జులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన
**నోటీసు నెం. 25/TS/TO/EE/R&B/MBD/2023-24, తేది: 23-01-2024**
క్రమ సంఖ్య 1 నుండి 5 వరకు. పనుల సంఖ్య (04). మొత్తం అంచనా వ్యయం (రూ. లక్షలలో): 76.4 లక్షలు. బిడ్స్ సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 30-01-2024 మ॥ 3.30 గం॥ల వరకు. తదుపరి వివరములకు https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సం॥ ఫోన్ నెం. 08719-240716.
సం/- డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీసర్,
(ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) మహబూబాబాద్
DIPR.RO.No.2553-DP/CL/Advt/1/2023-24, Dt : 27-01-2024

సూర్య
విజయవాడ
ఆదివారం
28 జనవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

లియాండర్ పేస్, మహేష్ భూపతి, సానియా మీర్జా తర్వాత డబుల్స్ ర్యాంకింగ్స్ లో భారతదేశ టెన్నిస్ రంగంలో రోహన్ బొపన్న నంబర్ వన్‌గా నిలిచి ఒక సరికొత్త చరిత్ర సృష్టించాడు. అంతేకాదు 43 ఏళ్ల లేటు వయస్సులో, తన కెరీర్ చరమాంకం లో సైతం భారత టెన్నిస్ స్టార్ బొపన్న టెన్నిస్ క్రీడలో ఒక అద్భుతమైన డబుల్స్ ఆటగాడిగా చాలా అమోఘంగా రాణిస్తుండటం ఒక గొప్ప విశేషం. అదే మాదిరి 43 ఏళ్ల వయస్సులో వరల్డ్ నంబర్ వన్ అనే అతి పెద్ద, అసాధారణ ఖ్యాతిని సాధించిన అతి పెద్ద వయస్కుడిగా బొపన్న ప్రపంచ టెన్నిస్ చరిత్రలో ఒక ఉన్నత శిఖరానికి చేరుకోవడం భారతదేశ క్రీడారంగానికే ఓ గర్వ కారణమైన విషయం. అలాగే ఇప్పటివరకు పురుషుల డబుల్స్‌లో అమెరికా దిగ్గజం మైక్ బయన్ (41 ఏళ్ల 76 రోజులు,2019లో ) పేరిట రికార్డు వుంది. అదే విధంగా మహిళల డబుల్స్ అమెరికా ప్లేయర్ రీసా రేమండ్ ( 39 ఏళ్ల,2012 లో ), పురుషుల సింగిల్స్ లో స్విజర్లాండ్ దిగ్గజం ఫెదరర్ ( 36 ఏళ్ల 220

## లేటు వయస్సులోనూ వన్నె తగ్గని ఆటగాడు

రోజులు,2018లో) మహిళల సింగిల్స్‌లో అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ (35 ఏళ్ల 124 రోజు లు, 2017లో ) వీరంతా కూడా అతి పెద్ద వయస్కుడిగా ప్రపంచ టెన్నిస్ చరిత్రలో రికార్డు సృష్టించారు. ఇలాంటి గొప్ప గొప్ప కాకలు తీరిన టెన్నిస్ యోధులు, యోధురాళ్ల ను తలదన్నేలా 43 రోహన్ బొపన్న రూపంలో 43 ఏళ్ల లేటు వయస్సు గల డబుల్స్ క్రీడాకారుడు అటు భారతదేశ టెన్నిస్ క్రీడారంగం, ఇటు ఆశేష కోట్లాది మంది భారతదేశ క్రీడాభిమానులు అంతర్జాతీయ స్థాయిలో తల ఎత్తుకునేలా చేయగలిగిన బొపన్న ఎంతైనా శతకోటి అభినంద నలకు పాత్రుడు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఇంకా చెప్పుకుంటూపోతే అత్యంత సుదీర్ఘమైన తన విలువైన టెన్నిస్ కెరీర్ లో 24 డబుల్స్ టైటిల్స్ సాధించడమే కాదు,37 టోర్నీ లలో అతను రన్నరప్ గా నిలువడం తో పాటు 2017 లో గాబ్రియేలా దబ్రోస్కీ ( కెనడా ) తో కలిసి బొపన్న ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్ డ్ డబుల్స్ టైటిల్ సాధించడంలో,2010 లో ఐజామ్ ఖురేషీ (పాకిస్తాన్ ) తో యూఎస్ ఓపెన్ లో,2023 లో ఎబ్డెన్ తో యూఎస్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచి టెన్నిస్ విశ్వ ప్రపంచంలో తన సత్తా ను చాలా అమోఘంగా చాటాడు.

ఏదిఎమైన అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో బొపన్న నంబర్ వన్ ర్యాంక్ సొంతం చేసుకోవడం దాదాపు ఖరారైన నేపథ్యంలో భారతదేశ క్రీడారంగా నికి సంబంధించి ఇది ఒక గొప్ప శుభ పరిణామంగా చెప్పవచ్చు. ఎందుకంటే ప్రపంచటెన్నిస్ చరిత్రలోఅద్భుతాలు సృష్టించిన గొప్ప ప్రతిభ గల భారత టెన్నిస్ ఆటగాళ్లను వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. అలాంటి వారిలో రోహన్ బొపన్న ఒకరుగా నిలువడం ఎంతైనా హర్షణీయమైన విషయం. ఏమైనా రోహన్ బొపన్న వంటి లెజెండ్ డబుల్స్ ఆటగాడి విజయాలను, నెలకొల్పిన రికార్డులను చూసి స్పూర్తి పొంది మరింత మంది యువ టెన్నిస్ ఆటగాళ్లు భారతదేశ క్రీడారంగంలో దూసుకురావాలని భారతదేశ అయిన టెన్నిస్ క్రీడాభిమానులం అయిన మనమందరం మనస్పూర్తిగా, హృదయపూర్వకంగా కోరుకుందాం. జయ జయహో భారత టెన్నిస్ డబుల్స్ క్రీడాకారుడు రోహన్ బొపన్న, వర్ధిల్లాలి భారతదేశ టెన్నిస్ క్రీడారంగం మరో పది కాలాల పాటు దిగ్విజయంగా!

## స్వరూపానందకిచ్చిన భూములు వెనక్కి తీసుకోండి

సన్యాసులకు భూములు ఎందుకు? సన్యాసులకు వేలకొట్ల రూపాయలు ఎందుకు ? సన్యాసులకు ఏసీ కారులెందుకు? రాజమందిరాలను మరపించే ఆశ్రమాలెందుకు? రాజకీయాలెందుకు? సన్యాసి ఐనవాడు ఆకులు అలములుతింటూ , చెట్టునీడన పడుకుంటూ , అలవసరమయితే బిక్షాటన చేసకుంటూ జీవించాలి. ఎంతదూరమైనా నడచివెళ్లాలి. ఎలాంటివాహనము ఎక్కరాదు. కామక్రోద మద మాత్సర్యాలను వదిలామని చెప్తుంటారు.మరి అలాంటి సన్యాసి ననిచెప్పుకునే విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందకి వందలాది ఎకరాల భూములు , వేల కోట్లాదిరూపాయలు ఎందుకూ ? కార్లూ , విమాన ప్రయాణాలు చేసే ఈయన సన్యాసి ఎలా అవుతాడు ? దొంగసన్యాసి కాకపోతే ?ఈయనగారికి 2021 లోమన ప్రభుత్వము 225 కోట్లవిలువ చేసే పదిహేనుఎకరాల భూమిని , చదునుచేసి , రెండుకోట్లతో సిమెంటు రోడ్డువేసి , ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేటాయించింది .ఇవుడు ఆభూమిని ఇతర వ్యాపారాలకు మార్చుకునేట్లుగా జివో ఇవ్వాలని శారదా పీఠం వారు అడుగుతున్నారు . ఇందుకేనా ఐదుసంవత్సరాలు క్రితం నిన్ను ముఖ్యమంత్రిగా చూడాలని ఉంది అనిచెప్పి ముఖ్యమంత్రిని ముద్దుపెట్టుకున్నది ,? అంతేకాదు అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా హైదరబాద్ లోని కోకాపేటలో కోట్లాది రూపాయలు విలువచేసే రెండుఎకరాల భూమిని ఎకరం రూపాయికే , అనగా రెండురూపాయలకు రెండుఎకరాలు భూమిని ఈదొంగ సన్యాసి స్వరూపానందకు దారాదత్తం చేసాడు కనుక రెండుపభ్రుత్వాలు తక్షణమే స్వరూపానందాశ్రమానికి ఇచ్చిన భూమిని , తిరిగి స్వాధీనం చెసుకునేవిధంగా , ఆజీవోలను రద్దుపరచి భూమిని స్వాదీనం చేసుకోవాలనీ , అవసరమయితే ఆభూములను స్వాదీనం చేసుకుని తెలంగాణాలో కాంగ్రెసు ప్రభుత్వము ఇందిరాగాంధీ కాలనీ ఏర్పటుచేసి పేదలకు ఇళ్లస్థలాలు గాను , ఇక్కడ విశాఖలో స్వరూపానందకు కేటాయించిన పదిహెనుఎకరాల భూమిని స్వాధీనము చేసుకుని కాలనీలుగా చేసి పేదలకు పంచినా ఉపయోగం ఉంటుంది. కనుక రెండుపభ్రుత్వాలు తక్షణమె దొంగసన్యాసికి కేటాయించిన భూముల జీవోలను రద్దుచేయాలి.

నార్నెవెంకటసుబ్బయ్య 9290617819

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**

**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# షర్మిలపై అతిగా స్పందిస్తున్న పంకా పార్టీ

- పీసీసీ చీఫ్ గా షర్మిలకు మీడియా హైప్
- బీజేపీ పై చేసిన కామెంట్స్‌ని పట్టించుకోని కాషాయం పార్టీ నేతలు
- తెలుగుదేశం, జనసేనలు సైతం వ్యూహాత్మక మౌనం
- కనీసం 100 స్థానాలలో బలమైన అభ్యర్థులని నిలుపుతామంటున్న కాంగ్రెస్
- వైసిపి సామాజిక మాధ్యమాలలో షర్మిలపై వ్యక్తిగత దూషణలు
- అధికార పార్టీ నేతల వ్యాఖ్యలతో పిసిసి చీఫ్‌కి మరింత మద్దతు

బి.వి.రమణ
9440740015

ఏపీ సీఎం జగన్మోహన్రెడ్డి సోదరి వైఎస్ షర్మిలపై వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. సీఎం జగన్తో విభేదించిన షర్మిల కొన్నాళ్ల కిందట కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ బాధ్యతలను చేపట్టారు. పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాజకీయంగా ఆమె ఫుల్ యాక్టివ్ అయ్యారు. జిల్లాలు వారీగా పర్యటిస్తూ కేడర్తో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆమె పీసీసీ చీఫ్ అయినది లగాయితూ మీడియా హైప్ బాగానే ఉంటోంది. ఆమె వైసీపీ మీద విమర్శలు చేస్తున్నారు. దానికి ప్రతి విమర్శలు కూడా వైసీపీ నుంచి వెళ్తున్నాయి. ఆమె బీజేపీ మీద ఘాటు విమర్శలు చేసినా ఆ పార్టీ అయితే రియాక్ట్ కావడం లేదు. వారు ఎందుకో తెలియదు మోడీ మీద బీజేపీ మీద షర్మిల చేసిన కామెంట్స్‌ని కాషాయం పార్టీ నేతలు అసలు పట్టించుకోవడంలేదు. సైలెంట్ గానే ఉంటున్నారు. ఈ సందర్భంగా ఆమె అధికార వైసీపీతోపాటు సీఎం జగన్మోహన్రెడ్డిపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు రోజులు కిందటి వరకు రాజకీయపరమైన విమర్శలకు పరిమితమైన షర్మిల.. తాజాగా కుటుంబపరమైన విమర్శలకు దిగిపోయారు. తన అన్న సీఎం జగన్మోహన్రెడ్డికి, తనకు మధ్య ఉన్న గొడవ, దానికి కారణం ఎవరన్న విషయాలను మీడియా ముఖంగానే ఆమె వెల్లడిస్తున్నారు. కుటుంబంలో వచ్చిన గొడవకు సంబంధించి షర్మిల మాట్లాడుతున్న సమయంలో కాస్త పరుష పదజాలాన్నే వాడుతున్నారు. ఇదే ఇప్పుడు వైసీపీ నేతలను ఆగ్రహానికి గురి చేస్తోంది. అధికార వైసీపీ మాత్రం ఆమె మాటలకు బాగానే రియాక్ట్ అవుతోంది. దాంతో గత మూడు రోజులుగా షర్మిల వైసీపీల మధ్యనే మాటల యుద్ధం సాగుతోంది. షర్మిల మాటలకు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మంత్రులతో పాటు ఆఖరుకు ఉరవకొండలో సీఎం జగన్ కూడా కౌంటర్ ఇచ్చారు. అయితే ఆయన ఇండైరెక్ట్ గా ఎక్కడా పేరు పెట్టకుండా విమర్శించారు.

కానీ షర్మిల విషయంలో వైసీపీ అతిగా రియాక్ట్ ఎందుకు అవుతోంది అన్నదే ప్రశ్నగా ఉంది. నిజానికి చూస్తే ఏపీలో కాంగ్రెస్ ఏమీ బలంగా అయితే లేదు. షర్మిల వచ్చినంత మాత్రాన ఆ పార్టీ ఓవర్ నైట్ ఎదుగుతుందన్న ఆలోచనలూ లేవు. కానీ షర్మిలను ఒకటి అని నాలుగు అనిపించుకోవడం ద్వారా ఏపీ పాలిటిక్స్ లో ఆమె గ్రాఫ్ పెంచే వ్యూహం ఏదైనా వైసీపీ అనుసరిస్తోందా అన్నదే చర్చగా ఉంది.షర్మిల చేసే రాజకీయ వ్యాఖ్యలకు అంతే ధీటుగా బదులిస్తున్న వైసీపీ నేతలు.. కుటుంబ పరంగా షర్మిల చేస్తున్న వ్యాఖ్యలను ఖండించడం మినహా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. షర్మిల రోజురోజుకూ దిగజారి వ్యాఖ్యానిస్తున్నారంటూ వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. ఇదే ఇప్పుడు ఆ పార్టీ నేతలకు మింగుడు పడని అంశంగా మారింది. వైయస్ కుటుంబం చీలింది అంటే దానికి కారణం జగనన్న చేజేతులా చేసుకున్నదే.అందుకు సాక్ష్యం దేవుడు, నా తల్లి విజయమ్మ.వైసిపి ఇబ్బందుల్లో ఉంటే 18 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు.వాళ్లను మంత్రులను చేస్తానని చెప్పి జగన్ మోసం చేశారు.పార్టీ కోసం నెలల తరబడి 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేశాను.తెలంగాణలో ఓదార్పు యాత్ర చేసాను. అంటూ సమైక్యాంధ్ర కోసం పాదయాత్ర కొనసాగించాను.ఎప్పుడు అవసరం వస్తే అప్పుడు స్వలాభం చూసుకోకుండా జగనన్న గెలువు కోసం అండగా నిలబడి ప్రచారం చేశా అంటూ షర్మిల గతాన్ని గుర్తు చేసుకున్నారు . ఇలావైఎస్ షర్మిల ప్రజల్లోకి వెళ్లి అధికార వైసీపీపై చేస్తున్న విమర్శలు కొంత వరకు అధికార పార్టీకి ఇబ్బందిగా పరిణమించే అవకాశముందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు రాజకీయ విమర్శలు చేసినప్పుడు.. అంతే ధీటుగా వైసీపీ నేతలు బదులిచ్చేవారు. కానీ, ఇప్పుడు షర్మిల కుటుంబపరమైన అంశాలను బయటకు తీసి ఆరోపణలు చేస్తుండడంతో వైసీపీ నేతలకు మింగుడు పడడం లేదు. షర్మిల చేస్తున్న ఆరోపణలను ఖండించలేక, దానిపై మరింత గట్టిగా విమర్శలు చేయలేక వైసీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఒకరిద్దరు నేతలు బయటకు వచ్చిన షర్మిలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. సజ్జల, రోజా వంటి నేతలు వ్యాఖ్యలతో షర్మిల మరింతగా రెచ్చిపోతున్నారన్న భావన వైసీపీ నేతల్లో ఉంది. షర్మిల రోజురోజుకూ చేసే తీవ్ర వ్యాఖ్యలు ఎన్నికలు ముందు పార్టీకి ఇబ్బందిగా పరిణమించే ప్రమాదముందని పలువురు భావిస్తున్నారు. రాజకీయ విమర్శలు వల్ల ఇబ్బంది లేకపోయినా.. కుటుంబ



వ్యవహారాలను బయటకు తెచ్చి ఆరోపణలు చేయడం వల్ల వైఎస్ కుటుంబ ప్రతిష్ట మసకబారుతుందని, ఇది ఒకరకంగా జగన్మోహన్రెడ్డికి ఇబ్బందికరంగా పరిణమించే ప్రమాదముందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ తరవున షర్మిల ప్రజల్లోకి జోరుగా వెళుతున్నారు. అధికార, ప్రతిపక్షాలపై ధీటైన విమర్శలు చేస్తున్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీల్లో టికెట్లు రాని నేతలకు షర్మిల ఇప్పుడు ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారు. ఆయా పార్టీల్లో సీట్ల పంపకాలు తేలిన తరువాత ఎంతో మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కనిపిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లలో అయినా బలమైన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీలో బరిలో దించే అవకాశం కనిపిస్తోంది. అధికార, ప్రతిపక్షాలపై సమాన స్థాయిలో విమర్శలు చేస్తున్న షర్మిలను రెచ్చగొట్టేలా వైసీపీ నాయకులు విమర్శలు చేయడం వల్ల అది పార్టీకి ఇబ్బందిగా పరిణమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బీజేపీ డౌన్ డౌన్ అని ఆమె అన్నారు. మోడీ మీద విమర్శలు చేశారు. కానీ ఆ పార్టీ నేతలు ఎవరూ కిమ్మనడంలేదే. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబు మీద విమర్శలు చేసినా ఆ పార్టీ వారు రియాక్ట్ కాలేదే.

మరి ఒక్క వైసీపీయే ఎందుకు ఇంతలా రియాక్ట్ అవుతోంది. దీని వల్లనే షర్మిలకు పేరు వస్తోంది. ప్రచారమూ వస్తోంది. ఆ ఇబ్బంది ఏదో వైసీపీకే ఆమె వల్ల ఉన్నట్లుగా ప్రొజెక్ట్ అవుతోంది. మొత్తం మీద చూసుకుంటే షర్మిల విషయంలో వైసీపీ వ్యూహాత్మకంగా తప్పులు చేస్తోందా అన్నది అయితే అందరిలో ఉంది. షర్మిల పూర్తిగా తెగించి బరిలోకి దిగిన నేపథ్యంలో ఆమెపై ఎంత తక్కువ విమర్శలు చేస్తే వైసీపీకి అంత మేలు కలుగుతుంది. షర్మిలకు ధీటుగా బదులివ్వడం ద్వారా కట్టడి చేయవచ్చని వైసీపీ నేతలు భావిస్తే మాత్రం స్వీయ తప్పిదంగా మారుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం షర్మిల తన అన్న జగన్మోహన్రెడ్డిపై కోపంతో రగిలి పోతున్నారు. ఈ తరుణంలో ఆమెపై వైసీపీ నేతలు చేసే విమర్శలు ఆమెను మరింత రెచ్చగొట్టేందుకు కారణమవుతాయి. కాబట్టి, షర్మిల చేసే ఆరోపణలపై ఆచి, తూచి వ్యవహరించడం ద్వారా రాజకీయంగా కొంతైనా వైసీపీకి తగిలే డ్యామేజీకి అడ్డుకట్ట వేయవచ్చని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. చూడాలి మరి ఆ దిశగా వైసీపీ నాయకులు ఆలోచన చేస్తారా..? లేదా?

# ఇండియా కూటమిలో పార్టీలు చెల్లా చెదురు?

- సెమీఫైనల్స్ అని చెప్పిన ఎన్నికల్లో బిజెపి జయకేతనం
- తాజాగా విపక్షాలను సంఘటితం చేసిన నితీష్ సరికొత్త రాజకీయం
- లల్లూతో విభేధాలు - మళ్లీ కమలనాధుల వెంట నితీష్ నడిచే అవకాశం
- అటు ఆప్, తృణమూలల్ సహా పలు పార్టీలలో లుకలుకలు
- కొత్త పార్టీల చేరిక దేవుడెరుగు - ఉన్న పార్టీలు చే జారుతున్న వైనం

మణికంఠ శ్రీనివాస్ కలివరపు
9440828164

మరి కొద్ది నెలల్లో లోక్సభ ఎన్నికలు. దేశ రాజకీయాలు మలువులు తిరిగేందుకు అన్ని అవకాశాలున్న సమయమిది. ఆ అంచనాలకు తగ్గట్టుగానే సాగుతున్నాయవి. నిన్న మొన్నటి వరకూ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల హడావుడి నడిచింది. లోక్సభ ఎన్నికలకు వాటిని సెమీఫైనల్స్గా భావించాయి అన్ని పార్టీలు. అందరూ గెలుస్తామనే ఆశతోనే బరిలోకి దిగాయి. కానీ...కప్పు కొట్టింది మాత్రం బీజేపీ. దాదాపు మూడు రాష్ట్రాల్లో ఆ పార్టీ విజయకేతనం ఎగరేసింది. అసలే దూకుడుమీదున్న ఆ పార్టీకి ఈ విజయాలు ఇంకాస్త జోష్ ఇచ్చాయి. కీలకమైన విషయం ఏంటంటే..కాంగ్రెస్ అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాలనూ తమ ఖాతాలో వేసుకుంది. బీజేపీ గెలిచినందుకు కాదు...కాంగ్రెస్కి ఉన్న ఆ రెండు రాష్ట్రాలూ లేకుండా చేసినందుకు కాషాయ వర్గాలు ఆనందంలో తేలిపోయాయి. లోక్సభ ఎన్నికలకు మంచి బూస్టప్ ఇచ్చాయి. అందుకే... ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టింది ఆ పార్టీ. ప్రధాని మోదీ, అమిత్షా ఎప్పటిలాగే వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఒకటి రెండుసార్లు సమావేశాలు కూడా జరిగాయి. ఎక్కడెక్కడ ఎలాంటి వ్యూహాలు అమలు చేయాలి..? ఎక్కడెక్కడ వ్యూహాలు మార్చాలి అని చర్చించారు. హ్యాట్రిక్ కొట్టేస్తామన్న ధీమాగా ఉంది బీజేపీ. ఆ కాన్ఫిడెన్స్కి కారణముంది. ఎక్కడా అవినీతి మరకలేకపోవడం ఒకటైతే...ప్రధాని మోదీ చర్మిష్మా రెండోది. అందుకే...ఎలాగైనా ప్రజలు తమను గెలిపిస్తారని గట్టిగా నమ్ముతోంది. ఇదంతా ఈ వైపు. ఇక రెండో వైపు. ప్రతిపక్షం సంగతి చూస్తే అంతా అయోమయం..అగమ్యగోచరం. గతేడాది జులైలో ఎన్డిఏని ఢీకొట్టేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా అనే కూటమి కట్టాయి. ఉందంటే ఉందంతే...కానీ ఇప్పటికీ ఎన్నో సమస్యలు, సవాళ్లు ఎదుర్కొంటూనే ఉంది. ఆ క్రమంలోనే ఈ కూటమికి నితీష్ కుమార్ రూపంలో అతి పెద్ద సవాల్ ఎదురైంది.

జేడీయూ ఏం కోరుకుంటుందన్న మిస్టరీకి అంతులేదు. భారత కూటమి సభ్యుల మధ్య విభేదాల ఊహాగానాల మధ్య, రాబోయే లోక్సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి పని చేస్తోందని రాహుల్ గాంధీ చెప్పారు. నాగాలాండ్ రాజధాని కోహిమాలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ సీట్ల పంపకంపై వరుస సమావేశాలు జరుగుతున్నాయని, చిన్నపాటి విభేదాలు తేలికగా సద్దుమణిగుతాయని అన్నారు. అయితే, గత కొన్ని వారాలుగా పెద్ద స్పీడ్ బ్రేకర్లకు దారితీసే చర్చలు అడ్డంకులు ఏర్పడుతుండంతో నాయకులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. నిస్సందేహంగా, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, అతని విశ్వసనీయత దెబ్బతినడంతో, అతని భారత కూటమి మిత్రపక్షాలు అనుమానాస్పదంగా చూస్తున్నారు. భారత కూటమికి కన్వీనర్ని నియమించడానికి 'సుశాసన్ బాబు' మొదటి పాట్నా మీటింగ్ జరిగినప్పటి నుండి అనంతంగా వేచి ఉండవలసి వచ్చింది. ఇప్పుడు జేడీయూ సహనం నశించింది. సమాజ్వాదీ పార్టీతో ఉత్తరప్రదేశ్ కూటమి సీట్ల షేరింగ్ ఫార్ములా షెడ్యూల్ కంటే వెనుకబడి ఉంది, ఎందుకంటే, స్పష్టంగా, కాంగ్రెస్ తన హోంవర్క్ చేయలేదు. అఖిలేష్ యాదవ్ పార్టీ మీటింగ్లలో ఒకదానిలో కాంగ్రెస్పై వేగంగా విరమించుకుంది, పాత పార్టీ పోటీ చేయాలనుకుంటున్న సీట్ల జాబితాను అందజేయాలని కోరింది. కొన్ని రోజుల తర్వాత కూడా కాంగ్రెస్ సిద్ధంగా లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది.

ఈ కథంతా చెప్పుకోడానికి అసలు కారణం నితీశ్ కుమార్. అసలు బీజేపీపై పోరాటానికి అందర్నీ సిద్ధం చేసిందే ఆయన. 2022లో బీజేపీ ఐడియాలజీ నచ్చక ఎన్డిఏ నుంచి బయటకు వచ్చారు. ఆ తరవాత ఆర్జేడితో కలిసి బిహార్లో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఇదంతా జరిగి ఏడాది దాటింది. అంతలోనే నితీష్ కుమార్ మనసు మళ్లీ మారినట్టే కనిపిస్తోంది. ఆయన మహాఘట్బంధన్ని కాదని మళ్లీ బీజేపీతోనే పొత్తు కలుపుకునేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. పైగా విశ్వసనీయ వర్గాలే ఈ విషయం చెప్పడం వల్ల నమ్మక తప్పని పరిస్థితి. బహుశా మరి కొద్ది రోజుల్లోనే ఈ కథంతా తేలిపోతుంది. కానీ...ఇండియా కూటమి కథే ఏమిటన్నది అర్థం కావట్లేదు. అసలు కూటమి ఏర్పాటు చేసేందుకు చొరవ చూపించిన పెద్దాయన నితీశ్ కుమార్ లేకపోతే ఆ అలియన్స్ బలమేం ఉంటుందన్న వాదన గట్టిగానే వినిపిస్తోంది. పైగా కాంగ్రెస్తో సైద్ధాంతిక విభేదాలున్న పార్టీలన్నింటినీ ఒక్కచోట చేర్చే బాధ్యత తీసుకున్నారు నితీశ్ కుమార్. ఆయనపై ఉన్న గౌరవంతోనో, నమ్మకంతోనే కొన్ని పార్టీలు వచ్చి కూటమిలో చేరాయి. అందులో ఆప్ ఒకటి. ఇప్పుడు నితీశ్ కుమార్ తన దారిన తను వెళ్లిపోతే మిగతా పార్టీలు మాత్రం ఎందుకు ఉంటాయ్..? అసలు ఉండాల్సిన అవసరమేముందన్న ప్రశ్న రాకుండా మానదు. సింపుల్గా చెప్పాలంటే కూటమి కథ కంచికే అన్న చర్చ జరుగుతోంది. అందుకు కేవలం నితీశ్ కుమార్ మాత్రమే కారణం కాదు. అటు మరో కీలక నేత, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కూడా కూటమిపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. అసలు చిక్కంతా సీట్ల పంపకాల విషయంలోనే వచ్చింది.

బెంగాల్ భారం: కాంగ్రెస్ మరియు తృఎణమూల్ మధ్య మాటల వాగ్వాదం ఇరువురి మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. దీదీ భారత కూటమి సమావేశాన్ని మిస్ చేయడంతో, విషయాలు బ్రేకింగ్ పాయింట్కి రావాల్సి వచ్చింది. మమత బెనర్జీపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అధీర్ రంజన్ చౌదరి ఎడతెగని దాడిని తగ్గించే ప్రయత్నంగా రాహుల్ గాంధీ టిఎంసి అధినేతతో మాట్లాడారని సోర్సెస్ తెలిపాయి. స్థానిక విభేదాలు జాతీయ స్థాయిలో దెబ్బతింటాయని కాంగ్రెస్ ఆందోళన చెందుతోంది మరియు పార్టీ తన నాయకులను రాజ్యమేలాలని కోరుకుంటుంది, ఎందుకు ఆలస్యంగా, ఎవరి అంచనా.సాధారణంగా ఎన్నికల సమయంలో జాతీయ పార్టీలు, స్థానిక పార్టీల వ్యూహాలు వేరుగా ఉంటాయి. తమకు బలమున్న నియోజకవర్గాలను వదులుకోవద్దని స్థానిక పార్టీలు భావిస్తాయి. ఈ స్థానిక పార్టీలను అడ్డుగా పెట్టుకుని ప్రజల్లోకి వెళ్లాని జాతీయ పార్టీలు అనుకుంటాయి. ఇక్కడా అదే జరిగింది. తృఎణమూల్ కాంగ్రెస్ పేరు చెప్పుకుని బెంగాల్లో కాస్త గట్టిగానే ప్రభావం చూపించాలని భావించింది కాంగ్రెస్. అందుకే ఎక్కువ సీట్లు కావాలని వాదించింది. కానీ...ఆ వాదన దీదీకి నచ్చలేదు. మా ఇలాఖాలో మీ డిమాండ్లు ఏంటి అన్న స్థాయిలో అసంతృప్తి



స్వరం వినిపించారు మమతా బెనర్జీ. అందుకే నేరుగా ఆమె కాంగ్రెస్తో సీట్ల పంచుకునేదే లేదు అని తేల్చి చెప్పారు. అప్పటికే అటూ ఇటూ ఊగుతున్న కూటమిని ఇంకా సందిగ్ధంలో పడేశాయి దీదీ వ్యాఖ్యలు. సరిగ్గా ఇదే సమయంలో నితీశ్ కూడా కూటమి నుంచి బయటకు వెళ్లిపోతారన్న సంకేతాలు రావడం వల్ల దెబ్బ మీద దెబ్బ పడ్డట్టైంది. ఇదంతా చివరకు కాంగ్రెస్కి నష్టం కలిగిస్తాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అటు ఆప్ కూడా కాంగ్రెస్తో కలిసి వెళ్లేందుకు ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ఎటొచ్చీ మళ్లీ కాంగ్రెస్ ఒంటరిగానే మిగిలిపోయింది. దీదీ లేని కూటమిని ఊహించుకోలేం, ఎలాగోలా సీట్ల పంపకాల సమస్యని పరిష్కరించుకుంటాం అని కాంగ్రెస్ చెబుతున్నా అది ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చెప్పలేం. అసలే దీదీ ఫైర్ బ్రాండ్. మాటంటే మాటే. ఇక నితీశ్ కుమార్ మళ్లీ బీజేపీతో పొత్తు పెట్టుకుంటే కాంగ్రెస్కి భారీ నష్టమే తప్పదు. బిహార్లో 40 లోక్సభ స్థానాలున్నాయి. ఒకవేళ జేడీయూ తమతో కలిసి వస్తే అన్ని చోట్లా తామే గెలుస్తామన్న ధీమాతో ఉంది బీజేపీ. అంటే...ఆ మేరకు కాంగ్రెస్ నష్టపోవాల్సి వస్తుంది. అటు తృఎణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, ఇటు జేడీయూ...ఇలా ఒకటి తరవాత ఒకటి బయటకు వెళ్లిపోతే కూటమిలో బలం తగ్గిపోవడం ఖాయం. ఎటొచ్చీ కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాల్సిందే. ఇదే జరిగితే కాంగ్రెస్పై ఉన్న కాస్తో కూస్తో నమ్మకం కూడా పోతుంది. భారత్ జోడో యాత్రకు వచ్చినంత స్పందన భారత్ జోడో న్యాయ్ యాత్రకు రావడం లేదన్న గుసగుసలు ఇప్పటికే వినిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ రాంగ్ టైమ్లో యాత్ర చేస్తున్నారన్నది కొందరి వాదన. దీనిపై ఎవరి వాదనలు వాళ్లకున్నా...మరి కొద్ది రోజుల్లోనే కూటమి మొత్తం కూలిపోయే ప్రమాదమైతే కనిపిస్తోంది. ఈ విషయంలో కాంగ్రెస్దే తప్పంటూ కొందరు కూటమిలోని నేతలే పెదవి విరుస్తున్నారు. సింపుల్గా కాంగ్రెస్పై తప్పు నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తప్పెవరిదైనా చివరకు నష్టం మాత్రం కాంగ్రెస్కేనేమో. అంతెందుకు హిందీ లోతట్టు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమితో కాంగ్రెస్ ఇంకా కొట్టుమిట్టాడుతోంది. ఈ ఫలితాలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపాయని అంతర్గత వర్గాలు భావిస్తున్నాయి. స్పష్టంగా, పార్టీ నాయకత్వం తన అంతర్గత ఎన్నికల వ్యూహకర్త సునీల్ కానుగోలును 2024 గ్రాండ్ ఫినాలే కోసం పక్కన పెట్టింది మరియు సంవత్సరం తరువాత వచ్చే హర్యానా మరియు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై దృఎష్టి పెట్టాలని కోరింది. ఇది చివరికి కాంగ్రెస్కు రాబోయే మెగా పోరుకు నిపుణులైన పోల్ వ్యూహకర్త లేకుండా పోయింది. పోల్ ప్లానర్ కాంగ్రెస్ టాస్క్ ఫోర్సెస్ 2024లో ఒక భాగం మరియు ఎన్నికలకు ఇంకా తక్కువ సమయం మిగిలి ఉన్నందున, పార్టీ గణాంక ఇన్పుట్ మరియు లోక్సభ స్థానాలపై నమ్మకమైన అభిప్రాయాన్ని ఎదుర్కొంటుంది. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర ఈశాన్య ప్రాంతాలపై దృఎష్టి సారించడంతో ప్రాథమిక మానవ మరియు ఆర్థిక వనరులతో పార్టీ పురోగతి మరియు సంసిద్ధత సహజంగా కొంత మందగించవచ్చని ఒక నాయకుడు చెప్పారు.

# ఎన్నడూ చూడనంతగా దాడి

- పూర్తి అసత్యాన్ని 'పరిశోధనా నివేదిక'గా చెప్పేసారు
- అబద్ధాల శక్తిపై విలువైన పాఠం తెలిపిన ఈ దాడి
- పెట్టుబడిదారుల సంక్షేమం- నైతిక వ్యాపార విధానాలే మా నిబద్ధత
- 150 రోజులలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక బృందం 300 సమావేశాల నిర్వహణ

గౌతమ్ అదానీ
( అదానీ గ్రూప్ చైర్మన్.)

ఈ యుద్ధం మేఘాలు దట్టం గా అలుముకున్న వేళ, మా అతిపెద్ద ఆయుధం తగినంత లిక్విడిటీ మా వద్ద ఉండటం. రూ. 30,000 కోట్ల మా నగదు నిల్వలను పెంపొందించుకోవడానికి, మా గ్రూప్ కంపెనీలలో నిష్కళంకమైన ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులైన పార్ట్‌నర్స్ మరియు వంటి వాటికి వాటా విక్రయాల ద్వారా, రాబోయే రెండేళ్లలో రుణ చెల్లింపుకు సమానమైన రూ. 40,000 కోట్లను అదనంగా పెంచడం ద్వారా మా ఆర్థిక స్థితిని మరింత పటిష్టం చేసుకున్నాము. ఇది విస్తారమైన నగదు నిల్వలను సిద్ధం చేయడం, మార్కెట్లపై విశ్వాసాన్ని పునరుద్ధరించడం మరియు భారతదేశానికి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ఆస్తులను సృఎష్టించడం వంటి లక్ష్యాలకు ఉపయోగపడింది.రూ. 17,500 కోట్ల మార్జిన్-లింక్డ్ ఫైనాన్సింగ్ను ముందస్తుగా చెల్లించడం ద్వారా, మేము మార్కెట్ అస్థిరత నుండి మా పోర్ట్‌ఫోలియోను కాపాడుకోవటం తో పాటుగా ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా సరే ధైర్యంగా నిలబడగలిగేలా చేయగలిగాము. వ్యాపారాలపై దృఎష్టి పెట్టాలని మా నాయకత్వ బృఎందాన్ని కోరాను. ఇది ఆర్థిక సంవత్సరం 2024 మొదటి అర్ధభాగంలో రికార్డ్-బకింగ్ ఈబిఐటిడిఏ 47% వృఎద్ధిని సాధించేందుకు దోహద పడింది, అదానీ పోర్ట్‌ఫోలియో ఆర్థిక సంవత్సరం 2024 మూడవ త్రైమాసికం లో అత్యధిక త్రైమాసిక లాభాలను అందించింది. ఇదే ఇప్పుడు మాట్లాడుతోంది.మేము మా ఆర్థిక మరియు ఆర్థికేతర వాటాదారుల కోసం విస్తృఎతమైన ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ను అమలు చేసాము. ఆర్థిక బృఎందం ఒక్కటే తొలి 150 రోజులలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 300 సమావేశాలను నిర్వహించింది, తొమ్మిది రేటింగ్ ఏజెన్సీల ద్వారా 104 సంస్థలలో రేటింగ్ల ధృఎవీకరణను నిర్ధారించింది.



బ్యాంకులు, స్థిర ఆదాయ పెట్టుబడిదారులు, సావరిన్ వెల్త్ ఫండ్లు, ఈక్విటీ పెట్టుబడిదారులు, భాగస్వాములు మరియు రేటింగ్ ఏజెన్సీలు ఎల్లప్పుడూ మా కీలక వాటాదారులుగా ఉంటారు, ఎందుకంటే వారు నిర్వహించే శ్రద్ధ, పరిశీలన మరియు సమీక్షలు మా సమగ్రమైన మరియు పారదర్శకమైన అంశాల వెల్లడికి మద్దతు ఇస్తాయి.

మాపై దాడి చేసిన వారి ఉద్దేశాలను బహిర్గతం చేయడానికి మేము వాస్తవాలను పారదర్శకంగా వివరించడం మరియు మా వైపు కథ ను వివరించడంపై దృఎష్టి సారించాము. ఇది మా గ్రూప్పై ప్రతికూల ప్రచారాల ప్రభావం తగ్గడానికి దారితీసింది. ప్రజల అవగాహనలో మార్పుకు నిదర్శనం మా షేర్హోల్డర్ బేస్లో గణనీయమైన పెరుగుదల, ఇది ఫాలో-ఆన్ పబ్లిక్ ఆఫరింగ్ యొక్క ప్రాథమిక లక్ష్యం. ఈ సవాలుతో కూడిన సంవత్సరంలో, మా వాటాదారుల బేస్ 43% విస్తరించి దాదాపు 70 లక్షలకు చేరుకుంది.అదనంగా, మేము మా వృఎద్ధి వేగాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్నాము. గ్రూప్ తన పెట్టుబడులను కొనసాగించింది, మా అసెట్ బేస్ వృఎద్ధి రూ. 4.5 లక్షల కోట్లకు పెరిగింది. ఈ కాలంలో ఖవ్డాలో ప్రపంచంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కేంద్రం , కొత్త రాగి స్మెల్టర్, గ్రీన్ హైడ్రోజన్ ఎకో సిస్టం మరియు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ధారావి పునరాభివృఎద్ధి వంటి అనేక కీలక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి.తిరిగి చూసుకుంటే , సంక్షోభం పెరగడానికి అనుమతించిన నా ప్రాథమిక బలహీనతను వెలికితీసింది - మేము మా ఔట్రీచ్ మెకానిజమ్లపై తగినంత శ్రద్ధ చూపలేదు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కమ్యూనిటీ వెలుపల కొంతమందికి అదానీ గ్రూప్ చేసిన లేదా చేస్తున్న దాని పరిమాణం, స్థాయి మరియు నాణ్యత గురించి తెలుసు. మా ఆర్థికేతర వాటాదారులందరికీ కూడా మన గురించి తెలుసునని మరియు మన గురించి నిజం తెలుసునని , మా ఆర్థిక స్థితి బలంగా ఉందని, మా పాలన తప్పుపట్టలేనిదని, వృఎద్ధికి మా రోడ్మ్యాప్ కొలవబడిందని మరియు మేము ముఖ్యమైన పాత్ర పోషిస్తాము, భారతదేశం యొక్క క్లిష్టమైన మౌలిక సదుపాయాలను నిర్మించడం లో కీలక పాత్ర పోషిస్తామని మేము అమాయకంగా విశ్వసించాము. ఈ అనుభవం, మా నాన్-ఫైనాన్షియల్ స్టేక్హోల్డర్లతో సమర్థవంతంగా సంబంధాలను నెరవేర్చవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. మా రుణ స్థాయిల యొక్క వక్రీకృఎత కథనాలను మరియు రాజకీయ పక్షపాతానికి సంబంధించిన నిరాధారమైన ఆరోపణలను ముందస్తుగా ఎదుర్కోవడంలో మేము విఫలమయ్యాము, ఫలితంగా వాస్తవాలు మరుగున పడి, అసత్యాలు ప్రజలలోకి వెళ్లాయి. వాస్తవం ఏమిటంటే, మా రవాణా మరియు యుటిలిటీ కంపెనీల కోసం, మేము అతి తక్కువ రుణ- ఈబిఐటిడిఏ నిష్పత్తులను కలిగిన కంపెనీలలో ఒకటిగా నిలిచాము. (సెప్టెంబర్ 2023తో ముగిసే అర్ధ సంవత్సరంలో, ఇది 2.5ఎక్స్ గా నిలిచింది) ఇంకా, స్పెక్ట్రమ్లో రాజకీయ పార్టీలచే పాలించబడే 23 భారతీయ రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల వ్యాపార కార్యకలాపాలతో , మేము నిజంగా రాజకీయంగా అజ్ఞేయవాదులమే.

గత సంవత్సరంలోని పరీక్షలు మరియు కష్టాలు మాకు విలువైన పాఠాలు నేర్పాయి, మమ్మల్ని శక్తివంతులను చేశాయి మరియు భారతీయ సంస్థలపై మా విశ్వాసాన్ని పునరుద్ఘాటించాయి. మాపై ఈ మోసపూరిత దాడి - మరియు మా బలమైన ప్రతిఘటనలు - నిస్సందేహంగా ఒక కేస్ స్టడీగా మారతాయి, నా అభ్యాసాలను పంచుకోవాలని నేను భావించాను ఎందుకంటే, అది ఈ రోజు మేము వున్నాము , రేపు మరొకరు కావచ్చు. ఈ తరహా దాడులకు ఇది ముగింపు అని నేను ఏమీ భ్రమల్లో లేను. ఈ అనుభవం నుండి మరింత బలంగా బయటకు రావటం తో పాటుగా భారతదేశ వృఎద్ధి కథనానికి మా వినయపూర్వకమైన సహకారాన్ని కొనసాగించాలనే మా సంకల్పంలో మరింత అప్రమత్తంగా వుండాలని నేను నమ్ముతున్నాను.

## హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ 2024లో బొటానికల్ మిస్టరీ నవల ఆవిష్కారం

ఆనంద తుమ్రుగోటి తొలి నవల, యువతకు ఓ బొటానికల్ మిస్టరీగా ఉండే గ్రీన్ అలిగియెంట్స్ అండ్ ది సీక్రెట్ ఆఫ్ ది పాయిజన్ గార్డెన్ పుస్తకం శనివారం నాడు హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ లో జరిగిన మీట్ పై బుక్ కార్యక్రమంలో ఆవిష్కరించబడింది. గ్రాన్యుల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి ఈ నవలను ఆవిష్కరించారు. సుమారు 120 మందికిపైగా పుస్తకాభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నవలను రచయిత్ర ఆనంద తుమ్రుగోటి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నవల రాయడంతో ఒక కల నెరవేరినట్లయింది. వృక్ష ప్రపంచంలో తెలుసుకోవాల్సినవి, పంచుకోవాల్సినవి ఎన్నో కథలున్నాయి. అలాంటి ఓ అన్వేషణే ఈ నవల అని అన్నారు
ఆర్బీసీ వరల్డ్ వైడ్ సీఎండీ రమాకాంత్ తుమ్రుగోటి ఈ పుస్తకానికి ఆకర్షణీయమైన కవర్ డిజైన్ చేశారు. పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఈ పుస్తకం అమెజాన్ లో లభ్యమవుతుంది.



### ఖర్చు చేసిన డబ్బును తిరిగి ఇచ్చేస్తున్న

# క్రెడిట్ కార్డు



ఒకప్పుడు, క్రెడిట్ కార్డ కోసం జనం వెంపర్లాడితే... ఇప్పుడు బ్యాంక్లు వెంటపడుతున్నాయి. క్రెడిట్ కార్డ్ కస్టమర్లను ఆకర్షించ డానికి ఆకర్షణీయమైన ఫీచర్లను ఎరగా వేస్తున్నాయి. అలాంటి ఎరల్లో ఒకటి 'క్యాష్ బ్యాక్ ప్రోగ్రా మ్'. క్యాష్ బ్యాక్ ఆఫర్తో ఉన్న క్రెడిట్ కార్డు యూజర్లను బాగానే మెప్పిస్తున్నాయి. ఈ తరహా కార్డపై వచ్చే క్యాష్ బ్యాక్.. ఖాతాదారుడి క్రెడిట్ కార్డ్ అకౌంట్లో జమ అవుతుంది. క్రెడిట్ కార్డ్ బిల్లు నుంచి ఆ మొత్తాన్ని తగ్గించి బిల్ కట్టొచ్చు. 5 క్రెడిట్ కార్డు మంచి క్యాష్ బ్యాక్ అందిస్తున్నాయి. వీటిలో ఏ కార్డ్ ద్వారానైనా ఒక వ్యక్తి ఒక నెలలో రూ.లక్ష రూపాయలు ఖర్చు పెడితే.. అతనికి ఒక సంవత్సరంలో ఎంత డబ్బు క్యాష్ బ్యాక్ రూపంలో తిరిగి వస్తుందన్న లెక్కలు కూడా ఇక్కడ ఉన్నాయి.

**క్యాష్ బ్యాక్ ఎస్బీఐ క్రెడిట్ కార్డ్ :** క్యాష్ బ్యాక్ ఎస్బీఐ క్రెడిట్ కార్డ్ తీసుకుంటే.. ఈ కార్డ్ ద్వారా ఆన్లైన్లో చేసే ఖర్చుపై 5% డబ్బు తిరిగొస్తుంది. ఆఫ్లైన్ ద్వారా చేసే ఖర్చుపై 1% క్యాష్ బ్యాక్ వస్తుంది. ఉదాహరణకు... ఒక వ్యక్తి ఒక నెలలో రూ.లక్ష రూపాయలను ఈ కార్డ్ ద్వారా ఖర్చు చేశాడనుకుందాం. అందులో, రూ. 20,000 మొత్తాన్ని ఆన్లైన్లో ఖర్చు చేసి, మిగిలిన రూ. 80,000 మొత్తాన్ని ఆఫ్లైన్లో ఖర్చు చేస్తే... అతనికి ఏడాదిలో వచ్చే మొత్తం క్యాష్బ్యాక్ రూ. 21,600 అవుతుంది.

**హెచ్డీఎఫ్సీ మిలీనియా క్రెడిట్ కార్డ్ :** ఈ కార్డ్ ద్వారా... అమెజాన్, బుక్ మై షో, కల్ట్.ఫిట్, ఫ్లిప్కార్డ్, మింత్ర, సోనీ లివ్, స్విగ్గీ, టాటా క్లిక్, ఉబర్, జొమాటో ఫ్లాట్ఫామ్లో చేసే స్పెండింగ్ మీద 5% క్యాష్ తిరిగొస్తుంది. ఇతర ఖర్చులపై 1% క్యాష్ బ్యాక్ అందుతుంది. క్యాష్ బ్యాక్ ఎస్బీఐ క్రెడిట్ కార్డ్ తరహాలోనే, ఈ కార్డ్ ద్వారా ఒక నెలలో రూ. 20,000 మొత్తాన్ని ఆన్లైన్లో ఖర్చు చేసి, మరో రూ. 80,000 మొత్తాన్ని ఆఫ్లైన్లో ఖర్చు చేస్తే... ఏడాదిలో వచ్చే క్యాష్బ్యాక్ రూ. 21,600 అవుతుంది.

**యాక్సిస్ బ్యాంక్ ఏస్ క్రెడిట్ కార్డ్ :** ఈ కార్డ్ ద్వారా... బిల్లు చెల్లింపులపై 5% క్యాష్ బ్యాక్, స్విగ్గీ, జొమాటో, ఓలా ఫ్లాట్ఫామ్లో చేసే ఖర్చులపై 4% క్యాష్ బ్యాక్, ఇతర అన్ని స్పెండింగ్స్ మీద 2% క్యాష్బ్యాక్ వర్తిస్తుంది. ప్రతి నెలా.. బిల్ పేమెంట్లు 4% క్యాష్బ్యాక్ వచ్చే కేటగిరీలపై రూ. 10,000 ఖర్చు చేసి; మరో రూ. 90,000 ఇతర విషయాల కోసం స్పెండ్ చేస్తే, ఆ వ్యక్తికి ఆ సంవత్సరంలో రూ. 20,400 డబ్బు తిరిగి వస్తుంది.

**ఐసీఐసీఐ అమెజాన్ పే క్రెడిట్ కార్డ్ :** ఈ కార్డ్ ద్వారా, అమెజాన్ ప్రైమ్ మెంబర్లు అమెజాన్లో ఏదైనా వస్తువు కొంటే 5% క్యాష్ బ్యాక్ లభిస్తుంది. 'అమెజాన్ పే' చెల్లింపులపై 2% క్యాష్ బ్యాక్, ఇతర వ్యయాలపై 1% క్యాష్ బ్యాక్ వస్తుంది. ఉదాహరణకు... ఒక వ్యక్తి అమెజాన్లో రూ.10,000, అమెజాన్ పే ద్వారా రూ. 20,000, ఇతర అవసరాల కోసం రూ. 70,000 ఖర్చు చేస్తే.. అతనికి సంవత్సరానికి రూ. 19,200 క్యాష్ బ్యాక్ లభిస్తుంది.

**స్టాండర్డ్ చార్టర్డ్ స్మార్ట్ క్రెడిట్ కార్డ్ :** స్టాండర్డ్ చార్టర్డ్ స్మార్ట్ క్రెడిట్ కార్డ్ ద్వారా ఆన్లైన్లో చేసే వ్యయంపై 2%, ఆఫ్లైన్లో చేసే ఖర్చులపై 1% క్యాష్ బ్యాక్ వస్తుంది. ఒక వ్యక్తి ప్రతి నెలా ఆన్లైన్ మోడ్లో రూ. 50,000, ఆఫ్లైన్ మోడ్లో రూ. 50,000 ఖర్చు చేస్తే, ఒక ఏడాదిలో రూ. 18,000 క్యాష్ బ్యాక్ రూపంలో అతనికి తిరిగి వస్తుంది.

# 2023 ఏథర్ పేరిట ప్రదర్శన



హైదరాబాద్, ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ, 2023లో సుస్థిరత, కస్టమర్ సంతృప్తి మరియు దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ స్కూటర్ల అభివృద్ధి చెందుతున్న ఆకర్షణకు అంకితభావంతో కూడిన స్ఫూర్తిదాయక ప్రదర్శనను 2023లో ఏథర్ పేరిట నివేదికలో ఆవిష్కరించింది. ఏథర్ స్కూటర్లు సమిష్టిగా 1.2 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించ గా, ఇది గత ఏడాదితో పోల్చితే 209% పెరుగుదలను సూచిస్తుంది. ఏథర్ తెలంగాణలో స్కూటర్ కౌంట్ 14,678తో మొత్తం 101.7 మిలియన్ కిమీలను కవర్ చేసింది. హైదరాబాద్ 69.74 మిలియన్ కిమీలతో ముందంజలో ఉండగా, విశాఖపట్నం 26.5 మిలియన్ కిమీలతో రెండో స్థానంలో నిలిచింది. జాతీయ జాబితాలో బెంగుళూరు 199.7 మిలియన్ కి.మీ.లను గత ఏడాది అగ్రగామిగా ఉన్న చెన్నైని అధిగమించి, ఒక స్కూటర్కు సగటున 5,531 కి.మీ చొప్పున, 79.7 మిలియన్ కి.మీలను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. పుణెను వెనక్కి నెట్టి హైదరాబాద్ 69.7 మిలియన్ కిమీలతో మూడో స్థానంలో నిలిచింది. టైర్ మరియు టైర్ నగరాలు రైడింగ్ దూరాలను పెంచాయి. తెలంగాణలోని కరీంనగర్ రోజువారీ సగటు 36 కి.మీ.తో ముందుంది. ఈ పోకడ, కాసరగోడ్, విశాఖపట్నం, వరంగల్, కటక్ మరియు నాగర్కోయిల్లకు విస్తరించింది. ఈ ప్రాంతాలలో ఒక్కో స్కూటర్కు రోజువారీ దూరాలు ఎక్కువగా ఉన్నాయి.

## మిలిటరీ వెటరన్ హిమానీ తప్లియాల్ని కలవచ్చు మీరు



అమెజాన్ ఇండియాలో 2021లో చేరిన హిమానీ, సెక్యూరిటీ విభాగంలో మేనేజరు, లాస్ అండ్ ప్రివెన్షన్ విభాగంలో క్లస్టర్ మేనేజర్గా ఆమె తన విధులలో కీలక పాత్రను పోషించారు. ఆమె విధులలో కంపెనీ భద్రత, నష్ట నివారణ కొలమానాలను నిర్వహించడం కూడా ఉన్నాయి.

మన దేశానికి సేవ చేయడానికి తమను తాము అంకితం చేసుకున్న పలు ఏడాదుల అనంతరం, సైనిక అనుభవజ్ఞులు తరచూ తమలోని విభిన్న నైపుణ్యాలను, కొత్త రంగాలకు అచంచల మైన అంకితభావంతో తీసుకువస్తారు. నాయకత్వం, చురుకుదనంతో పాటు ఒత్తిడిలో సమస్యలను పరిష్కరించడంలో వారి నైపుణ్యాలు ఏ రంగానికైనా అమూల్యమైన ఆస్తులు. ఈ సామర్థ్యాన్ని గుర్తించి, 2019లో మిలిటరీ ప్రోగ్రామ్ను ప్రారంభించడం ద్వారా అమెజాన్ మార్గదర్శకులలో ఒకటిగా నిలిచింది. ఇది అనుభవజ్ఞులు తమ విశిష్ట సేవ నుంచి డైనమిక్ కార్పొరేట్ ప్రపంచానికి సరళంగా మారేందుకు మద్దతుగా నిలిచేందుకు అంకితమైన ఒక ప్రయత్నం. దీన్ని 2019లో ప్రారంభించినప్పటి నుంచి తన వ్యక్తిగత మద్దతు, తగిన శిక్షణతో, అమెజాన్లో రాణించేందుకు భారతీయ సైన్యంలో తన నైపుణ్యాన్ని ఉపయోగించుకున్న హిమానీ తప్లియాల్ వంటి పలువురు సైనిక అనుభవజ్ఞులకు అధికార సాధికారత కల్పించింది.
హిమానీ సేవా ప్రయాణాన్ని అవలోకిస్తే, ఆమె సైన్యంలో 14 ఏళ్ల కెరీర్లో అనుకూలత, నాయకత్వ స్ఫూర్తిని తెలియజేస్తుంది. తన రెజిమెంట్లో మొదటి మహిళా ఆర్మీ ఆఫీసర్గా, ఆమె ప్రతి అడ్డంకిని ధీటుగా ఎదుర్కొంటూ, వివిధ సైనిక విధులను నిర్వహించారు.
అమెజాన్ వైవిధ్యం, ఈక్విటీ మరియు ఇన్క్లూజన్ కార్యక్రమాలకు హిమానీ నిష్క్రియ లబ్ధిదారు మాత్రమే కాదు; ఆమె క్రియాశీలక భాగస్వామిగా ఉన్నారు. తన విధులలో భాగంగా, అమెజాన్ ఉమెన్ ఇన్ సెక్యూరిటీ () ప్రోగ్రామ్లో భాగంగా హిమానీ కంపెనీ సీనియర్ ఉద్యోగులలో కొందరికి శిక్షణ ఇస్తున్నారు. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షించే అవకాశాన్ని అందించింది. దీని గురించి హిమానీ మాట్లాడుతూ, అమెజాన్లో, మా గ్లోబల్ కమ్యూనిటీ వైవిధ్యాన్ని ప్రామాణికంగా ప్రతిబింబించే జట్లకు నాయకత్వం వహిస్తున్నందుకు నేను చాలా గర్వపడుతున్నాను. మేము అమెజాన్ ఉమెన్ ఇన్ సెక్యూరిటీ సభ్యుల కోసం-నెలవారీ ఈవెంట్లు, లక్ష్యంతో కూడుకున్న శిక్షణ మరియు దేశ-నిర్దిష్ట ప్రోగ్రామ్లలో నిమగ్నమయ్యే పరివర్తన కార్యక్రమాలకు సహకారాన్ని అందిస్తూ, మార్గదర్శకత్వం వహించాము. అదనంగా, గ్లోబల్ సెక్యూరిటీ అకాడమీకి కోర్సు ఫెసిలిటేటర్గా, వృత్తిపరమైన నైపుణ్యం వైపు వారి ప్రయాణంలో ప్రపంచవ్యాప్తంగా కొత్తగా చేరిన వారికి సహాయం చేయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది అని పేర్కొన్నారు.

## రోజర్ ఫెదరర్ ను కలిసిన ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా



ముంబై: - స్విస్ టెన్నిస్ లెజెండ్ రోజర్ ఫెదరర్ ను భారత ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా జ్యూరిచ్లో కలిశారు. తమ దేశాలను గర్వపడేలా చేసిన ఇద్దరు మహోన్నత క్రీడాకారులు ఒక చోట కలవటాన్ని అతి అరుదుగా మాత్రమే మీరు చూడగలరు. ఈ అరుదైన దృశ్యాన్ని స్విట్జర్లాండ్ టూరిజం సాధ్యం చేసింది. జ్యూరిచ్లోని లా రిజర్వ్ ఈడెన్ ఔ లాక్ లో సాధారణ మరియు ఉత్సాహపూరిత సంభాషణ కోసం వివిధ క్రీడా రంగాలకు చెందిన ఈ రెండు గొప్ప చిహ్నాలు - టెన్నిస్ మరియు జావెలిన్ త్రో ను ఒకే వేదిక పైకి తీసుకురావటం ద్వారా క్రీడా ప్రేమికులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది.
టెన్నిస్ కోర్టులో మరియు వెలుపల పరాక్రమానికి పేరుగాంచిన ఫెదరర్, స్విట్జర్లాండ్ టూరిజం యొక్క ఫ్రెండ్షిప్ అంబాసిడర్గా ఉన్న నీరజ్ను అతని స్వదేశానికి సాదరంగా స్వాగతించాడు.
జ్యూరిచ్లో రోజర్ ఫెదరర్ను కలవడం తన కల సాకారమైనదనిపిస్తుంది. అతని నైపుణ్యం, నిజమైన క్రీడాస్ఫూర్తి మరియు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చే అతని సామర్థ్యాన్ని తాను అభిమానిస్తుంటాను. అయితే, ఈ రోజు, అతనితో మైదానంలో మరియు వెలుపల మా అభిరుచులు మరియు జీవిత అనుభవాల గురించి చేసిన సంభాషణలతో మేము అద్భుతమైన సమయాన్ని గడిపాము, అని నీరజ్ చోప్రా అన్నారు.
నీరజ్ని కలుసుకోవడం పై రోజర్ ఫెదరర్ మాట్లాడుతూ తో నీరజ్ తన పట్టుదల మరియు సంకల్పం ద్వారా వ్యక్తిగతంగా మరియు అతని దేశం కోసం ఎంత సాధించాడో చూసి నేను ఆశ్చర్యపోయాను. అతనిని ఇక్కడ జ్యూరిచ్లో కలవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.
తమ బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్న ఈ ఇద్దరు గొప్ప క్రీడా దిగ్గజాల మధ్య సమావేశాన్ని నిర్వహించడం తమకు చాలా సంతోషంగా ఉంది అని డిప్యూటీ డైరెక్టర్ మార్కెటింగ్ హెడ్ - ఇండియా, రితూ శర్మ అన్నారు

## ముంబైలో సామ్‌సంగ్ బీకేసీ లైఫ్‌స్టైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్



ముంబై భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన సామ్ సంగ్ భారతదేశంలో తన మొదటి ఆన్లైన్-టు-ఆఫ్లైన్ లైఫ్స్టైల్ స్టోర్ను ముంబైలో రిటైల్, లీజర్, డైనింగ్ లకు సంబంధించి ఇటీవలే ప్రారంభించబడిన అల్ట్రా-లగ్జరీ కేంద్రం జియో వరల్డ్ ప్లాజా మాల్లో ప్రారంభించింది.
8,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న సామ్ సంగ్ బీకేసీ ప్రత్యేకమైన క్యూరేటెడ్ అనుభవాలు, నిజ జీవిత దృశ్యాల ద్వా రా సామ్ సంగ్ ప్రముఖ ప్రీమియం ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. ఈ కొత్త స్టోర్ స్మార్ట్ ఫోన్లు మొదలుకొని టెలి విజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఇతర ఉత్పత్తుల వరకు సామ్ సంగ్ విస్తృత ప్రీమియం పోర్ట్ఫోలియో ను ప్రదర్శిస్తుంది, ఇది సామ్ సంగ్ ఏఐ ఆవరణ వ్యవస్థ శక్తిని పెంచుతుంది.
ప్రీమియం వినియోగదారులు, సాంకేతిక ఔత్సాహికుల అవసరాలను తీర్చేలా సామ్ సంగ్ బీకేసీ స్మార్ట్ ఫోన్లు మొదలుకొని టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఇతర ఉత్పత్తుల వరకు వాటి తాజా ఏఐఅనుభవాలను అందిస్తుంది వినియోగదారు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు సంబంధించి 'ఏఐ ఫర్ ఆల్ నుండి మొబైల్ పరి కరాలకు సంబంధించి గేలక్సీ ఏఐ' వరకు - అన్నీ ఒకే పైకప్పు క్రింద.
దేశంలోనే మొట్టమొదటి సామ్ సంగ్ ఓ2ఓ స్టోర్గా సామ్ సంగ్ బీకేసీ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ప్రపంచాల్లో అత్యుత్తమమైన వాటిని తీసుకురావడం ద్వారా రిటైల్ షాపింగ్ అనుభవాన్ని తిరిగి ఊహించి, మా కస్టమర్లకు కొత్త అవకాశాలను అందిస్తుంది. ఈ రిటైల్ ఆవిష్కరణ ద్వారా, సామ్ సంగ్ బీకేసీ స్టోర్ ఆన్లైన్ సౌలభ్యాన్ని వి స్తరించింది. ఆన్లైన్ డిజిటల్ కేటలాగ్ నుండి 1,200 కంటే ఎక్కువ ఎంపికలతో ఉత్పత్తుల విస్తృత ఎంపికను అందించడంతో పాటుగా స్టోర్లోని సిబ్బంది సహాయం కూడా పొందే అవకాశాన్ని కూడ

## ప్రజా సేవకు రాజకీయాలే అక్కర్లేదు. తేల్చేసిన ఇన్ఫీ మూర్తి



- ప్రజా సేవ చేయాలంటే రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదని ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ ఎన్ఆర్ నారాయణ మూర్తి తేల్చి చెప్పారు.
ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి తన భవిష్యత్ ప్రణాళికలను బయట పెట్టారు. మిగతా తన జీవితం తన పిల్లలు, మనుమలతో గడిపేందుకు, సంగీతం వినేందుకు, ఫిజిక్స్ నుంచి ఎకనామిక్స్ వరకూ విభిన్న రకాల పుస్తకాలు చదివేందుకు ప్లాన్ చేసుకున్నానని ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. రాజకీయాల్లోకి చేరేందుకు తనకు ఎటువంటి ప్రణాళికల్లేవని కుండబద్ధలు కొట్టారు.రాజకీయాల్లోకి రావాలంటే నేను వృద్ధుడ్ని. నాకు ఇప్పుడు 78 ఏండ్లు అని రాజకీయాల్లో వస్తారా? అన్న ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రచయిత-దాత నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి సైతం ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయాల్లో చేరాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.ఇతరుల పట్ల గౌరవంగా ఎలా ఉండాలో నా పిల్లలకు ఆప్యాయంగా చెబుతాను. మన సమాజంలో ప్రజలు ఇప్పటికీ తమ మరుగుదొడ్లు శుభ్రం చేయడం తమ పని కాదన్నట్లు భావిస్తారు. ఈ విషయంలో నా పిల్లలకు ఒక విషయం చెబుతాను. అదేమిటంటే ఇతరులెవ్వరూ మనకంటే తక్కువ కాదు అని నారాయణ మూర్తి తెలిపారు. తమ ఇంట్లో బాత్రూమ్లు తమ పిల్లలే శుభ్రం చేసేలా ప్రోత్సహిస్తానని అన్నారు. ఇప్పటికీ సంపన్న కుటుంబాల్లో స్వయంగా మరుగుదొడ్లు పరిశుభ్రం చేయడం నిషిద్ధం అని చెప్పారు. నా పిల్లలు చాలా ఆసక్తిగా ఉంటారు. వారు చాలా ప్రశ్నలతో ఎదురు చూస్తుంటారు. ఏ ఒక్కరినీ మనకంటే తక్కువగా చూడొద్దు అని వారికి చెబుతుంటాను అని అన్నారు.

## హైదరాబాద్‌లో ఓలా ఈ-బైక్ ట్యాక్సీ సేవలు



న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ద్వారా వాహనాల బుకింగ్ సేవలందించే ఓలా మొబిలిటీ.. ఢిల్లీ, హైదరాబాద్‌లో ఈ-బైక్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. గత ఏడాది సెప్టెంబరులోనే కంపెనీ పైలట్ ప్రాజెక్టుగా ఈ సర్వీసును బెంగళూరులో ప్రారంభించింది. ఈ సేవలందించేందుకు వచ్చే రెండు నెలల్లో మూడు నగరాల్లో 10,000 ఎలక్ట్రిక్ టూవీలర్లను అందుబాటులోకి తేనున్నట్లు ఓలా మొబిలిటీ వెల్లడించింది. తద్వారా దేశంలో అతిపెద్ద ఈవీ టూ వీలర్ రెంటల్ నెట్‌వర్క్‌గా అవతరించనుంది. అంతేకాదు, ఈ ఏడాది చివరినాటికి ఈ-బైక్ ట్యాక్సీ సర్వీసును దేశవ్యాప్తంగా విస్తరింపజేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. 5 కిలోమీటర్ల ప్రయాణానికి రూ.25 ప్రారంభ రుసుముతో ఓలా ఈ-బైక్ సర్వీసును ఆఫర్ చేస్తోంది. 10 కిలోమీటర్లకు రూ.50, 15 కిలోమీటర్లకు రూ.75 చెల్లించాల్సి ఉంటుంది.

## బడ్జెట్ ఫ్రెండ్లీ ఇన్ ఫినిక్స్ స్మార్ట్ 8 ప్రో..




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఇన్ఫినిక్స్ () తన ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8 ప్రో ( 8 ) ఫోన్ ఆవిష్కరించింది. 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాతోపాటు 6.6 అంగుళాల ఐపీఎస్ ఎల్సీడీ స్క్రీన్ విత్ 90 హెర్ట్జ రీఫష్ రేటుతో వస్తున్నది. 500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ ఉంటుంది. మీడియా టెక్ హేలియో జీ36 ఎస్వోసీ చిప్‌సెట్ కలిగి ఉన్న ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8 ప్రో ఫోన్ 10వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. అయితే ఇంకా ఫోన్ ధర ఎంత అన్నది వెల్లడించలేదు. దీని ధర రూ.7,499 ఉండొచ్చునని భావిస్తున్నారు.ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8 ప్రో ( 8 ) ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్లుగా లభిస్తుంది. గెలాక్సీ వైట్, రెయిన్ బో బ్లూ, షైనీ గోల్డ్, టింబర్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8 ప్రో ( 8 ) ఫోన్ ఆండ్రాయిడ్ 13 (గో ఎడిషన్) ఔటాఫ్ బాక్స్ వర్షన్‌పై పని చేస్తుంది. 50 మెగా పిక్సెల్ రేర్ కెమెరా విత్ ఎఫ్ / 1.85 అపెర్చర్, అన్ స్పెసిఫైడ్ ఏఐ లెన్స్ విత్ ఎఫ్/ 2.0 అపెర్చర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.
8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్‌లో మైక్రో ఎస్డీ కార్డు సాయంతో రెండు టిగా బైట్ల వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. 4జీ ఎల్టీఈ, వై-ఫై5, బ్లూటూత్ 5, యూఎస్బీ టైప్-సీ పోర్ట్, 3.5 ఎంఎం ఆడియో జాక్, గైరో స్కోప్, ఈ-కంపాస్, యాక్సెలరో మీటర్, అంబియెంట్ లైట్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్‌లతో కనెక్టివిటీ ఉంటుంది. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది.

## ఫిబ్రవరిలో బ్యాంకుల సెలవుదినాలు

జనవరి నెల ముగిసి ఫిబ్రవరి రాబోతోంది. ఈ ఏడాది లీప్ సంవత్సరం కావడంతో ఫిబ్రవరిలో 29 రోజులు ఉన్నాయి. కాబట్టి ఫిబ్రవరి నెలలో బ్యాంక్ కు సంబంధించిన పనులు ఏమైనా ఉంటే వాటిని త్వరగా పూర్తిచేసుకోవడం ఉత్తమం. ఎందుకంటే ఫిబ్రవరి నెలలో 18 రోజులు మాత్రమే బ్యాంకులు పనిచేస్తాయి. పండుగలు, శని, ఆదివారాలు కలుపుకుని మొత్తం 11 రోజులు బ్యాంకులు పనిచేయవు. ఫిబ్రవరి 4 ఆదివారం, ఫిబ్రవరి 10 రెండో శనివారంతో పాటు గ్యాంగ్ టక్ లో జరుపుకునే లోసర్ పండుగ, ఫిబ్రవరి 11 ఆదివారం, ఫిబ్రవరి 14 న వసంత పంచమి సందర్భంగా పశ్చిమ బెంగాల్, త్రిపుర, ఒడిశా రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. ఫిబ్రవరి 15న మణిపూర్‌లో బ్యాంకులకు సెలవు ఉంటాయి. ఫిబ్రవరి 18 ఆదివారం, ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ జయంతి, ఫిబ్రవరి 20 అరుణాచల్ ప్రదేశ్, మిజోరం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు ఉంటుంది.
ఫిబ్రవరి 24వ తేదీ నాలుగో శనివారం, ఫిబ్రవరి 25న ఆదివారం, ఫిబ్రవరి 26న న్యోకుమ్ కారణంగా అరుణాచల్ ప్రదేశ్ లో బ్యాంకులకు మాత్రమే సెలవు ఉంటుంది. మిగతా చోట్ల బ్యాంకులు యథావిధిగా సేవలు అందిస్తాయి. అయితే.. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సెలవులు వేర్వేరుగా ఉంటాయి. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంక్ () అందిస్తోంది. ఈ సెలవుల పూర్తి జాబితాను ఆర్బీఐ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడిస్తుంది. ఈ క్రమంలో ఆన్ లైన్ ద్వారా సెలవు దినాల్లోనూ బ్యాంకు సేవలు వినియోగించేలా చేయడం కొంత ఉపశమనం కలిగించే విషయం.

### వైరల్ వ్యాధులను ఎదుర్కోవడానికి

# సమగ్ర విధానం అవసరం



కరోనా వైరస్ ద్వారా ఎదురయ్యే సవాళ్లతో భారతదేశం మళ్లీ పోరాడుతున్నందున, నివారణ మరియు చికిత్స రెండింటికీ సమర్థవంతమైన వ్యూహాలను అన్వేషించడం చాలా కీలకం అని సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, -డా.దిలీప్ గుడే తెలిపారు. టీకా ప్రచారాలు, మాస్క్ ధరించడం మరియు భౌతిక దూరాన్ని పాటించడం వంటి ప్రజారోగ్య చర్యలు వైరస్ వ్యాప్తిని నిరోధించడంలో కీలకమైనవి. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య అధికారులచే ఆమోదించబడిన ఈ పద్ధతులు సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. చికిత్స యొక్క డొమైన్లో, నిరంతర పరిశోధన విభిన్న విధానాలను పరిశీలిస్తోంది. ముఖ్యంగా, దీర్ఘకాలం పనిచేసే, విస్తృత-స్పెక్ట్రమ్ టెట్రాసైక్లిన్ యాంటీబయాటిక్ అయిన డాక్సీసైక్లిన్ వంటి యాంటీబయాటిక్స్ చక్కటి వాగ్దానాన్ని ప్రదర్శించాయి. ఇది సార్స్- కోవి-2కి వ్యతిరేకంగా ఇన్ విట్రో యాక్టివిటీతో పాటు, శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి, ప్రతికూల ఫలితాలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, ముఖ్యంగా ముందుగానే వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులలో! అయినప్పటికీ, యాంటీవైరల్ మందులు, రోగనిరోధక మాడ్యులేటర్లు మరియు సహాయక చికిత్సలు సమిష్టిగా కోవిడ్ -19 చికిత్స యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యాన్ని రూపొందిస్తాయని అంగీకరిస్తూ, సంపూర్ణ దృక్పథాన్ని నొక్కి చెప్పడం చాలా కీలకం అన్నారు. డాక్టర్ దిలీప్ గుడే మరింత వివరంగా వివరిస్తూ, ముందుగా తగిన చికిత్స యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం మరియు పలు ఆరోగ్య సమస్యలు ఉన్న పరిస్థితులతో అధిక-ప్రమాదకర వ్యక్తులను పర్యవేక్షించడం చాలా కీలకం. రెగ్యులర్ హెల్త్ చెకప్లు మరియు సత్వర వైద్య సంరక్షణ వ్యాధి యొక్క పురోగతిని నిర్వహించడంలో మరియు తీవ్రమైన ప్రతికూలతలను నివారించడంలో సహాయపడుతుంది... అని అన్నారు .ఈ నివారణ చర్యలను ప్రోత్సహించడంలో ప్రజల అవగాహన మరియు విద్య పాత్రను అతిగా చెప్పలేము. యాక్సెస్ చేయగల మరియు ఖచ్చితమైన సమాచారం, వ్యక్తులు సమాచారంతో నిర్ణయాలు తీసుకునేలా చేస్తుంది, వైరస్కు వ్యతిరేకంగా సమిష్టి కృషికి దోహదపడుతుందన్నారు.

# మార్చి 7 నుండి ఢిల్లీ లో ప్యాకేజింగ్ మెషినరీ ఎక్స్పో

కొర్రు ప్యాక్ ప్రింట్ ఇండియా ఎక్స్పో 2024, ముడతలు పెట్టిన ప్యాకేజింగ్ మెషినరీ పరిశ్రమకు అంకితం చేయబడిన ప్రదర్శన, మార్చి 7 నుండి మార్చి 9 వరకు న్యూ ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ మరియు ఎక్స్పో సెంటర్లో తెరవబడుతుంది. ఇండియన్ పేపర్ కర్రగేటెడ్ ప్యాకేజింగ్ మెషినరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ మరియు ఫ్యూచర్స్ గ్రూప్ సంయుక్తంగా నిర్వహించే ఈ ఈవెంట్ భారతదేశపు అగ్రగామి ముడతలుగల ప్యాకేజింగ్ మెషినరీ అసోసియేషన్ ద్వారా సులభతరం చేయబడిన ఏకైక ప్రదర్శనగా నిలుస్తుంది.
ఈ ఎక్స్పో ముడతలు పెట్టిన ప్యాకేజింగ్ మెషినరీ రంగంలో ప్రముఖ తయారీదారులను కలిగి ఉంటుంది, వారి తాజా ఉత్పత్తులను అత్యాధునిక యంత్రాల ప్రత్యక్ష ప్రదర్శనలతో ప్రదర్శిస్తుంది. ప్యాకేజింగ్ మరియు ముడతలు పెట్టిన పరిశ్రమలకు అందించే ఉత్పత్తుల యొక్క సమగ్ర ప్రదర్శనను అందించడం ద్వారా ముడతలు పడిన పరిశ్రమ యొక్క మొత్తం స్పెక్ట్రమ్ను ఒకచోట చేర్చడం ఈ ఈవెంట్ లక్ష్యం.
ఇండియన్ పేపర్ కర్రగేటెడ్ ప్యాకేజింగ్ మెషినరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హితేష్ నాగ్పాల్ జీ, కొర్రు ప్యాక్ ప్రింట్ ఇండియా యొక్క ప్రత్యేక ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ముడతలు పెట్టే సెగ్మెంట్కు అందించే ప్రత్యేక కార్యక్రమంగా హైలైట్ చేశారు. ఈ ఎగ్జిబిషన్ అసోసియేషన్ యొక్క మార్గదర్శక ప్రయత్నాన్ని సూచిస్తుందని, ముడతలు పెట్టిన ప్యాకేజింగ్ మెషినరీ తయారీదారులను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఇది మొదటిది అని చెప్పారు.
ఫ్యూచర్స్ గ్రూప్ డైరెక్టర్ నమిత్ గుప్తా మాట్లాడుతూ, ఇది ఆవిష్కరణ మరియు వ్యాపార చతురత యొక్క వ్యూహాత్మక సంగమం. పరిశ్రమ నాయకులను ఒకచోట చేర్చడం ద్వారా, అర్థవంతమైన సహకారానికి సారవంతమైన భూమిని సృష్టించడం, సాంకేతిక పురోగతిని పెంపొందించడం మరియు ముడతలుగల ప్యాకేజింగ్ మెషినరీ పరిశ్రమను కొత్త శిఖరాలకు నడిపించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.
ా అందిస్తోంది. అంతేకా కుండా, ఈ ఉత్పత్తులను కేవలం ముంబైలోనే కాకుండా దేశంలో ఎక్కడికైనా డెలివరీ చేయబడుతాయి.





# ఫిబ్రవరి 1న కేసీఆర్ ప్రమాణ స్వీకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫిబ్రవరి ఒకటో తేదీన శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాదానికి గురికావడంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ప్రమాణస్వీకారానికి రాలేకపోయారు. ప్రమాణ స్వీకారానికి సంబంధించి ఇప్పటికే అసెంబ్లీ వర్గాలకు సమాచారం అందించారు. కామారెడ్డి నుంచి కూడా పోటీ చేసిన కేసీఆర్ అక్కడ పరాజయం పాలయ్యారు. కోలుకున్న అనంతరం పార్లమెంటు సభ్యులతో సమావేశమయ్యారు. ప్రమాణస్వీకారం చేయాలని తాజాగా కెసిఆర్ సంకల్పించారు.

# మా దేశంతో పెట్టుకోవద్దు..!

- ఇతర దేశాల ఆర్మీకి పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సూచన
- గణతంత్ర వేడుకల్లో మహిళా సైనిక కవాతుపై ఆసక్తికర పోస్ట్




ముంబై : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్లో శుక్రవారం జరిగిన పరేడ్ ఆసాంతం ఆకట్టుకుంది. దీనిపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ మన అమేయ సైనిక శక్తిని కొనియాడారు. ఈ సందర్భంగా శత్రు దేశాలను ఉద్దేశిస్తూ సున్నితంగా ఓ హెచ్చరిక కూడా చేశారు. పరేడ్లో సైనిక కవాతు వీడియోను పోస్ట్ చేసిన ఆయన.. ఇతర దేశాల సైన్యానికి నాదో వ్యక్తిగత సలహా. వీళ్లతో ఎప్పుడూ పెట్టుకోవద్దు అని రాసుకొచ్చారు. మన సైన్యం శక్తి సామర్థ్యాలను ఉద్దేశిస్తూ భారత్ దృఢంగా ఉంది అనే అర్థం వచ్చేలా ఎమోజీలు జత చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది.

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ తమిళి సై





తెలంగాణ బ్యూరోప్రతినిధి: గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఎంపిక చేశారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్లను ఎమ్మెల్సీలుగా నియమించారు. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ రెండు ఎమ్మెల్సీ పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్నాయి. బీఆర్ఎస్ మొదట వీటి భర్తీ కోసం దాసోజు శ్రవణ్, కె.సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించింది. ఈ ఫైలును గవర్నర్కు పంపించగా ఆమె తిరస్కరించిన విషయం తెలిసిందే

# 11 సీట్ల ఫార్ములాపై కాంగ్రెస్ - ఎస్పీ చర్చలు

- బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామాతో కొంత డిలే
- నితీష్ చర్యలతో 'ఇండియా' కూటమికి గట్టిదెబ్బ
- ఉత్తరప్రదేశ్లోని సీట్ల ఒప్పందంపై అవగాహన కుదిరే అవకాశం
- 11 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రకటన
- చర్చలు ఓ కొలిక్కి రాలేదంటూ కాంగ్రెస్ ప్రకటనలు



లక్నో: బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామా లోక్సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటానికి ఏర్పడిన 'ఇండియా' కూటమికి గట్టిదెబ్బగా విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్లోని సమాజ్వాది పార్టీ, కాంగ్రెస్ మధ్య సీట్ల ఒప్పందంపై అవగాహన కుదిరిన సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే లోక్సభ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రకటించారు. "కాంగ్రెస్తో మా స్నేహపూర్వక కూటమి 11 బలమైన సీట్లతో శుభారంభమైంది. గెలువు ఈక్వేషన్లతో ఈ ట్రెండ్ ముందుకు సాగుతుంది. ఇండియా కూటమి, పీడీఏ వ్యూహం చరిత్రను మారుస్తుంది" అని అఖిలేష్ ట్వీట్ చేశారు. అఖిలేష్ ట్వీట్ వెలువడిన కొద్దిసేపటికే కాంగ్రెస్ స్పందించింది. డీల్ ఇంకా కుదరలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ తెలిపారు. ఉత్తరప్రదేశ్కు సంబంధించి అఖిలేష్ యాదవ్, అశోక్ గెహ్లాట్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వారు కలుసుకుంటారని, చర్చలు ముగిసిన తర్వాతే ఫార్ములా (సీట్ల షేరింగ్) ఏమిటనేది చెప్పగలమని ఆయన అన్నారు. కాగా, తనకు ఇంకా ఎలాంటి సమాచారం లేదని యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ తెలిపారు. సీట్ల పంపకాలపై సమాజ్వాదీ పార్టీతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్లో మొత్తం 80 లోక్సభ స్థానాలు ఉండగా, రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డీ)తో ఇప్పటికే సీట్ల పంపకాన్ని సమాజ్వాదీ పార్టీ ఖరారు చేసింది. ఆ ప్రకారం ఆర్ఎల్డీ 7 సీట్లలో పోటీ చేయనుంది. 2019 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ 71 సీట్లు గెలుచుకోగా, సమాజ్వాదీ పార్టీ 5 సీట్లు, కాంగ్రెస్-2, ఆర్ఎల్డీ ఒక సీటు గెలుచుకున్నాయి.

కాగా, పశ్చిమబెంగాల్లో 'ఇండియా' కూటమితో పొత్తు లేదని మమతాబెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి పలు ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ వాటిని నిర్ద్వంద్వంగా ఆ పార్టీ తోసివుచ్చినందున టీఎంసీ ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తుందని ఆమె తెలిపారు. మరోవైపు, పంజాబ్లోనూ కాంగ్రెస్తో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేస్తామని 'ఆప్' ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఇటీవల తెలిపారు.

# అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా

- మహబూబ్నగర్, హైదరాబాద్, కరీంనగర్లో సమావేశాలు రద్దు
- అత్యవసర పనుల వల్ల పర్యటన వాయిదా పడినట్లు కిషన్ రెడ్డి వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేటి (ఆదివారం) తెలంగాణ పర్యటన వాయిదా పడింది. ఈ మేరకు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్రెడ్డి శనివారం ప్రకటనను విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా నేడు బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణలో పర్యటించి ఒకే రోజు మూడు సభల్లో పాల్గొనాలని నిర్ణయించారు. అయితే కొన్ని అత్యవసర పనుల వల్ల అమిత్ షా పర్యటన రద్దు అయ్యింది. దీంతో అమిత్ షా పాల్గొనాల్సిన కరీంనగర్, మహబూబ్నగర్, హైదరాబాద్ సమావేశాలు వాయిదా పడినట్లైంది. బీహార్లో తాజా రాజకీయ పరిణామాలతో అమిత్ షా టూర్ రద్దు అయినట్లు సమాచారం. త్వరలోనే అమిత్ షా తెలంగాణ పర్యటన ఉంటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

# ట్రంప్‌కు భారీ జరిమానా

- పరువు నష్టం కేసులో ఎదురుదెబ్బ
- రచయిత జీన్ కరోల్కు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందేనని కోర్టు ఆదేశం



న్యూయార్క్: అమెరికా అధ్యక్ష పీఠంపై రెండోసారి కూర్చోవాలని కలలు కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు కోర్టు కేసుల్లో వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో న్యూయార్క్లోని మాన్హాటన్ ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ట్రంప్ ఆమెకు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.692 కోట్లకు పైమాటే) చెల్లించాలని ఆదేశించింది. కొన్నేళ్ల క్రితం తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రంప్.. ఇప్పుడు తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కరోల్ ఇటీవల దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా ట్రంప్నకు భారీ జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ఆమెకు నష్టపరిహారం కింద 18.3 మిలియన్ డాలర్లతో పాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా మరో 65 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుపై ఫెడరల్ కోర్టులో శుక్రవారం విచారణ జరుగుతుండగా.. ట్రంప్ అనూహ్యంగా కోర్టు హాలు నుంచి బయటకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. కాగా.. ఈ వ్యవహారంలో ట్రంప్నకు ఇప్పటికే మరో కోర్టు జరిమానా విధించింది. జీన్ కరోల్ను ట్రంప్ లైంగికంగా వేధించారని గతేడాది మే నెలలో కోర్టు నిర్ధారించింది. అందుకుగాను ఆమెకు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అయితే, కరోల్ తన రచనలను విక్రయించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారని ట్రంప్ విమర్శించడంతో పరువునష్టం కేసు దాఖలైంది. దీనిపైనే తాజాగా మాన్హాటన్ ఫెడరల్ కోర్టు విచారించి.. ఆమెకు అదనంగా మరో 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ జరిమానాపై ట్రంప్ స్పందిస్తూ బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ తీర్పు హాస్యాస్పదం. మన న్యాయ వ్యవస్థ నియంత్రణ కోల్పోయింది. దీన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు అని మండిపడ్డారు. దీనిపై తాను పైకోర్టులో అప్పీలు చేయనున్నట్లు తెలిపారు.

**ఏంటీ కేసు వివాదం..**

1996లో మాన్హాటన్లోని ఓ డిపార్ట్మెంట్ స్టోర్లో కరోల్కు ట్రంప్ పరిచయమయ్యారు. అప్పుడు వేరే మహిళకు లోదుస్తులను బహుమతిగా ఇవ్వాలంటూ ట్రంప్ తనతో మాట కలిపారని ఆమె తెలిపారు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్న తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దాంతో తాను షాక్కు గురయ్యానని.. అత్యాచార బాధితురాలిగా తనను తాను చూసుకోలేకపోవడం వల్లే అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయలేదన్నారు. అయితే, ఈ ఘటన జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ పుస్తకంలో ఆమె వెల్లడించిన వివరాలను న్యూయార్క్ మ్యాగజైన్ 2019లో ప్రచురించింది. వాటిపై ట్రంప్ స్పందిస్తూ.. ఆమెనుద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# సమ్మక్క, సారలమ్మ జాతరకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క, సారలమ్మ మేడారం జాతరకు రావాలని సీఎం రేవంతడ్డి) కి ఆలయ పూజారుల సంఘం ఆహ్వానపత్రికను అందజేసింది. ఫిబ్రవరిలో జరుగనున్న మేడారం జాతర ఏర్పాట్లు, జాతరలో చేపట్టవలసిన పనులు, పూజారుల సమస్యలపై పూజారులు, దేవాదాయం శాఖ అధికారులు సీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. వీరి వెంటే మంత్రులు సీతక్క, కొండ సురేఖ, పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన పోస్టర్లను సీఎం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 23న మేడారం జాతరకు తాను వస్తానని సీఎం వారికి హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్, బీజేపీలది ఫెవికాల్ బంధం

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ను బద్నాం చేస్తోంది.
- రాహుల్ భారత్ జోడో అంటుండు
- అయన మిత్రులు రాహుల్ చోడో అంటున్నారు
- స్వల్ప తేడాతో14 సీట్లు కోల్పోయాం
- పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ అధికార ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ను బద్నామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మండిపడ్డారు. కేసీఆర్ గొంతు పిసుకుతా అని రేవంత్ మాట్లాడారని.. హైదరాబాద్ను అభివృద్ధి చేసినందుకు కేసీఆర్ గొంతు పిసుకుతారా అని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ భారత్ జోడో అంటుంటే ఆయన పార్టనర్స్ అంతా రాహుల్ చోడో అంటున్నారని ఎద్దేవా చేశారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, నితీష్ కుమార్ అందరూ కాంగ్రెస్ను వదిలేస్తున్నారన్నారు. బీజేపీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్కు లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే సత్తా కేసీఆర్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ లాంటి నాయకులకే ఉందన్నారు. జీహెచ్ఎంసీ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుందని.. కానీ హైదరాబాద్ బయట స్వల్ప ఓట్ల తేడాతో సీట్లు తగ్గాయని.. 14 సీట్లలో స్వల్ప తేడాతో కోల్పోయామని అన్నారు. శనివారం యూసుఫ్గూడాలో నిర్వహించిన బీఆర్ఎస్ మీటింగ్లో కేటీఆర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టి మహిళల మధ్య గొడవలు పెట్టారన్నారు. ఫ్రీ బస్సు మంచిదే కానీ బస్సుల సంఖ్య పెంచాలని హితవుపలికారు. ఆటో డ్రైవర్ల పొట్ట కూడా కొట్టారన్నారు. ఒక పథకం పెట్టినవుడు సరైన ప్రణాళిక ఉండాలని సూచించారు. రాష్టంలో కోటి 57 లక్షల మంది మహిళలకు రూ.2500 ప్రతినెలా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్లో బీఆర్ఎస్ను గెలిపిస్తేనే కాంగ్రెస్ భయంలో ఉంటదన్నారు. కిషన్రెడ్డి అంబర్ పేటలో ఎమ్మెల్యేగా ఓడిపోయి సానుభూతితో ఎంపీగా గెలిచారన్నారు. ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యాక ఒక్క బస్తీకైనా ఎమన్నా మంచి పని చేశారా అని నిలదీశారు. దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయడం తప్ప కిషన్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. మోడీ ప్రియాయమైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అని జనాలు అంటున్నారన్నారు. భారత్ మొత్తంలో అట్టర్ ఫ్లాఫ్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటూ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీవి ఫెవికాల్

### ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి వితరణ

**హెచ్ఐవి బాలబాలికలకు 250 న్యూట్రిషన్ కిట్స్ అందజేత**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :కె సి వుల్లయ్య ఫౌండేషన్ ద్వారా హెచ్ ఐ వి బాలబాలికలకు 250 న్యూట్రిషన్ కిట్స్ ను తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ కుమార్ ,సీఈవో డాక్టర్ సుధా ఫణి నాగర్ కర్నూల్ ఇంచార్జ్ మధుసూధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.



# ఏ మొహం పెట్టుకుని మహిళలను ఓట్లు అడుగుతున్నారు

ఒంగోలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైఎస్సార్సీపీ పార్టీలో వైఎస్సార్ లేరని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఈ పార్టీలో వైఎస్సార్ అంటే వైవీ సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, రామకృష్ణారెడ్డి (సజ్జల) అని కొత్త నిర్వచనం చెప్పారు. వైసీపీ అంటే జగన్ పార్టీ అని అన్నారు. జగన్ కోసం తాను కుటుంబాన్ని, పిల్లలను వదులుకుని 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానని, ఇప్పుడు వైసీపీ నేతలు తనపై ముప్పేట దాడి చేస్తున్నారని చెప్పారు. అన్నిటికీ సిద్ధమయ్యే తాను వచ్చానని చెప్పారు. వైసీపీని తన భుజాలపై మోశానని, ఆ పార్టీ కోసం తన రక్తం ధారపోశానని అన్నారు. ఒంగోలులో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో ఒంగోలుకు ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? అని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో సంపూర్ణ మద్య నిషేధం చేస్తానని జగన్ హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు మద్య నిషేధం చేశారా? అని ప్రశ్నించారు. ఏ మొహం పెట్టుకుని మళ్లీ తనకే ఓటు వేయాలని మహిళలను అడుగుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ పాలనకు, జగన్ పాలనకు నక్కకి, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు.

# దేశ అభివృద్ధిలో బిల్డర్స్‌దే కీలక పాత్ర

- ప్రభుత్వం మీతో ఉంది
- ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో బిల్డర్స్ పాత్ర ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వం మీతో ఉందని చెప్పడానికే మేం ఇక్కడికి వచ్చామని,ఆర్థికంగా బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనడంలో సందేహం లేదన్నారు. శనివారం హైదరాబాదులో జరిగిన ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బిల్డర్స్ సమస్యలకు తప్పకుండా పరిష్కారం చూపుతుందన్నారు. ఒకప్పుడు గొలుసుకట్టు చెరువులతో హైదరాబాద్ నగరం లేక్ సిటీగా గుర్తింపు పొందింది..హైదరాబాద్ కు మూసీ ఒక పెద్ద ఎస్సెట్..మూసీని పునరుద్ధరించడానికి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు తీసుకొస్తోంది. తెలంగాణ మెగా మాస్టర్ ప్లాన్ 2050ని తీసుకు రాబోతున్నాం. ఇందుకు మీ సహకారం ఎంతో అవసరం. మీ అనుభవాన్ని తెలంగాణ అభివృద్ధికి ఉపయోగించండి. విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మించేందుకు మీ అందరి సహకారం ఉండాలి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



# ఉచిత ప్రయాణంలో తిరకాసు తప్పదా

- మహిళలకు టీఎస్ ఆర్టీసీ షాక్?
- ఇక నుంచి స్పెషల్ బస్సుల్లో ఛార్జీల వసూలు
- అమలుపై అధికార యంత్రాంగం తర్జనభర్జన




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు భారీగా వాడుకుంటున్నారు. బస్సుల్లో తెగ ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం మహిళలకు ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం అవకాశం ఉంది. ఇక సిటీ బస్సుల విషయానికొస్తే ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ లో ఉచిత ప్రయాణం చేయవచ్చు. ఉచితం ఉంది కదా అని చాలా మంది మహిళలు అనవసరంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా దూరం వెళ్లే ఎక్స్ ప్రెస్ ల్లో ఎక్కి ఎక్కడ పడితే అక్కడ అవుతున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఆర్టీసీ అధికారులు మహిళలకు విజ్ఞప్తులు చేశారు. అనవసరంగా ఎక్స్ ప్రెస్ లు ఎక్కొద్దని కోరారు. పల్లె వెలుగు బస్సులు వాడుకోవాలని సూచించారు. అయితే మహిళలకు ప్రత్యేక బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం కల్పించారు. సంక్రాంతికి ప్రత్యేక బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించారు. ఈసారి మేడారం కూడా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ ప్రత్యేక బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని చాలా భావించారు. కానీ ప్రత్యేక బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తొలగించి ఛార్జీలు వసూలు చేయాలని ఆర్టీసీ అధికారులు ప్రతిపాదించారు. ఇటీవల రవాణా శాఖ బడ్జెట్ పై చర్చించడానికి డిప్యూటీ సీఎం, ఫైనాన్స్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు వసూలు చేయడం వల్ల కాస్త ఆదాయం పెరుగుతోందని అధికారులు ప్రతిపాదిచారు. భట్టి అధికారుల ప్రతిపాదనను తిరస్కరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. మేడారం సహా ఏ జాతరకైనా మహిళలకు ఛార్జీలు వసూలు చేయొద్దని స్పష్టం చేశారు. ఆ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని తేల్చి చెప్పారు. ఆర్టీసీ మేడారం జాతరకు భారీగా ప్రత్యేక బస్సులు నడపనుంది. ఫిబ్రవరి 18 నుంచి 25 వరకు ఈ ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. మేడారం జాతర కోసం ఆర్టీసీ 6 వేల ప్రత్యేక బస్సులు నడపనుంది.

# రాష్ట్రానికి వైసీపీ అవసరమా?

- జగన్‌ని ఓడించేందుకు జనం సిద్ధం
- వచ్చే కురుక్షేత్ర సంగ్రామానికి టీడీపీ, జనసేన సిద్ధం
- వైసీపీకి అభ్యర్థులు దొరకటం లేదు
- వైనాట్ 175 కాదు, వైనాట్ పులివెందుల
- వైసీపీ పాలనలో పేదల బ్రతుకులు ఛిద్రం
- నాడు అదే బడ్జెట్, నేడు అదే బడ్జెట్ అన్నావ్..
- పన్నులు ఎందుకు వేశావ్, అప్పులు ఎందుకు చేశావ్
- చేసిన అప్పులు ఎవరు కడతారు?
- సాక్షి యాజమాన్యమా? భారతి సిమెంటా?
- పాపాల పెద్దిరెడ్డి దోచిందంతా కక్కిస్తాం

**: నారా చంద్రబాబు నాయుడు**



పీలేరు: వైసీపీ పని అయిపోయిందని, ఆ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకటం లేదని రేపు జరగబోయే కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ, జనసేనదే గెలుపు అని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరులో నిర్వహించిన రా..కదలిరా బహిరంగ సభలో ఆయన



మాట్లాడుతూ...... ఐదేళ్లపాటు దోచుకున్న సొమ్ముతో సిద్ధం అంటూ జగన్ రెడ్డి ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. జగన్ రెడ్డికి ఇంటికి పంపేందుకు రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలయ్యాక వైసీపీ జెండా పీకేయటం ఖాయం. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీ ప్రజలకు అవసరమా? యుద్ధం ప్రారంభమైంది, దీనికి మేం సిద్ధం మీరు సిద్ధమా? వచ్చే కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో గెలుపు టీడీపీ, జనసేనదే. గత ఎన్నికల్లో జగన్ ముద్దులకు మురిసిపోయి ఓట్లేశారు. ఈ ప్రాంతంలో జగన్ చేసిన అభివృద్ధి ఏంటి? ఒక్క ప్రాజెక్టు కట్టాడా, ఒక్క పరిశ్రమ తెచ్చాడా? నేను రాయలసీమ బిడ్డనే నాలో ప్రవహించేది రాయలసీమ రక్తమే. టీడీపీ 5 ఏళ్ల పాలనలో రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఏకంగా రూ. 12,500 కోట్లు ఖర్చు చేశాం. ఈ 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా? పీలేరు, పుంగనూరుకి నీళ్లొచ్చాయా? రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి అన్ని ప్రాజెక్టులు టీడీపీ హయాంలో ప్రారంభమైనవే. వాటిని పూర్తి చేసే బాధ్యత టీడీపీదే. పట్టిసీమ ద్వారా గోదావరి నీళ్లు శ్రీశైలం ద్వారా 120 టీఎంసీలు ఇచ్చిన ఘనత టీడీపీదే. టీడీపీ ఉంటే గోదావరి నీళ్లు బనకచర్లకు తీసుకొచ్చే వాళ్లం. ప్రతి సంవత్సరం 2 వేల టీఎంసీ గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. తవ్విన కాలువలు పూర్తి చేసి ఈ నీటిని తెస్తే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. రాయలసీమను పండ్ల తోటలకు హబ్ గా చేయాలని కృషి చేశా. దుర్మార్గులు అంతా నాశనం చేశారు. నాడు 90 శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 40 మంది చనిపోయారు. 450 ఇండ్లు కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు ఆ డ్యాం కట్టారా? బాధితులకు ఏం న్యాయం చేశారు? ప్రాజెక్టు గేట్లకు గ్రీసు వేయలేని సీఎం 3 రాజధానులు కడతారా? ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి రూ. 1 లక్ష చొప్పున ఇచ్చాం.

**రూ. 10 ఇచ్చి రూ. 100 లాగేయటం జలగన్న పాలసీ**

జగన్ రెడ్డి అబద్దాలు చెప్పటంలో పీ.హెచ్ డీ చేశాడు. రూ. 10 ఇచ్చి రూ. 100 దోచుకుంటున్నాడు. అదే జలగన్న పాలసీ. బటన్ నొక్కుడు లో ఎంత దోచావో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. టీడీపీ ప్రభుత్వం ఉన్నపుడు లేని పన్నులు, అప్పులు ఇప్పుడు ఎందుకు వచ్చాయో ప్రజలు ఆలోచించాలి. కరెంట్ చార్జీలు 5 రెట్లు పెంచారు. మద్య నిషేదంపై మాట తప్పి మద్యం రేట్లు పెంచి నాసిరకం మద్యంతో పేదల రక్తం త్రాగుతున్నారు. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ ఎందుకులేవు? మద్యంపై నెలకు రూ. 6 వేల చొప్పున ఏడాదికి రూ. 72 వేల రూపాయలు ప్రజలు సొమ్మును మింగుతున్నారు.

నాసిరకం మద్యంతో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. నిత్యవసర ధరలన్నీ పెరిగి పేదల బతుకులు ఛిద్రమయ్యియి. నాడు ఉచిత ఇసుక నేడు బంగారమైంది. ఎక్కడ చూచినా ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. నాటి కంటే నేడు బడ్జెట్ పెరిగింది, కేంద్రం నిధులు పెరిగాయి, కానీ బాదుడే బాదుడు. నాడు పన్నుల మోత, అప్పుల బాధ లేదు. 100 కి పైగా సంక్షేమ పథకాలు అందించాం. నేడు అవన్నీ ఏమయ్యాయి? విధ్వంసకర, అసమర్ధ పాలనతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత యువత తీసుకోవాలి. ప్రజల్ని చైతన్యం చేయాలి. విపరీతంగా అప్పులు పెరిగాయి. పెరిగిన అప్పులు జగన్ కడతాడా, సాక్షి యాజమాన్యం కడుతుందా? భారతి సిమెంట్ కడుతుందా? ప్రజలే కట్టాలి.

సైకో పాలనలో నష్టపోని వర్గం లేదు వైనాట్ కుప్పం, 175 కి 175 సీట్లన్నారు. నేడు పీలేరు సాక్షిగా చెబుతున్నా వైనాట్ పులివెందుల. జగన్ 68 మంది ఇన్ ఛార్జులను మార్చారు, మీ ఊర్లో చెత్త వేరే ఊర్లో వేస్తే బంగారమవుతుందా? ప్రజలు కులం, మతం, ప్రాంతం చూసి ఓట్లేస్తే న్యాయం జరుగుతుందా? సుపరిపాలన ఇవ్వడం తెలిసిన పార్టీ టీడీపీ. ఎన్టీఆర్ ఆశించిన అభివృద్ధిని ముందుకు తీసుకుపోతాం. ఒక వ్యక్తి మానసికంగా సరిగా లేకపోతే ఎన్ని ఇబ్బందులకు గురి అవుతారో 5 ఏళ్లుగా చూస్తున్నాం. సైకో పాలనలో నష్టపోని, ఇబ్బందులకు గురి కాని వ్యక్తి ఎవరైనా ఉన్నారా? అన్ని మతాలు, కులాలకు న్యాయం చేస్తాం. రాయలసీమకి న్యాయం చేసింది, చేయబోయేది టీడీపీ. ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీలు భవిష్యత్ గ్యారెంటీతో ముందుకు వచ్చాం. ప్రతి ఆడబిడ్డకు రూ.1500, భవిష్యత్ లో తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలుంటే చదువు కోసం అందరికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం.

ధరలు తగ్గించే బాధ్యత మాది. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం. ప్రతి కార్యక్రమం యువత బాగా పాల్గొంటున్నారు.

జాబు రావాలంటే బాబు రావాలి. సంవత్సరానికి 4 లక్షల చొప్పున 5 ఏళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ. 3 వేల భృతి ఇస్తాం. నేను ఐటీ ఉద్యోగాలిస్తే జగన్ వాలెంటీర్ ఉద్యోగాలు ఇచ్చారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీను ఇస్తాం. 74 రోజులు సైకిల్ ఎక్కి టీడీపీ, జనసేన జెండాలు పట్టుకొని యువత ఇంటింటికి వెళ్లాలి. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క బీసీకైనా న్యాయం జరిగిందా? ఒక్కరికైనా లోన్లు వచ్చాయా? టీడీపీకి కంచుకోట వెనుకబడిన వర్గాలు. అందుకే జయహో బీసీ పెట్టాం. మత సామరస్యాన్ని కాపాడిన పార్టీ టీడీపీ. షాదీతోఫా, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం, విదేశీ విద్యను అందించాం. కాని నేడు ఒక్క కార్యక్రమం లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను తెస్తాం.

దోపిడీని ఎక్స్ పోజ్ చేస్తే అంగళ్లులో మన మీద దాడి చేసి 600 మందిని జైల్లో పెట్టారు. పెద్దిరెడ్డి పోలీసులు లేకుండా ఇంట్లో నుంచి బయటకు రాలేదు. కాని రేవు నీ దగ్గర అధికారం ఉండదు అప్పుడు నిన్ను శిక్షించే బాధ్యత టీడీపీదే. పులివెందుల్లో కూడా మీ సైకో గెలవడని జగన్ కు చెప్పు పెద్దిరెడ్డి. బెరైటీస్ అంతా ఊడ్చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్ చేశారు. ఆవులపల్లి రిజర్వాయర్ కట్టి రూ. 600 కోట్లు అడ్వాన్స్ తీసుకున్నారు, ఈయన పాపాలకు ఎన్జీటీ రూ. 100 కోట్లు ఫైన్ చేసింది. శివశక్తి డైరీతో పాడి రైతుల్ని దోచుకుంటున్నారు.

పాపాల పెద్దిరెడ్డి రూ. 35 వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడి చేశారు. దోచిన డబ్బంతా కక్కిస్తాం. పెద్దిరెడ్డి ఆయన కొడుకు, తమ్ముడు బందిపోట్ల మాదిరి తయారయ్యారు. తంబళపల్లెలో ఎక్కడ స్థలం కనపడితే దాన్ని కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్ని అన్యాక్రాంతం చేస్తున్నారు.



జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్నారు. కానీ మేం అలాకాదు.. ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం. సంపద సృష్టి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం. టమోటా రైతులు బాగుపడలేదు. గిట్టుబాటు ధరను ఇప్పించి రైతును రాజుగా చేస్తాం. కోల్డ్ స్టోరేజ్ లు పెడతాం. టమోటా రైతులను ఆదుకుంటాం. రాయలసీమలో హార్టీకల్చర్ ను అభివృద్ధి చేసి ప్రపంచానికి అందిస్తాం.

వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల దోపిడికి అడ్డూ, అదుపు లేదు వైసీపీలో ఒక్కరైనా విలువల గల మంత్రి ఉన్నారా? టూరిజం మంత్రిని చూస్తే వాళ్ల కార్యకర్తల దగ్గర నామినేటెడ్ పదవుల కోసం డబ్బులు తీసుకున్నారు. పాపాల పెద్దిరెడ్డి అన్నం తినడం లేదు, ఆయనకు టిఫిన్ ఇసుక, లంచ్ మైన్స్, డిన్నర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు. బకాసురుడిని మించిపోయాడు పెద్దిరెడ్డి. పుంగనూరులో ఈ సారి పెద్దిరెడ్డి గెలవడు. ఇలాంటి దుర్మార్గులు రాజకీయాలకు అనవసరం. పుంగనూరులో టీడీపీ జెండా ఎగురుతుంది. నా దయా దాక్షిణ్యాల వలన పెద్ది రెడ్డి గెలిచారు. కాని ఇప్పుడు ఆయన ఎలా గెలుస్తారో చూస్తాను. వైసీపీ పాలనలో ప్రాజెక్టులపై నిర్లక్ష్యం, పెద్దిరెడ్డి పీలేరు ఎమ్మెల్యే పీలేరును పీల్చి పిప్పి చేస్తున్నాడు.

పీలేరు, కలిగిరి, గుర్రం కొండ మైనింగ్ లో ఈయనే భాగస్వామి. రూ. 400 కోట్ల విలువైన భూముల్ని, రూ. 500 కోట్ల విలువైన ఇసుకను దోచుకున్నారు. మదనపల్లె, రాజంపేట ఎమ్మెల్యేను మార్చారు. కానీ పాపాల పెద్దిరెడ్డిని ఎందుకు మార్చలేదు? రైల్వే కోడూరు ఎమ్మెల్యే మంగపేట ముగ్గగనులు, ఎర్రచందనం దోచుకుంటున్నారు. రాయచోటి ఎమ్మెల్యే భూములు దోచుకుంటున్నాడు. ఇలాంటి వాళ్లు మనకు అవసరమా? వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులందరినీ చిత్తు చిత్తుగా ఓడించాలి.

**టీడీపీ అధికారంలోకి వచ్చాక**

పీలేరు, పుంగనూరు, మదనపల్లె, తంబళపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తాం. హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి చెరువులకు నీళ్లిస్తాం. ఏపీఐఐసీ ద్వారా సేకరించిన 2500 ఎకరాల్లో పరిశ్రమలు తెస్తాం. మదనపల్లె, తిరుపతి రోడ్డును పూర్తి చేస్తాం. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 49 వ,డివిజను టీడీపీ అధ్యక్షులు కొలగాని అశోక్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సాంకేతిక విద్యా శాఖ మంత్రి దివంగత ఎమ్ కే బేగ్ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్ కే బేగ్ కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ తెదేపా నాయకులు ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ పశ్చిమనియోజకవర్గం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తిదివంగత నేత, మాజీ మంత్రి ఎం కే బేగ్ సేవలు కొనియాడారు. తొలుత దివంగత ఎమ్ కే బేగ్ కుమారుడు ఎమ్. ఎస్ బేగ్ తన తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పిల్లలకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బేగ్ మాట్లాడుతూ

పశ్చిమ నియోజకవర్గం ప్రజల గుండెల్లో తన తండ్రి స్థానం ఇప్పటికీ పదిలంగా ఉందన్నారు. తన తండ్రి చేసినటువంటి పనులు నేటికీ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయన్నారు. ఎర్రకట్టకు వెళ్లే దారి కానీ ముఖ్యంగా బుడమేరు డైవర్షన్ కెనాల్ ఆరోజు ఏర్పాటు చేయటం, వర్తక వ్యాపారులకు ఎంకే బేగ్ గోల్డ్ మార్కెట్ నిర్మించడం గాని గాంధీజీ స్కూల్ లో మహిళా కాలేజ్ ఏర్పాటు చేయటం, ముఖ్యంగా కొండ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చడానికి ముందస్తు ఆలోచనతో కొండ ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణ ఏర్పాటు చేసి బూస్టర్లతో నేటి కొండ ప్రాంత ప్రజలు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటున్నారని దివంగత బేగ్ సేవలను మరోసారి గుర్తు చేశారు. నాటి రాష్ట్రపతి చేతుల మీదుగా శాంతి దూత అవార్డు తీసుకోవటం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మైనారిటీ విద్యార్థుల కోసం కాలేజీలు పాఠశాలలు ఏర్పాటు చేశారని వ్యాపారుల కోసం నాడు జవహర్ ఆటోనగర్ అభివృద్ధి కోసమే కానీ మరియు వస్త్రులత అభివృద్ధి కోసమే కానీ అనేక రకాలుగా కృషి చేశారని ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. నియోజకవర్గాలలో ముఖ్యంగా కళ్యాణ మండపాల నిర్మాణానికి కానీ వారి యొక్క అభివృద్ధి కి అయినా కృషి చేశారని తన తండ్రి చూపించిన బాటలోనే తాను నడుస్తానని పశ్చిమ నియోజకవర్గ ప్రజల యోగక్షేమాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం తన నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ అధ్యక్షులు కొలగాని అశోక్, క్లస్టర్ ఇంచార్జ్ బేవర సాయి సుధాకర్ , ఎండి మోబిన్ ,బేవర సురేష్ , పాణిక వెంకట్రావు , కత్తెర సురేష్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ ,బూర కనకారావు,మక్కెన భాస్కర్, నమ్మి భాను, తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్య తరగతి కుటుంబాల మహిళలు నేడు ఆత్మ గౌరవంతో తలెత్తుకొని జీవిస్తున్నారు

**మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కిట్టు**



మచిలీపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజల సొమ్ము తిరిగి ప్రజల వద్దకే వివిధ పథకాల రూపంలో చేరుతుందని, వారిని సోమరి పోతులుగా మార్చివేస్తున్నారంటూ కొందరు అర్థం లేని విమర్శలు చేయడం భావ్యం కాదని , ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేద ,మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు ఏ ఒక్కరి వద్ద చేయి చాచకుండా ఆత్మ గౌరవంతో నేడు తలెత్తుకొని జీవించేలా బతుకులు మార్చి వేశారని మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) తేల్చి చెప్పారు. శనివారం మచిలీపట్నం మార్కెట్ యార్డ్ లో నియోజకవర్గ స్థాయిలో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు నాలుగో విడతగా నగదుని జమ చేశారు. ఫిబ్రవరి 5 వరకు జిల్లాల్లో .వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని రెండు వారాలపాటు ఉత్సవాల మాదిరిగా నిర్వహించనున్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
ఆదివారం
28 జనవరి 2023






# ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సరికొత్త రికార్డు

## మధ్యంతర బడ్జెట్‌తో సహా వరుసగా ఆరో సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్న మహిళా ఆర్థిక మంత్రి

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఇది సీతారామన్‌కి వరుసగా ఆరో బడ్జెట్. భారతీయ జనతా పార్టీ (బిజెపి) రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత జూలై 2019లో ఆమె తన మొదటి పూర్తి బడ్జెట్‌ను సమర్పించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు బడ్జెట్ చివరి ప్రధాన ఆర్థిక పత్రం కూడా అవుతుంది. వోట్-ఆన్-ఖాతా లేదా మధ్యంతర బడ్జెట్, ఒకసారి పార్లమెంటు ఆమోదించింది, ప్రో-రేటా ప్రాతిపదికన కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా నుండి డబ్బును ఉపసంహరించుకోవడానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. కొత్త ఎన్నికైన ప్రభుత్వం సాధారణంగా జూలైలో పూర్తి బడ్జెట్‌ను సమర్పించే వరకు ఇది ఖర్చును తీర్చడంలో సహాయపడుతుంది. సీతారామన్‌కు బలమైన బ్యూరోక్రాట్‌లు మరియు ఆర్థికవేత్తల బృందం మద్దతు ఇస్తుంది, వారు రాబోయే బడ్జెట్‌లో భవిష్యత్తు వ్యూహాన్ని రూపొందిస్తారు.**



మొరార్జీ దేశాయ్ 10 సార్లు బడ్జెట్



పి. చిదంబరం 9 సార్లు బడ్జెట్



సీడీ దేశ్ ముఖ్ 7సార్లు బడ్జెట్

యశ్వంత్ రావ్ చౌహన్ 7 సార్లు బడ్జెట్



### నిర్మలా సీతారామన్

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న వరుసగా ఆరోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నందున ఈసారి బడ్జెట్ పూర్తిస్థాయి బడ్జెట్ కాకుండా మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ముందస్తు ఎన్నికల ఖర్చును భరించేందుకు ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిసారీ మధ్యంతర బడ్జెట్‌ను ప్రదర్శిస్తారు. దీంతో వరుసగా ఐదు పూర్తిస్థాయి బడ్జెట్‌లు, ఒక మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండో ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డుల్లోకి ఎక్కనున్నారు. ఇప్పటి వరకు ఈ ఘనత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరు మీద మాత్రమే ఉంది. తన పూర్వీకులైన మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, పి చిదంబరం మరియు వరుసగా ఐదు బడ్జెట్‌లను సమర్పించిన యశ్వంత్ సిన్హాలను అధిగమిస్తారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో ఎకనామిక్స్ చదివిన సీతారామన్, నరేంద్ర మోడీ ప్రధానిగా మొదటి హయాంలో వాణిజ్యం మరియు రక్షణ శాఖలను నిర్వహించారు. ఆమె రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో బాలాకోట్ వైమానిక దాడితో సహా 2019లో ఇండో-పాకిస్థాన్ వాగ్వివాదాలు జరిగాయి. సీతారామన్ కర్ణాటక నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్నారు.

### టి వి సోమనాథన్



ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఐదుగురిలో అత్యంత సీనియర్ కార్యదర్శిగా, సోమనాథన్ ఆర్థిక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన వ్యయ శాఖ కార్యదర్శి. తమిళనాడు కేడర్‌కు చెందిన 1987 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి, సోమనాథన్ ఏప్రిల్ 2015 నుండి ఆగస్టు 2017 వరకు ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేశారు మరియు మోడీకి సన్నిహితుడిగా ప్రసిద్ధి చెందారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ, ఆర్థిక కార్యదర్శి ఆర్థిక శాస్త్రంపై 80కి పైగా పత్రాలు మరియు కథనాలను ప్రచురించారు. ఆయన రెండు పుస్తకాలు కూడా రచించారు. 2015 మరియు 2017 మధ్య, సోమనాథన్ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేశారు మరియు డెప్యూటేషన్‌పై వరల్డ్ బ్యాంక్, వాషింగ్టన్‌లో డైరెక్టర్‌గా కూడా పనిచేశారు.

### కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో అధికారులు

నిర్మలా సీతారామన్, ఆర్థిక మంత్రి
సంజయ్ మల్హోత్రా, రెవెన్యూ కార్యదర్శి
అజయ్ సేథ్, కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల శాఖ
తుహిన్ కాంత పాండే, సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్
వివేక్ జోషి, సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
టి.వి. సోమనాథన్, సెక్రటరీ, ఆర్థిక శాఖ
వి అనంత నాగేశ్వరన్, ముఖ్య ఆర్థిక సలహాదారు
పీకే మిశ్రా, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ
అరవింద్ శ్రీవాస్తవ, అదనపు కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయం
పుణ్య సలీల శ్రీవాస్తవ, అదనపు కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయం
హరిరంజన్ రావు, అదనపు కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయం
అతిష్ చంద్ర, అదనపు కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయం



### అజయ్ సేథ్

కర్ణాటక కేడర్‌కు చెందిన 1987 బ్యాచ్ IAS అధికారి, సేథ్ ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి. భారత ప్రెసిడెన్సీలో గ్రూప్ ఆఫ్ 20 (జి 20) ఫైనాన్స్ ట్రాక్‌కి ఇన్‌ఛార్జ్ అధికారిగా సేథ్ గత సంవత్సరం వార్తల్లో నిలిచాడు. భారతదేశపు మొట్టమొదటి సావరిన్ గ్రీన్ బాండ్ జారీ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ సెక్రటేరియట్ ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా సేథ్ నాయకత్వం వహించారు. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్న మధ్యంతర బడ్జెట్ రూపకల్పనలో సేథ్ కీలక పాత్ర పోషిస్తారు. ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి బడ్జెట్ మరియు ఆర్థిక మార్కెట్‌లతో సహా వివిధ రకాల విధాన విధులను పరిశీలించే శాఖకు నాయకత్వం వహిస్తారు. బడ్జెట్ విభాగం సేథ్ నాయకత్వంలో ఉన్నందున, వార్షిక ఆర్థిక నివేదిక యొక్క ముగింపును పర్యవేక్షించడానికి అతను కీలకమైన వ్యక్తి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ అధిపతిగా, సేథ్ కేంద్ర ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వంటి రెగ్యులేటర్‌ల మధ్య వారధిగా పనిచేసే దేశ ద్రవ్య మరియు మార్కెట్ సంబంధిత విధానాలలో కూడా కీలక పాత్ర పోషిస్తారు.

### తుహిన్ కాంత పాండే

ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ విభాగంలో కార్యదర్శి తుహిన్ కాంత పాండే ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ మరియు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు నాయకత్వం వహించడంలో ప్రముఖుడు. పాండే ఒడిశా కేడర్‌కు చెందిన 1987 బ్యాచ్ అధికారి. 24 ఆర్థిక ఏడాది బహుశా దశాబ్దంలో డిజిన్వెస్ట్‌మెంట్‌లో అత్యల్ప సేకరణను కలిగి ఉంటుంది. బడ్జెట్ గణితానికి అంతరాయం కలిగించే ఉన్నత లక్ష్యానికి బదులుగా, ఆర్థిక ఏడాది 25 కోసం రూ. 50,000 కోట్ల కంటే తక్కువ లక్ష్యాన్ని నిర్దేశించడం వివేకం అని కొందరు నిపుణులు అంటున్నారు.





### సంజయ్ మల్హోత్రా

రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ అధికారి అయిన మల్హోత్రా ప్రస్తుతం రెవెన్యూ కార్యదర్శిగా పని చేస్తున్నారు, దీనికి ముందు ఆర్థిక సేవల విభాగానికి నాయకత్వం వహించారు.

బడ్జెట్ వ్యాయామంలో కీలకమైన ఆటగాడు, మల్హోత్రా ప్రభుత్వాన్ని ఆర్థిక ఏకీకరణ మార్గంలో ఉంచడానికి పన్ను రాబడి వృద్ధిని కొనసాగించేలా చూసుకోవాలి. సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలోని పార్ట్ బిని రూపొందించే ముఖ్య వ్యక్తులలో మల్హోత్రా ఒకరు.

### వివేక్ జోషి

బడ్జెట్‌పై ఆర్థిక మంత్రి అగ్ర సలహాదారుల సమూహంలో వివేక్ జోషి సరికొత్తగా ఉన్నారు. అతను నవంబర్ 2022లో ఆర్థిక సేవల శాఖ కార్యదర్శిగా ఆర్థిక మంత్రిత్వ శాఖలో చేరారు. హర్యానా కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ అధికారి, జోషి జెనీవా విశ్వవిద్యాలయం నుండి అంతర్జాతీయ ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందారు. ఆర్థిక సేవల కార్యదర్శిగా నియమించబడక ముందు, జోషి రిజిస్ట్రార్ జనరల్ మరియు భారత జనాభా లెక్కల కమీషనర్‌గా ఉన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, బీమా కంపెనీలు మరియు నేషనల్ పెన్షన్ సిస్టమ్‌తో సహా కొన్ని కీలక ఆర్థిక రంగాలు జోషి పరిధిలో ఉంటాయి. రాబోయే బడ్జెట్‌లో ఆయన ముఖ్యమైన ఇన్‌పుట్‌లను అందించనున్నారు.



### వి అనంత నాగేశ్వరన్

రచయిత మరియు ఉపాధ్యాయుడు, వి అనంత నాగేశ్వరన్ భారత ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక సలహాదారు. ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సమస్యలపై సీతారామన్‌కు అత్యంత సన్నిహిత సలహాదారుల్లో ఆయన ఒకరు. ఇందులో ప్రపంచ పరిణామాలు మరియు భారత ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావం ఉన్నాయి. జి20 ప్రెసిడెన్సీ సమయంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఫైనాన్స్ ట్రాక్ చర్చలలో సేథ్‌తో పాటు నాగేశ్వరన్ ముందంజలో ఉన్నారు. నాగేశ్వరన్ అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుండిఎంబిఏ చేశారు మరియు ఇసెన్‌బర్గ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, యుమాస్ అమ్హెర్స్ట్ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను విడుదల చేస్తున్నప్పటికీ, ఇది మధ్యంతర బడ్జెట్ అయినందున ఈ కసరత్తును ఉండదు.





# అగర్వాల్ ట్రిపుల్ సెంచరీ.. ఇన్నింగ్స్ తేడాతో హైదరాబాద్ విజయం

రంజీ ట్రోఫీ 2023-24 సీజన్లో హైదరాబాద్ జైత్ర యాత్ర కొనసాగుతోంది. ప్లేట్ గ్రూపులో భాగంగా అరుణాచల్ ప్రదేశ్తో జరిగిన మ్యాచ్లో ఇన్నింగ్స్ 180 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన అరుణాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్లో 187 పరుగులకే కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లలో మిలాంద్, కార్తికేయ తలా మూడు వికెట్లు పడగొట్టగా.. త్యాగరాజన్ రెండు వికెట్లు సాధించారు. అనంతరం హైదరాబాద్ తమ తొలి ఇన్నింగ్స్లో 4 వికెట్ల నష్టానికి ఏకంగా 615 పరుగులు చేసింది. హైదరాబాద్ బ్యాటర్లలో తన్మయ్ అగర్వాల్ ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. 147బంతుల్లోనే 300 పరుగుల మార్కు అందుకున్నాడు. ఓవరాల్గా ఈ మ్యాచ్లో 181 బంతులు ఎదుర్కొన్న అగర్వాల్.. 34 ఫోర్లు, 26 సిక్సతో 366 పరుగులు చేశాడు.మరో ఓపెనర్ హ్లోత్ 105 బంతుల్లో 185 పరుగులతో సత్తా చాటాడు. వీరిద్దరి విధ్వంసం ఫలితంగా హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్లో 443 పరుగుల అధిక్యం సాధించింది. 443 పరుగుల వెనుకంజతో రెండో ఇన్నింగ్సు ఆరంభించిన అరుణాచల్.. 256 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్ను హైదరాబాద్ కేవలం రెండు రోజుల్లోనే ముగించింది.




# రసవత్తరంగా ఉప్పల్ టెస్ట్

## భారత్ విజయానికి అడ్డుగా పోప్ శతకం

హైదరాబాద్ ఉప్పల్లో జరుగుతున్న తొలి టెస్ట్ రసవత్తరంగా మారుతోంది. రెండో ఇన్నింగ్స్లో భారత స్పిన్ త్రయం అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్ బౌలింగ్ను సమర్ధంగా ఎదుర్కొని ఓలిపోప్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో వికెట్ల మధ్య అడ్డుగోడగా నిలబడ్డ పోప్... 208 బంతుల్లో 17 ఫోర్లతో 148 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇంగ్లాండ్ బ్యాటర్లలో ఓలిపోప్ ఒక్కడే భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు.

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 77 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 316 పరుగులు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి పోప్తో పాటు రిహాన్ అహ్మద్ 16 పరుగులతో క్రీజులో ఉన్నాడు. రెండో ఇన్నింగ్స్లో ఆ జట్టు ఇప్పటికే 126 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు నాలుగో రోజు ఆట కీలకంగా మారనుంది. ఇంగ్లాండ్ బ్యాటర్లను ఎంత త్వరగా అవుట్ చేస్తే భారత్ లక్ష్యం అంత తేలిక కానుంది.

### మరో 15 పరుగులే...

తొలి టెస్టో టీమిండియా తొలి ఇన్నింగ్స్లో టీమ్ఇండియా 436 పరుగులకు ఆలౌటైంది. ఓవర్నైట్ 421/7 స్కోర్తో మూడో రోజు ఆట ప్రారంభించిన భారత్ కాసేపటికే మిగిలిన మూడు వికెట్లు కోల్పోయింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్లో 246 పరుగులకు ఆలౌట్గా కాగా...... మన ఆధిక్యం 190గా ఉంది. బ్యాటింగ్లో జడేజా (87), కేఎల్ (86) జైస్వాల్ (80) అర్ధ సెంచరీలతో రాణించారు . అక్షర్ (44), భరత్ (41) అర్ధశతకాలు చేజార్చుకున్నారు. రోహిత్ (24), గిల్ (23), అయ్యర్ (35) ఫర్వాలేదనిపించగా.. అశ్విన్ (1), బుమ్రా (0) నిరాశపరిచారు. సిరాజ్ నాటౌట్గా నిలిచాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో రూట్ నాలుగు, హార్ట్లీ రెండు వికెట్లు తీశారు.

### రెండో ఇన్నింగ్స్లో నిలబడ్డ పోప్

రెండో ఇన్నింగ్స్లో ఇంగ్లాండ్ బ్యాటర్లు పట్టుదల ప్రదర్శించారు. ఓపెనర్లు 49 పరుగులు సాధించారు. అశ్విన్ బౌలింగ్లో ఓపెనర్ క్రాలీ 31 పరుగులు చేసి అవుటయ్యాడు. అప్పుడు క్రీజులోకి వచ్చిన ఓలి హోప్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా హోప్ అడ్డుగోడ నిలబడ్డాడు. అనంతరం ఓపెనర్ మరో ఓపెనర్ డకెట్ 47 కూడా పరుగులు చేసి అవుటయ్యాడు. బుమ్రా బౌలింగ్లో రూట్ రెండు పరుగులు, స్టోక్స్ ఆరు పరుగులకు వెంటవెంటనే అవుట్ కావడంతో ఇంగ్లాండ్ పతనం వేగంగా సాగుతుందని అంతా అనుకున్నారు. కానీ ఓలీపోప్ అద్భుతంగా ఆడాడు. పోప్ 154 బంతుల్లో సెంచరీ సాధించిన పోప్.. ఆ తర్వాత కూడా పట్టుదలగా బ్యాటింగ్ చేశాడు. పోప్... 208 బంతుల్లో 17 ఫోర్లతో 148 పరుగులతో అజేయంగా నిలిచాడు.




ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 77 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 316 పరుగులు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి పోప్తో పాటు రిహాన్ అహ్మద్ 16 పరుగులతో క్రీజులో ఉన్నాడు. రెండో ఇన్నింగ్స్లో ఆ జట్టు ఇప్పటికే 126 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు నాలుగో రోజు ఆట కీలకంగా మారనుంది. ఇంగ్లాండ్ బ్యాటర్లను ఎంత త్వరగా అవుట్ చేస్తే భారత్ లక్ష్యం అంత తేలిక కానుంది.

# రెండు దశల్లో ఐపీఎల్ షెడ్యూల్!




ఐపీఎల్ 2024 సీజన్కు సంబంధించిన షెడ్యూల్ను రూపొందించడంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మల్లగుల్లాలు పడుతోంది. సరిగ్గా ఐపీఎల్ సమయంలోనే లోక్సభ ఎన్నికలు జరగనుండటంతో షెడ్యూల్ను ఖరారు చేయలేకపోతుంది. లోక్సభ ఎన్నికల తేదీలు వెలువడిన తర్వాత.. ఆ తేదీలను బట్టి షెడ్యూల్ను ప్రకటించాలనుకుంటోంది.

మార్చి 22 నుంచి మే 30 మధ్య ఐపీఎల్ నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ మధ్య కాలంలో ఎలాంటి అంతర్జాతీయ క్రికెట్ టోర్నీలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంది. లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడని నేపథ్యంలో ఐపీఎల్ షెడ్యూల్ను రెండు దశల్లో ప్రకటించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు బోర్డు వర్గాలు మీడియాకు తెలిపాయి.

కొన్ని మ్యాచ్లను విదేశాల్లో నిర్వహించే అవకాశాలను కూడా బోర్డు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే భారత్ వేదికగానే మ్యాచ్లను పూర్తి చేసేందుకు బీసీసీఐ ప్రాధాన్యత ఇస్తుందని ఓ అధికారి తెలిపాడు. 'ఐపీఎల్ షెడ్యూల్కు సంబంధించిన చర్చలు, ప్రణాళికలు జరుగుతున్నాయి. ఎన్నికల డేట్స్ విషయంలో క్లారిటీ వచ్చేవరకు వెయిట్ చేయాలనుకుంటున్నాం.

అయితే ఎన్నికల నోటిఫికేషన్కు మరింత ఆలస్యమైతే ఐపీఎల్ షెడ్యూల్ను దశల వారిగా ప్రకటిస్తాం. ఎవరూ కూడా ఐపీఎల్ దేశం ధాటి పోవాలనుకోవడం లేదు. అతి త్వరలోనే ఐపీఎల్ షెడ్యూల్ను ఖరారు చేస్తాం'అని ఓ బీసీసీఐ అధికారి చెప్పుకొచ్చాడు. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ గురించి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపామని బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా తెలిపాడు. ఇక ఏప్రిల్ మిడిల్ వీక్లో లోక్సభ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఎన్నికల తర్వాత ఐపీఎల్ నిర్వహిద్దామనుకున్నా.. బీసీసీఐకి అవకాశం లేదు. ఐపీఎల్ ముగిసిన వెంటనే జూన్లో టీ20 ప్రపంచకప్ 2024 జరగనుంది.

ఎన్నికల తేదీలు వెలువడితే.. ఆ తేదీల్లో కేవలం లోక్సభ ఎన్నికలు మాత్రమే జరిగే రాష్ట్రాల్లో మ్యాచ్లు నిర్వహించాలని బీసీసీఐ సమాలోచనలు చేస్తోంది. అసెంబ్లీతో పాటు లోక్సభ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో మ్యాచ్లకు పోలీసు భద్రత సరిపోదు. ఈ క్రమంలోనే షెడ్యూల్ రూపకల్పనపై బీసీసీఐ మల్లగుల్లాలు పడుతోంది.

ఎన్నికల నోటిఫికేషన్ తగ్గట్లుగా ఐపీఎల్ ఫస్టాఫ్ లేదా సెకండాఫ్ను విదేశాల్లో నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తోంది. 2009 లోక్సభ ఎన్నికల సమయంలో ఐపీఎల్ సౌతాఫ్రికా వేదికగా జరగ్గా.. 2014లో ఫస్టాఫ్ లీగ్ దుబాయ్లో జరిగింది.

# హైదరాబాద్లో బిఎండబ్ల్యూ ఏఏఏ గోల్ఫ్ కప్ 2024

- అమెచ్యూర్ గోల్ఫర్లకు అతిపెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ సిరీస్
- దేశంలో 9 నగరాల్లోని అత్యుత్తమ గోల్ఫ్ కోర్సులో 15 గోల్ఫ్ టోర్నమెంట్లు.

బిఎండబ్ల్యూ ఇండియా అతిపెద్ద అమెచ్యూర్ గోల్ఫ్ టోర్నమెంట్ - బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్ 2024 ఇండియా ఎడిషన్ను హైదరాబాద్లో నిర్వహించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గోల్ఫ్ టోర్నమెంట్ చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, వుణె, ముంబయి, అహ్మదాబాద్, నోయిడా, కోల్కతా మరియు గుర్గావ్లోని అద్భుతమైన గోల్ఫ్ కోర్సులో కొనసాగుతోంది. ప్రాంతీయ టోర్నమెంట్ల విజేతలు 2024 తదుపరి రోజులలో జరిగే జాతీయ ఫైనల్స్లో పోటీపడతారు.బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్, ప్రపంచంలోని అతిపెద్ద అమెచ్యూర్ గోల్ఫ్ టోర్నమెంట్ సిరీస్లలో ఒకటైన దాని మూలాలను బ్రిటీష్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభం కాగా, అది అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించేందుకు ముందుగా ఐదేళ్ల పాటు సొంతంగా నిర్వహించింది. ఈ టోర్నమెంట్ యూకేలో బిఎండబ్ల్యూ ఇన్విటేషన్ టోర్నమెంట్గా ప్రారంభమైంది. ఇది ఇప్పుడు 50 దేశాలలో 100,000 మంది ఆటగాళ్లతో కూడిన 1,000 క్వాలిఫైయింగ్ టోర్నమెంట్లతో గ్లోబల్ సిరీస్గా అభివృద్ధి చెందింది. ప్రతి దేశం నుండి అత్యుత్తమ ఆటగాళ్లు హైలైట్ బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్ వరల్డ్ ఫైనల్కు అర్హత సాధిస్తారు.

ప్రత్యేకమైన, ఇన్విటేషన్-ఓన్లీ ఈవెంట్గా బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్ 2024 దేశంలోని గుర్తింపు పొందిన గోల్ఫ్ క్లబ్లలో సభ్యులుగా ఉన్న గోల్ఫర్లకు అవకాశం కల్పిస్తుంది. సంబంధిత స్థానిక గోల్ఫ్ క్లబ్ నిబంధనలకు అనుగుణంగా టోర్నమెంట్లు నిర్వహిస్తారు. ఇది ప్రపంచంలోని అతిపెద్ద అమెచ్యూర్ గోల్ఫ్ టోర్నమెంట్లలో ఒకదానికి అర్హత సాధించే అవకాశంతో బిఎండబ్ల్యూ వినియోగదారులకు రివార్డ్ చేసే లాయల్టీ ప్రోగ్రామ్. ఇదులో బిఎండబ్ల్యూ ఇండియా డీలర్లు టోర్నమెంట్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న బిఎండబ్ల్యూ యజమానులలో అమెచ్యూర్




గోల్ఫర్లను గుర్తిస్తారు.

పోటీల్లో 100,000 మంది ఆటగాళ్లతో 1,000 క్వాలిఫైయింగ్ టోర్నమెంట్లను నిర్వహిస్తుండగా, గ్లోబల్ సిరీస్గా నిర్వహించే బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్ 2024 వరల్డ్ ఫైనల్లో పాల్గొనే 50 దేశాలలో భారతదేశం ఒకటి. బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్ అనేది వినియోగదారులు, అవకాశాలు మరియు ఒపీనియన్ లీడర్ల కోసం రూపొందించబడిన అమెచ్యూర్ గోల్ఫ్ టోర్నమెంట్ సిరీస్ మరియు ప్రత్యేకమైన సామాజిక పరస్పర చర్య కోసం సరైన మిశ్రమాన్ని అందిస్తుంది.

ఈ బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్లో మూడు విభాగాలు ఉన్నాయి, ఏ (12 వరకు హ్యాండీక్యాప్స్), బి (హ్యాండీక్యాప్స్ 13 28) మరియు లేడీస్ కేటగిరీ (28 వరకు హ్యాండీక్యాప్స్). వ్యక్తిగత హ్యాండీక్యాప్ విభాగాల విజేతలు, రన్నరప్ల మరియు రెండవ రన్నరప్ల జాతీయ ఫైనల్కు అర్హత సాధిస్తారు. నేషనల్ ఫైనల్లోని ప్రతి మూడు హ్యాండిక్యాప్ కేటగిరీలో విజేతలు బిఎండబ్ల్యూ గోల్ఫ్ కప్ వరల్డ్ ఫైనల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్

# గెలుచుకున్న అరీనా సబలెంకా

అద్భుతాలు జరగలేదు. సంచలనాలు నమోదవ్వలేదు. డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకా వరుసగా రెండోసారి ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్ ట్రోఫీని సొంతం చేసుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగిన బెలారస్ భామ అరీనా సబలెంకా ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో సబలెంకా ధాటి ముందు చైనా క్రీడాకారిణి కిన్వెన్ జెంగ్ నిలవలేక పోయింది. సబలెంకా 6-3, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. మహిళల సింగిల్స్ ఫైనల్ పోరులో సబలెంకా అలవోక విజయం సాధించింది. తొలి సెట్లో కాస్త పోరాడిన జెంగ్.. ఆ తర్వాత చేతులెత్తేసింది.

2013 నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ను వరుసగా రెండోసారి దక్కించుకున్న తొలి మహిళా ప్లేయర్గా రికార్డు సృష్టించింది. ఆస్ట్రేలియా ఓపెన్లో బ్యాక్ టు బ్యాక్ టోర్నీలు గెలవడం ద్వారా దిగ్గజ ప్లేయర్ల సరసన నిలిచింది. 2009, 2010లో సెరీనా విలియమ్స్ ఈ ఘనత సాధించగా 2012, 2013లలో విక్టోరియా అజరెంక వరుసగా రెండు టైటిల్స్ గెలిచింది. ఆ తర్వాత సబలెంకానే ఈ ఘనత సాధించింది. లీ నా తర్వాత పదేళ్లలో తొలిసారి గ్రాండ్స్లామ్ ఫైనల్ ఆడుతున్న తొలి చైనా అమ్మాయిగా ఇప్పటికే ఘనత సాధించిన 21 ఏళ్ల జెంగ్.. తుదిపోరులో మాత్రం సబలెంకాకు ఎదురు నిలవలేకపోయింది. సబలెంకా మూడో గ్రాండ్స్లామ్ ఫైనల్కు చేరగా ఇది రెండో ట్రోఫీ.

సీజన్ ఆరంభ టోర్నీ అయిన ఆస్ట్రేలియా ఓపెన్లో డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగిన సబలెంకా.. ఈ టోర్నీలో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ట్రోఫీ నెగ్గడం విశేషం. తొలి రౌండ్లో ఎల్లా సీడెల్ను ఓడించిన సబలెంకా.. రెండో రౌండ్లో బ్రెండా, మూడో రౌండ్లో లెసియా సురెంకోను చిత్తు చేసింది. ప్రి క్వార్టర్స్లో అమందా అనిసిమోవాను, క్వార్టర్స్లో బార్బోరా క్రెజికోవాను ఓడించింది. సెమీస్లో అమెరికా యువ సంచలనం కోకో గాఫ్ను చిత్తు చేసిన సబలెంకా.. ఫైనల్లో జెంగ్తో పోరులో అలవోక విజయం సాధించింది. ఆస్ట్రేలియా ఓపెన్లో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా టైటిల్ గెలిచిన క్రీడాకారిణుల జాబితాలో 2007 తర్వాత సబలెంకా ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ ఏడాది సెరీనా విలియమ్స్ కూడా ఒక్క సెట్ కోల్పోకుండా ట్రోఫీ నెగ్గింది.

### ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024లో మరో సంచలనం

వరల్డ్ నెంబర్ 2 ర్యాంకర్ అల్కరాస్ క్వార్టర్ ఫైనల్ లో ఓటమిపాలు కాగా.. వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకర్ నొవాక్ జకోవిచ్ కు సెమీస్ లో బిగ్ షాక్ తగిలింది. రికార్డు స్థాయిలో పదకొండోసారి ఆస్ట్రేలియా ఓపెన్ గెలవాలన్న జకోవిచ్ ఆశలపై.. నాలుగో సీడ్ ఇటలీకి చెందిన యానిక్ సినెర్ నీళ్లు చల్లాడు. సెమీఫైనల్ లో 22 ఏళ్ల సినర్ ముందు.. జకోవిచ్ తలవంచక తప్పలేదు. జకోవిచ్ సర్వీస్ను రెండుసార్లు బ్రేక్ చేసి మరీ సినర్ తన కెరీర్లోనే భారీ విజయం సాధించాడు. 6-1, 6-2, 6-7, 6-3తో జకోవిచ్పై గెలుపొందాడు.




# అండర్-19 వరల్డ్ కప్లో ఆఫ్గన్పై నేపాల్ విజయం




దక్షిణాఫ్రిక వేదికగా జరుగుతున్న అండర్-19 వరల్డ్ కప్లో నేపాల్ జట్టు చివరి దశలో విజయాన్ని నమోదు చేసింది. పార్క్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్లో ఒక వికెట్ తేడాతో నేపాల్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘనిస్తాన్ జట్టు 40.1 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ జట్టు తుది వరకు పోరాడి విజయాన్ని దక్కించుకుంది. 44.5 ఓవర్లలో తొమ్మిది వికెట్లు నష్టపోయిన నేపాల్ 149 పరుగులు సాధించడం ద్వారా విజయం సాధించింది. నేపాల్ జట్టులో కెప్టెన్ దేవ్ ఖానల్ 58(89) బాధ్యతాయుత ఇన్సింగ్ ఆడడంతో జట్టు విజయాన్ని నమోదు చేయగలిగింది. చివరిలో దీపక్ బోహరా 42 బంతుల్లో 27 పరుగులు చేయడంతో నేపాల్ జట్టు తుది వరకు పోరాడి విజయాన్ని దక్కించుకోగలిగింది.

**నేపాల్ బౌలర్ల విజృంభణ ..:** ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు స్వల్ప స్కోర్కు పరిమితమైంది. 40.1 ఓవర్లలో పది వికెట్లు నష్టపోయి 145 పరుగులు మాత్రమే చేయగలిగింది. నేపాల్ బౌలర్లు విజృఎంభించడంతో అఫ్ఘనిస్థాన్ బ్యాటర్లకు స్కోర్ చేయడం కష్టమైంది. మొత్తంగా ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో ఐదుగురు డకౌట్ కాగా, నలుగురు మాత్రమే 20కుపైగా పరుగులు సాధించారు. నేపాల్ బౌలర్లలో అకాశ్ చాంద్ ఐదు వికెట్లతో ఆఫ్ఘనిస్థాన్ వెన్ను విరిచాడు. దీపేష్ కాందేల్ రెండు, తిలక్ బండారి, సుభాష్ బండారి, గుల్సా జా ఒక్కో వికెట్ పడగొట్టారు.

**కెప్టెన్ ఇన్సింగ్తో విజయం** : స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ జట్టు విజయం కోసం తుది వరకు పోరాడాల్సి వచ్చింది. అఫ్ఘనిస్థాన్ బౌలర్లు కట్టుదిట్టగా బౌలింగ్ చేయడంతోపాటు వరుసగా వికెట్లు పడగొట్టడంతో నేపాల్ జట్టు ఒత్తిడికి లోనైంది. ఒకానొక దశలో ఆఫ్ఘనిస్థాన్ జట్టు విజయాన్ని నమోదు చేస్తుందనిపించింది. కానీ, ఆ జట్టు కెప్టెన్ దేవ్ ఖానల్ బాధ్యాతాయుతమైన ఇన్సింగ్ ఆడడంతో నేపాల్ జట్టు చివరి దశలో విజయాన్ని నమోదు చేసింది. నేపాల్ జటట్టులో ఓపెనర్లు విఫలమయ్యారు. అర్జున్ కుమాల్ 10(14), వికెట్ కీపర్ బిపిన్ రావాల్ 2(19), వన్ డౌన్ బ్యాటర్ గుల్సా జా 1(12) వికెట్లను త్వరగా కోల్పోవడంతో నేపాల్పై ఒత్తిడి పెరిగింది. ఆ తరువాత వచ్చిన కెప్టెన్ దేవ్ ఖానల్ 89 బంతుల్లో ఏడు ఫోర్లు సహాయంతో 58 పరుగులు చేశాడు. ఆకాష్ త్రిపాఠి 16(39) సహాయంతో మరో వికెట్ పడకుండా స్కోరు బోర్డుపై పరుగులు వచ్చేలా చేయడం ద్వారా నేపాల్పై ఒత్తిడి తగ్గించే ప్రయత్నం చేయడంతోపాటు నేపాల్ను విజయం దిశగా తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే వరుసగా మళ్లీ వికెట్లను కోల్పోవడంతో నేపాల్ జట్టు కష్టాల్లో పడినట్టు అయింది. చివరలో వచ్చిన దీపక్ బోహరా 42 బంతుల్లో 27 పరుగులు చేసి జట్టును విజయ తీరాలవైపు తీసుకెళ్లాడు. చివరిలో సుభాష్ బండారి ఫోర్ కొట్టడం ద్వారా జట్టుకు అపురూప విజయాన్ని అందించిపెట్టాడు. ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లలో ఫరిదాన్ దావూద్జాయ్ మూడు, ఖలీల్ అహ్మద్ రెండు, నాసీర్ ఖాన్ మార్ఫుఖిల్ రెండు వికెట్లు పడగొట్టారు. అల్లాహ్ గంజాఫర్, అరబ్ గగుల్ మొమ్మద్ ఒక్కో వికెట్ తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఐదు వికెట్లు పడగొట్టిన ఆకాశ్ చంద్ అందుకున్నాడు.



## పద్మ విభూషణ్ మెగాస్టార్‌కి అభినందనలు తెలంగాణ ఫిలింఛాంబర్

తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి గొప్ప సంతోషకరమైన వార్త పద్మ విభూషణ్ అవార్డు మెగాస్టార్ చిరంజీవి కి రావడం గతంలో అక్కినేని నాగేశ్వరావు గారికి 2011 సంవత్సరంలో పద్మ విభూషణ్ అవార్డు రావడం జరిగింది ఆయన వయసు అప్పుడు 67 సంవత్సరాలు అప్పటికి ఆయన దాదావుగా 150 సినిమాలకు పైగా నటించడం జరిగింది అలాగే ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి గారికి పద్మ విభూషణ్ అవార్డు వరించింది కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటనలో భాగంగా మెగాస్టార్ చిరంజీవి గారిని పురస్కారం వరించింది మెగాస్టార్ చిరంజీవి గారు బ్లడ్ బ్యాంక్ పెట్టి ఎంతోమందికి బ్లడ్ సహాయం చేస్తున్నారు అలాగే కరోనా టైంలో ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్న కార్మికులకు సి సి సి ద్వారా నిత్యావసర సరుకులు అందించారు ఇండస్ట్రీలో ఏ ఆపద వచ్చినా నేనున్నానని ముందుకు వచ్చే మెగాస్టార్ గారికి ఈ అవార్డు రావడం నిజంగా సంతోషించదగ్గ విషయం దీంతో ఈ అవార్డుతో తెలుగు ప్రజలందరూ అలాగే ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న ప్రతి వ్యక్తి చాలా సంతోషంగా ఉన్నారు. మెగాస్టార్‌కి రావడం అనేది చాలా గొప్ప విషయంగా ఇండస్ట్రీ భావిస్తుంది ఇండస్ట్రీలో ఉన్న చాలా మంది వారికి అభినందనలు తెలియజేస్తున్నారు పద్మ విభూషణ అవార్డు అనేది ఏ రంగంలోనైనా అసాధారణమైన విశిష్ట సేవ చేసిన వారికే కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది అలా ఈ ఏడాదిగాను తెలుగు నుంచి చిరంజీవితో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని ఈ పురస్కారం వరించింది అయితే పద్మ అవార్డు పొందిన వారికి ఎలాంటి సౌకర్యాలు ఉంటాయి అంటే నగదు ప్రోత్సాహకాలు ఇస్తారా అనేది చాలామందికి ఉన్న సందేహం కానీ పద్మ అవార్డు అనేది ఒక గౌరవ మాత్రమే ఇంత గొప్ప అవార్డు రావడం అనేది తెలుగు ఇండస్ట్రీకే గొప్ప వరంగా భావిస్తూ చిరంజీవికి మా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ద్వారా అభినందనలు తెలియజేసినాము లయన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ చైర్మన్ తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గురు రాజ్ జేవియర్ చాంబర్ వైస్ చైర్మన్ యాంకర్ మానస ఎడిటర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఎమోషన్స్ తో సాగే సైకలాజికల్ థ్రిల్లర్ గేమ్ ఆన్



కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రవి కస్తూరి నిర్మించిన చిత్రం గేమ్ ఆన్. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు దయానంద్ చెప్పిన విశేషాలు. స్కూల్ డేస్ నుంచి సినిమాలపై ఇంట్రెస్ట్ ఉండేది. హ్యాపీ డేస్ సినిమా చూశాక అది మరింత ఎక్కువైంది. ఏం మాయ చేసావే సినిమా చూశాక మేకింగ్ నాచురల్‌గా చేయొచ్చు అనిపించింది. పూరిజగన్నాథ్ స్ఫూర్తితో డైరెక్టర్ రావాలనుకున్నా. అక్కడ నుంచి షార్ట్ ఫిలిమ్స్ కొన్ని చిత్రీకరించాను. తర్వాత అన్నపూర్ణ ఫిలిం స్కూల్లో ఆరు నెలలుకోర్స్ చేశాను. అక్కడే ప్రొడక్షన్, సౌండింగ్ గురించి నేర్చుకున్నాను. కొంత మంది రైటర్స్‌తో ట్రావెల్ చేశాక మంచి కథ రాయాలనిపించింది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలా కాకుండా.. అన్నీ ఉంటూనే డిఫరెంట్‌గా ఉండాలనుకున్నా. మొదటి చిత్రంతోనే నా మార్క్ ఉండేలా ప్రయత్నించాను. చచ్చిపోదాం అనుకునే వ్యక్తి జీవితంలోకి ఒక గేమ్ ప్రవేశిస్తే అతని జీవితం ఎలా మారింది అనేది సినిమాటిక్‌గా చూపించాం. ఒక్కొక్క టాస్క్ దాటుకుంటూ ముందుకు వెళ్తాడు. ఇలాంటి టాస్క్ లు తొమ్మిది ఉంటాయి. సెకండాఫ్‌లో వచ్చే టాస్క్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక ట్రోమాలోకి వెళ్ళిపోయిన వ్యక్తికి ఈ గేమ్ ఏ విధంగా హెల్ప్ చేసిందనేది మెయిన్ కాన్సెప్ట్. రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది. యూత్ ను ఎట్రాక్ట్ చేస్తూనే ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా చాలా ఉంటాయి. వాటిని టీజర్, ట్రైలర్‌లో రివీల్ చేయలేదు. మధుబాల గారి క్యారెక్టర్ చాలా కొత్తగా, ఐకానిక్‌గా ఉంటుంది. ఆదిత్యామీనన్‌గారిది చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఇందులో సైకలాజికల్ డాక్టర్‌గా ఆయన నటించారు. ఆయన యాక్టింగ్‌లో చాలా షేడ్స్ కనిపిస్తాయి. శుభలేఖ సుధాకర్‌గారు మరో ఇంపార్టెంట్ రోల్ చేశారు. వీరంతా సినిమాకు చాలా ప్లస్ అయ్యారు. నేహా సోలంకి పాత్ర చాలా మాసీగా ఉంటుంది. ఆమె క్యారెక్టర్ లో చాలా సర్ప్రైజ్లు ఉంటాయి. సెకండ్ హీరోలా ఆమె పాత్ర ఉంటుంది. నిర్మాత రవి కస్తూరి గారికి స్క్రిప్ట్ నచ్చి నాకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు.

## ఫిబ్రవరి 15న భ్రమయుగం



భ్రమయుగం ఫిబ్రవరి 15, 2024న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉందని తెలియజేయడం పట్ల నైట్ షిఫ్ట్ స్టూడియోస్ సంతోషంగా ఉంది. మలయాళంతో పాటు నాలుగు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. చిత్ర మలయాళ వెర్షన్ ఓవర్సీస్ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ ట్రూత్ గ్లోబల్ ఫిల్మ్స్ కాగా, చిత్ర కేరళ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ మిస్టర్ ఆంటో జోసెఫ్ యొక్క యాన్ మెగా మీడియా. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ జనవరి 26, 2024న అన్ని స్ట్రీమింగ్ ప్లాట్ఫారమ్లలో విడుదల చేసిన సౌండ్ట్రాక్తో చలనచిత్ర మార్కెటింగ్ ప్రచారాన్ని చురుకుగా ప్రారంభించింది. చక్రవర్తి రామచంద్ర ఎస్.శశికాంత్ నిర్మిస్తున్న 'భ్రమయుగం చిత్రానికి సినిమాటోగ్రాఫర్ గా షెహనాద్ జలాల్, ప్రొడక్షన్ డిజైనర్గా జోతిష్ శంకర్, ఎడిటర్గా షఫీక్ మహమ్మద్ అలీ, సంగీత దర్శకుడిగా క్రిస్టో జేవియర్, మాటల రచయితగా టి.డి. రామకృష్ణన్ వ్యవహరిస్తున్నారు. మేకప్ బాధ్యతలు రోనెక్స్ జేవియర్, కాస్ట్యూమ్స్ బాధ్యతలు మెల్వీ జె నిర్వహిస్తున్నారు.'భ్రమయుగం అనేది మమ్ముట్టి ప్రధాన పాత్రలో రాహుల్ సదాశివన్ రచన మరియు దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్పై ప్రతిష్టాత్మక నిర్మితమవుతున్న మలయాళ చిత్రం. ఈ బ్యానర్ ప్రత్యేకంగా హారర్-థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించడానికి ప్లాన్డ్‌గా స్థాపించబడిన నిర్మాణ సంస్థ.

## హిమాలయాల్లో గోపీచంద్



దర్శకుడు శ్రీను వైట్ల ప్రస్తుతం మాచో స్టార్ గోపీచంద్‌తో ఓ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తు న్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు ఇట లీలో ఒక షెడ్యూల్, మరొక షెడ్యూల్ గోవాలో పూర్తి చేశారు. గోపీచంద్, ఇతర ప్రముఖ తారాగణంతో హిమాలయాలలోని కొన్ని అద్భుతమైన ప్రదేశాలలో కీలకమైన, లెంగ్తీ షూటింగ్ షెడ్యూల్ను ప్రారంభించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ ప్రాజెక్ట్‌తో చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తన యాక్ట ర్స్‌కు డిఫరెంట్ మేకో వర్లు ఇవ్వడంలో పేరుపొందిన శ్రీను వైట్ల గోపీచంద్‌ని సరికొత్తగా చూపిస్తున్నారు. ఇందులో యాక్షన్‌తో పాటు శ్రీనువైట్ల మార్క్ ఎంటర్‌టైన్మెంట్ ఉంటుంది. శ్రీనువైట్ల పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. కెవి గుహన్ సినిమాటోగ్రఫీ అందిస్తుం డగా, చైతన్ భరద్వాజ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్, ఇతర వివరాలు త్వరలో తెలియజేస్తారు మేకర్స్.

## అంబాజీపేట మ్యారేజి బ్యాండులోని కొత్తదనం

### ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది - నిర్మాత ధీరజ్ మొగిలినేని



దొరసాని, ఏబీసీడీ, ఊర్వశివో రాక్షసివో, బేబి వంటి విజయవంతమైన చిత్రాలతో సక్సెస్ ఫుల్ యంగ్ ప్రొడ్యూసర్‌గా టాలీవుడ్‌లో పేరు తెచ్చుకుంటున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన సుహాస్ హీరోగా జీఏ2 పిక్చర్స్, మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు. ఈ సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించారు. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా ఫిబ్రవరి 2న థియేటర్స్ ద్వారా రిలీజ్‌కు రెడీ అవు తోంది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని హైలైట్స్ తెలిపారు నిర్మాత ధీరజ్ మొగిలినేని. లాక్ డౌన్ తర్వాత డైరెక్టర్ దుశ్యంత్ నాకు అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా కథను డైలాగ్ వెర్షన్‌తో సహా చెప్పాడు. తన జీవితంలో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్‌తో రాసుకున్నాడు. స్టోరీ చాలా బాగుందని అనిపించింది. దుశ్యంత్ చెప్పిన కథలోని ఎలిమెంట్స్ సహజంగా ఉండి నన్ను ఆకట్టుకున్నాయి. ఈ సినిమా కథ ఎలా సహజంగా ఉందో అలాగే కాస్టింగ్, లొకేషన్స్ ఉండాలని ప్లానింగ్ చేసుకున్నాం. ప్రీ ప్రొడక్షన్ కు కావాల్సినంత టైమ్ తీసుకుని సినిమా షూటింగ్ బిగిన్ చేశాం. ట్రైలర్ చూసి మా సినిమాలో కులాల గురించి డిస్కషన్ ఉంటుందేమో అనుకుంటున్నారు. కానీ అలాంటిదేమీ ఉండదు. ఊరిలో జరిగే కథ కాబట్టి సహజంగా పెద్ద కులాలు, చిన్న కులాలు ఉంటాయి. అంతేగానీ ఒక కులాన్ని కించపరచడంగానీ మరో కులాన్ని గొప్పగా చూపించడంగానీ చేయలేదు. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా అనౌన్స్ చేసినప్పుడు ఇది కామెడీ మూవీ అనుకున్నారు. పాటలు రిలీజ్ చేశాక ఇది లవ్ స్టోరీ కావొచ్చని అన్నారు. ట్రైలర్ చూశాక సీరియస్ సబ్జెక్ట్ అని రివీల్ అయ్యింది. సుహాస్ కలర్ ఫొటో లాంటి మూవీ చేశాడు. పెద్ద హీరోల సినిమాల్లో కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేశాడు. తన నెక్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు అవ్వాలని సుహాస్ కోరుకున్నాడు. అలాగే ఎంతో కమిట్ మెంట్‌తో కష్టపడి నటించాడు.

## బహుముఖం ఫస్ట్ లుక్



టాలీవుడ్‌లోని న్యూ ఏజ్ ఫిల్మ్ మేకర్స్ డిఫరెంట్ జోనర్స్ ఫిల్మ్ మేకింగ్లతో ప్రయోగాలు చేస్తున్నారు. తెలుగు సినిమాలో తనదైన ముద్ర వేయడానికి సిద్ధమౌతున్నారు ట్యాలెంటెడ్ హర్షివ్ కార్తీక్. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తను ప్రధాన పాత్ర పోషించడంతో పాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి 'బహుముఖం' అనే టైటిల్ పెట్టా రు. గుడ్, బ్యాడ్ యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్. ఈ సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ అట్లాంటా, మాకాన్, కాంటన్, జార్జియా, యుఎస్ఏ పరిసర ప్రాంతాలలో చిత్రీకరించ బడింది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో హర్షివ్ కార్తీక్ కాంప్లెక్స్ క్యారెక్టర్ కనిపిస్తున్నారు. ముఖంలో ఒక వైపు నుదుటిపై విభూ తితో నీలం రంగు వేయబడి ఉండగా, మరొక వైపు అతనిని స్టైలిష్ అవ తార్‌లో చూపిస్తుంది. కంటి నుండి కన్నీళ్లు కారు తుంటే, మరోవైపు ఆనందం కనిపిస్తోంది. అతని చేతులు లాక్ చేయ బడ్డాయి. ఈ పోస్టర్ పాత్ర యొక్క విలక్షణ స్వభావాన్ని చూపిస్తుంది. స్వర్ణిమా సింగ్, మరియా మార్టి నోవా ఈ చిత్రంలో కథానాయికలు. క్రిస్టల్ మౌంటైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొం దిన ఈ చిత్రా నికి అరవింద్ రెడ్డి సహ నిర్మాత. ల్యూక్ ఫ్లెచర్ సినిమాటోగ్రాఫర్ కాగా, శ్రీచరణ్ పాకాల బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు.

## మార్చి 22న రోటి కపడా రొమాన్స్



హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ డోస్ (టీజర్)కు అనూహ్యమైన స్పందన వచ్చింది.సెకండ్డోస్‌లో భాగంగా విడుదల చేసిన ఈ సినిమాలోని అరెరె.. అరెరె అనే లిరికల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. మార్చి 22న చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నలుగురు స్నేహితుల కథ ఇది. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈ చిత్రంలో చూపి స్తున్నాం. నేటి యువతరాన్ని అమి తంగా ఆకట్టుకునే ఈ యూత్ఫుల్ ఎంటర్‌టైనర్‌లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడా వున్నాయి. అభిరుచి గల నిర్మాత బెక్కెం వేణుగోపా ల్‌తో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు.



## హనుమాన్ అద్భుత విజయం ప్రేక్షకులందరిది

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. యంగ్ హీరో తేజ సజ్జ కథానాయకుడిగా ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించి, సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాటిట్యూడ్ మీట్‌ని నిర్వహించింది. గ్రాటిట్యూడ్ మీట్‌లో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా నన్ను ప్రోత్సహించిన అమ్మానాన్నలకు కృతజ్ఞతలు. నిరంజన్ గారు లాంటి నిర్మాత దొరకడం మా అదృష్టం. చాలా గ్రాండ్‌గా అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లడాని సపోర్ట్ చేశారు. నేను తేజ చాలా కాలంగా ప్రయాణిస్తున్నాం. తేజ చాలా మంచి యాక్టర్. చాలా కష్టపడి ఈ సినిమా కోసం పని చేశాడు. తను చాలా పరిణతి గల వ్యక్తి. ఈ సినిమాకి తేజ పర్ఫెక్ట్ యాప్ట్ ని విడుదలకు ముందు చెప్పాను. ఇప్పుడు చూసి ప్రేక్షకులు అదే మాట చెప్పడం ఆనందంగా వుంది. ఈ సినిమాతో తను సూపర్ హీరో అయ్యాడు. ఫ్రండ్‌ని హీరో చేయడం ఒక తృప్తి. ఫ్రండ్‌ని స్టార్ చేయడం ఇంకా ఆనందాన్ని ఇస్తుంది. తనని ఈ స్థాయిలో చూడటం చాలా సంతోషంగా వుంది. అమృత చాలా చక్కని నటన కనపరిచింది. వరలక్ష్మి శరత్ కుమార్ గారు సంక్రాంతికి లక్కీ చార్మ్. ఆమెతో వర్క్ చేయడం మంచి అనుభూతి. వినయ్ రాయ్ తన పాత్ర కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. గెటప్ శీను, సత్య, వెన్నెల కిషోర్‌గారు, రోహిణీగారు, రామ్‌గారు, రాకేశ్ మాస్టర్ అందరూ చాలా చక్కగా చేశారు. వారి పాత్రలని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మాస్ మహారాజా రవితేజగారు హనుమాన్‌లో భాగం అవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కోటి క్యారెక్టర్‌కు రవితేజగారు ఇచ్చిన వాయిస్‌ని ప్రేక్ష కులు గొప్పగా ఆస్వాదిస్తున్నారు. కోటి పాత్రని ఈ సినిమాటిక్ యూని వర్స్‌లో ముందుకు తీసుకెళ్ళే ఒక ఆలోచన వచ్చింది. రవితేజ గారు ఒప్పుకుంటే ఆయనతో ఈ యూనీవర్స్ ఒక సినిమా చేయాలని ఆశిస్తున్నాం. శివేంద్రగారి వర్క్ చేయడం మంచి అనుభూతి.

## హ్యాపీ ఎండింగ్ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్



యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్. ఈ చిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్ర వరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్‌ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు కౌశిక్ భీమిడి. నేను పెళ్లి చూపులు, వికీ డోనర్ లాంటి న్యూ అప్రోచ్ మూవీస్ ను ఇష్టపడతాను. ఒక రోజు మహాభారతం చదువుతుంటే అందులో చాలా శాపాలు గురించి తెలిసింది. ఇలాంటి శాపాన్ని ఇప్పటి జెనరేషన్ కుర్రాడు ఎదుర్కొంటే ఎలా ఉంటుందనే కాన్సెప్ట్‌తో హ్యాపీ ఎండింగ్ కథ మొదలైంది. ఇలాంటి మూవీస్ ఏవైనా తెలుగులో వచ్చాయా అని ఆలోచించాను. అప్పట్లో బాలకృష్ణ నటించిన ఒక సినిమా ఉంది కానీ ఈ మధ్య ఏదీ రాలేదు. దాంతో స్క్రిప్ట్ రైటింగ్ మీద దృష్టి పెట్టాను. పురాణాల నుంచి తీసుకున్న అంశం కాబట్టి.. కథకు ట్రీట్‌మెంట్ మాత్రం చాలా మోడరన్‌గా ఉండాలని అనుకున్నాను. అప్పుడే ఈ జనరేషన్ ప్రేక్షకులకు సినిమాను రీచ్ చేయగల మని బిలీవ్ చేశాను. కథ బ్రీఫ్‌గా అనుకున్నప్పుడు సిల్లీ మాంక్స్ అనిల్‌గారిని కలిసి నా దగ్గర ఉన్న ఐడియా చెప్పాను. ఆయన చాలా బాగుందని చెప్పి మళ్లీ మీట్ అవుదాం అన్నారు. నేను స్క్రిప్ట్ వర్క్‌లో ఉన్నాను. ఈలోగా జీ5 వాళ్ల కోసం హవాలా అనే వెబ్ సిరీస్ రూపొందించాను. అనిల్ మళ్లీ పిలిచి యష్ అనే యంగ్ హీరో ఉన్నాడు. మీ కథ చెప్పండి అని పంపారు. యష్‌ను చూడగానే నాకు చాలా ప్రామిసింగ్‌గా అనిపించాడు. నా స్టోరీకి బాగా సెట్ అవుతాడని నమ్మాను. యష్ కు కూడా కథ బాగా నచ్చింది. అలా హ్యాపీ ఎండింగ్ ప్రాజెక్ట్ టేకాఫ్ అయ్యింది. ఈ కథను థియేటర్లోనే చూపించాలని అనుకున్నాం. వికీ డోనర్ లాంటి మూవీస్ ఐడియా పరంగా అడల్ట్‌గా ఉన్నా..మూవీ ట్రీట్ మెంట్ మాత్రం అందరూ చూసేలా కన్విన్సింగ్‌గా ఉంటుంది. మేము కూడా హ్యాపీ ఎండింగ్‌ను అలా ప్రేక్షకులంతా చూసేలా తెరకెక్కించాలి అనుకున్నాం. ఓటీటీకి రిలీజ్ కు వెళ్తే మా సినిమా టైటిల్‌ను బట్టి ఆడియెన్స్ ప్రైవేట్‌గా మూవీ చూస్తారు. బాగుంటే మిగతా వాళ్లకు చెబుతారు. నా దృష్టిలో సినిమా అంటే థియేటర్‌లో సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి. అందుకే థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్నాం. హ్యాపీ ఎండింగ్ ఒక మంచి రొమాంటిక్ డ్రామా అని చెబుతాను. కథలో హీరోకు శాపం ఉంటుంది కాబట్టి అది అతనికి ట్రాజెడీ. కానీ చూసే ఆడియెన్స్ కు మాత్రం నవ్వుకునేలా ఉంటుంది. ఈ సినిమా పోస్టర్‌లో హీరోయిన్స్‌ను చూపించలేదు గానీ సినిమాలో వాళ్ల క్యారెక్టర్స్ చాలా కీలకంగా ఉంటాయి. కానీ హ్యాపీ ఎండింగ్‌లో ఆ రొమాన్స్ డిఫరెంట్‌గా ఉంటుంది.

## ఆసక్తికరంగా లక్ష్ చదలవాడ ధీర ట్రైలర్



వలయం, గ్యాంగ్‌స్టర్ గంగరాజు వంటి సినిమాలతో మాస్ హీరోగా లక్ష చదలవాడ అందరినీ ఆకట్టుకు న్నారు. ఇక ఇప్పుడు మరో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధీరతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఈ మూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంక టేశ్వర బ్యానర్ మీద పద్మావతి చదలవాడ నిర్మిస్తున్నారు. విక్రాంత్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ మీద అందరిలోనూ అంచనాలు ఏర్పడ్డాయి.

ధీర గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్లు విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లోని విజువల్స్, డైలాగ్స్, హీరోకి ఇచ్చిన ఎలివేషన్స్, లవ్ యాక్షన్ ఇలా అన్ని అంశాలు హైలెట్ అవుతున్నాయి. ఈ మనిషి బ్రెయిన్ ఉంది చూడు అది వెరీ డేంజరస్.. అనే డైలాగ్స్‌తో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. రాజ్ గురుని మన అటాక్ నుంచి కాపాడాలంటే.. రథం నడిపే కృష్ణుడితో పాటు.. యుద్ధం చేసే రాముడు రావాలి.. ఎవడైనా ఉంటాడా? అనే డైలాగ్‌తో హీరో ఇంట్రడక్షన్ ఇవ్వడం అదిరిపోయింది. వాడి పేరు రణధీర్.. 6’2 ఉంటాడు.. అని హీరోని చూపించిన తీరు ఆకట్టుకుంటుంది. నేను కరెన్సీ నోట్ లాంటోడిని నాకు కారెక్టర్ లేదు అని హీరో చెప్పే డైలాగ్.. ఐ లవ్యూ మనీషా.. ఐ లవ్యూ అమృాఎతా.. అంటూ హీరో రొమాంటిక్ యాంగిల్ను చూపించారు. ఇప్పటి దాకా లవ్ స్టోరీ చూశావ్.. ఇప్పుడు యాక్షన్ మూవీ చూపిస్తా.. అంటూ హీరో యాక్షన్ మోడ్‌లోకి వెళ్లిపోతాడు.

## ఉత్సవం ఫస్ట్ లుక్



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్నిబల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ని విడుదల చేశారు మేకర్స్. హీరో పాత్ర పోషించిన దిలీప్ ప్రకాష్ ఒక చేతిలో నటరాజ విగ్రహం, మరో చేతిలో కిరీటం పట్టుకుని నేలపై కూర్చున్నట్లు కనిపిం చారు. తనచుట్టూ నాటక ప్రదర్శనలో వాడే వస్తువులు వున్నాయి. అతని ముఖంలోని చిరునవ్వు కళ పట్ల అతని అభిరుచి, ఉత్సాహాన్ని సూచిస్తుంది. ఫస్ట్ లుక్ ఆహ్లాదకరంగా ఉంది. పాజిటివ్ ఇంపాక్ట్ ని కలిగించింది. ది షో మస్ట్ గో ఆన్ అనే క్యాప్షన్ ప్లాట్లైన్ గురించి తెలియజేస్తుంది. ఉత్సవం మేకర్స్ టీజర్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ది రిహార్సల్ ఆఫ్ 'ఉత్సవం' జనవరి 28న ఉదయం 11:34కి లాంచ్ కానుంది. 'ఉత్సవం' లవ్, ఎమోషన్స్, భావోద్వేగాలు వినోదంతో కూడిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇందులో నాజర్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి. శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.